సండే గెలాక్సీ (తెలుగు శీర్షిక వర్తమాన అంశాలపై విశ్లేషణలతో)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్ : fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 29 పేజీలు: 10+4 వెల: 8.00



బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు హైకోర్టు నో 2

భారత్ ధనిక దేశంగా మారాలంటే.. 5


## ప్రపంచ శక్తిగా మారిన భారత్

-ప్రధాని మోడీ



న్యూఢిల్లీలోని భారత్ మండపంలో శనివారం ఎన్ఎక్స్‌టి కాన్‌క్లేవ్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 1:** ప్రపంచ కర్మాగారంగా భారత్ రూపొందుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భారత్‌ను ఓ ఉప శాఖగా చూశాయని, కానీ ప్రస్తుతం ఆ విధానం పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాన్‌క్లేవ్‌లో భాగంగా ప్రధాని మాట్లాడుతూ భారత్ గురించి చాలా సానుకూల వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాల ప్రజలు భారత్‌కు రావాలని కోరుకుంటున్నారన్నారు. ఇన్నేళ్లు శ్రామికశక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచశక్తిగా మార్పు చెందిందని మోడీ అన్నారు. సెమీకండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటిలో వేగంగా అభివృద్ధి చెందుతూ ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా మారిందని పేర్కొన్నారు. దేశంలో లభించే సూపర్‌ఫుడ్‌లైన మఖానా, మిల్లెట్‌లు, ఆయుష్ ఉత్పత్తులు,

>>2



శనివారం హైదరాబాద్‌లో గనుల శాఖపై ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్

## అక్రమ తవ్వకాలపై కొరడా

### ఇసుక, ఖనిజాల అక్రమ రవాణాపై గట్టి నిఘా

### ప్రభుత్వ పనులకు ఎండిసి నుంచే ఇసుక సరఫరా

### మైనర్ మినరల్స్ బ్లాక్‌ల వేలానికి టెండర్లు

### గనుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి1:** ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. గనుల శాఖ్కపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారంసమీక్ష నిర్వహించారు. తొలుత గత నెలరోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుకఅక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరని చెప్పారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో

>>2

## దొరికిన నలుగురి జాడ

### సొరంగంలో జిపిఆర్ ద్వారా మరో నలుగురి కోసం ఇంకా అన్వేషణ

### నేటి సాయంత్రంతో రెస్క్యూ పూర్తయ్యే అవకాశం: మంత్రి జూపల్లి




శనివారం టన్నెల్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 1 ప్రభాతవార్త:** ఎల్ఎల్బీసీ సొరంగంలో శిథిలాల తొలగింపు, డీ వాటరింగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఓ వైపు రెస్క్యూ టీం మరోవైపు యంత్రాలతో ఈ పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి, ఎస్ఎల్బీసీ టెన్నెల్‌లో చేపడుతున్న సహాయక చర్యలపై శనివారం సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలు, శిథిలాల తొలగింపు, డీవాటరింగ్ పనుల పురోగతిపై రెస్క్యూ బృందం ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేపీ క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. మొత్తం 8 మంది గల్లంతు కాగా జీపీఆర్ ద్వారా ఇప్పటికే 4 జాడ కనుగొన్నారని, ఆ ప్రాంతంలో తవ్వకాలు కొనసాగుతున్నాయని, రేపటి సాయంత్రంలోగా అక్కడ సహాయక చర్యలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురి ఆనవాళ్ల కన్పించినట్లు తెలుస్తోందని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా 200 కిలోమీటర్ల మేర సొరంగాలు తవ్వామని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు తమ పదేండ్ల పాలనలో ఎస్ఎల్బీసీ సొరంగాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. అప్పుడే పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగేది కాదేమోనని తెలిపారు. సొరంగంలో చాల క్లిష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నట్లు సహాయక చర్యల్లో నిర్లక్ష్యం ఏమి లేదని, ఎస్ఎల్బీసీపై నిస్సిగ్గుగా రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మంటెక్కుతున్న మార్చి!


### రోజురోజుకు పెరుగుతున్న వేసవితాపం

### ఏప్రిల్‌లో ఉష్ణోగ్రత 46°కు చేరుతుందంటున్న వాతావరణ శాఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 1:** వేసవి సీజన్ ప్రారంభమైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే భానుడు తన ప్రతాపం చూపించడం ప్రారంభించాడు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో ఎండలు మండిపోతాయి అంటూ.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది వేసవి సీజన్ ఎలా ఉండబోతుందనే అంశాలపై భారత వాతావరణ శాఖ నివేదిక విడుదల చేసింది. మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ఎండల తీవ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని ఐఎండీ తెలిపింది. 90 రోజుల వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో పాటు ఏడు రోజుల పాటు రాష్ట్రమంతటా తీవ్ర స్థాయిలో వడగాల్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు చెప్పారు. దక్షిణ, మధ్య తెలంగాణతో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని ఆయన వివరించారు. మధ్య తెలంగాణతో పాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్య అవకాశాలున్నాయని తెలిపారు. రాత్రిపూట కూడా దక్షిణ, ఉత్తర తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలున్నాయని అంచనా వేశారు. మార్చి చివరి రెండు వారాలు ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉందని వివరించారు. ఏప్రిల్, మే, నెల వచ్చేసరికి 44 నుంచి 46 డిగ్రీల వరకు

>>2





## తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

### రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే చర్యలు: పిసిసి చీఫ్

**హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో సంచలన పరిణామం శనివారం చోటు చేసుకొంది. మీనాక్షి నటరాజన్ నియమకం అనంతరం తొలి టిపిసిసి విస్తృస్థాయి సమావేశం జరిగిన తెల్లవారే వెనుకబడిన తరగతులకు చెందిన ఎమ్మెల్సీ సస్పెండ్ చేసి కాంగ్రెస్ పార్టీ అదిష్ఠానం బహుజన సమాజంకు ఊహించని షాకిచ్చింది. కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. చింతపండు నవీన్ తీన్మార్ మల్లన్నను పార్టీనుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్‌పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా వరంగల్ సభలో బీసీ కుల గణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5 న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఫిబ్రవరి 12లోగా చింతపండు

>>2

## 12 నుంచి అసెంబ్లీ?

### 15న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం

### 8న 14 వేల పోస్టులతో భారీ నోటిఫికేషన్‌కు సిద్ధం

### పెరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా దినోత్సవం: మంత్రి సీతక్క



శనివారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి1:** ఈనెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సిఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది. కాగా, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళలకు,నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ ప్రకటించింది. ఆ రోజు నాలుగు కొత్త పథకాలను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించబోతున్నారు. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఆర్థిక రంగంలో తెలంగాణ గ్రామీణమహిళలు సాధించిన విజయాలను ప్రపంచానికి చాటాలని సూచించారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో మహిళా దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపథ్యంలో, మంత్రి సీతక్క అధికారులతో సచివాలయంలో శనివారం నాడు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ, మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చించారు.మహిళా సాధికారతకు, ఆర్థిక స్వావలంబనకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్న నేపథ్యంలో దాన్ని హైలెట్ చేసే విధంగా మహిళా దినోత్సవ వేదికగా కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీచేశారు. లక్షమంది మహిళలతోతలపెట్టిన సభకు.. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, డిప్యూటి సీఎం, ఇతర మంత్రులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో పలు కొత్త పథకాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.అందులో ముఖ్యంగా ప్రతి జిల్లాల్లో మహిళా సంఘాలచే ఏర్పాటు కాబోయే సోలార్ విద్యుత్ ప్లాంట్లకు సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. మొత్తం 32 జిల్లాల్లో జిల్లాకు 2 మేగా వాట్ల చొప్పున మొత్తం 64 మేగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే

>>2

## సిఎంకు అంత బాధ్యతా రాహిత్యమా?



### రెచ్చగొట్టే రాజకీయాలు చేయొద్దు..

### ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు విస్మరించారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతారహితంగా, వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టుల మంజూరు, నిధుల కేటాయింపులో తనపైచేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపారు. బిజెపి గెలుపు కోసమో, రెచ్చగొట్టడం కోసమో రాజకీయాలు చేయదన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చేయాలనేదే తమ నినాదమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయలేక సిఎం రేవంత్‌రెడ్డి బిజెపిపై, వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 150 కార్పొరేషనల్లో 50శాతం బిసిలకు కేటాయించిన సీట్లలో 30 సీట్లలో నాన్ బిసిలు గెలుచుకొని లబ్ధి పొందుతుంటే నోరు మూసుకొని కూర్చోవాలంటే వారికి జనాభా ప్రాతిపదికన హక్కులు రావాలని బిజెపి పోరాడుతుందన్నారు. ఇది సిఎం రేవంత్ నిజస్వరూపమంటూ మండిపడ్డారు.

>>2




న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం 49వ సివిల్ అకౌంట్స్ డే వేడుకలలో బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# మల్లన్నపై సస్పెన్షన్ వేటు

>> నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న వివరణ ఇవ్వాలని క్రమశిక్షణ సంఘం చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశించారు. కానీ తీన్మార్ మల్లన్న నుంచి క్రమశిక్షణా సంఘంకు ఏలాంటి సమాధానం రాలేదు. సామాజిక మాధ్యమాల వేదికల్లో ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. తీన్మార్ మల్లన్న పార్టీ వ్యతిరేక విధానాలు ప్రభుత్వ పనితీరుకు ఆటంక కలిగించే విధంగా మారడంతో ఆయనను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసూనత నిర్ణయం తీసుకొన్నారు. తీన్మార్ మల్లన్న కులగణతో పాటు ఒక సామాజిక వర్గంపై చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సీరియస్‌గా తీసుకొంది. కాంగ్రెస్ పార్టీలో నవీన్ వైఖరీ మొదటి నుంచి చర్చనీయాంశంగానే ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన నివేదిక ప్రతులను ఆయన దగ్ధం చేశారు. సర్వేలో 40లక్షల మంది బిసిలను తగ్గించారని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. తీన్మార్ మల్లన్న కులగణన పత్రాలను తగులబెట్టారని, దీనిని తీవ్రంగా పరిగణించినట్లు చెప్పారు. పార్టీ షోకాజ్ నోటీసులు జారీ చేస్తే, దానికి కూడా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న చేసిన వ్యాఖ్యలు చాలా తప్పు పార్టీలైన్ దాటొద్దని ఎన్నోసార్లు హెచ్చరించినా ఆయన తన వైఖరి మార్చుకోలేదని మహేష్ అన్నారు.

# 12 నుంచి అసెంబ్లీ?

>> ఒప్పందాలు కుదిరాయి. మొదటి విడతలో 50 ఆర్టీసీ అద్దె బస్సులకు పచ్చా జెండా ఊపి సీఎం చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నారాయణపేట జిల్లాల్లో మహిళా సంఘాలు ప్రారంభించిన పెట్రోల్ బంక్ తరహాలోనే మిగిలిన 31 జిల్లాల్లోనూ పెట్రోల్ బంకులు ప్రారంభించేలా బీపీఎల్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్ వంటి అయిల్ కంపెనీతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. దీంతో పాటు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందచేయనున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన 400 మంది మహిళా సంఘ సభ్యులకు రూ.40 కోట్ల ప్రమాధ భీమా చెక్కులను అందచేస్తారు. ఇక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 14 వేల కు పైగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాల ప్రక్రియను సిఎం రేవంత్‌రెడ్డి లాంచ్ చేయనున్నారు. ఇక ఇందిరా మహిళా శక్తి2025 విధానాన్ని విడుదల చేయనున్నారు. ఇవే కాకుండా మహిళా ప్రాంగణాల్లో మహిళలకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో ఆయా మహిళలకు సబ్సిడీలో ఆటోలు అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేసేలా ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. వీటితో పాటు మహిళల భద్రత, ఆరోగ్యం, ఆర్థిక పటిష్టత కోసం మరి కొన్ని పథకాలను ప్రారంభించే అవకాశం ఉంది. ఇక పలు రాష్ట్రాల్లో మహిళా సంక్షేమం కోసం అవలంభిస్తున్న విధి విధానాలను అధ్యయనం చేసి, దేశంలోకెల్లా అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారి చేసారు. సీతక్క వద్ద జరిగిన సమావేశంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెలా గద్దర్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ. షఫీ ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ హాజరయ్యారు,

## నీళ్లేమో పాతాళానికి.. నిధులేమో ఢిల్లీకి..

# నియామకాలు గాలికి

## రేవంత్ పాలనపై కెటిఆర్ తీవ్ర విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి1:** కాంగ్రెస్ పాలనలో నీళ్లేమో పాతాళానికి.. నిధులేమో ఢిల్లీకి.. నియామకాలు గాలికి పోయాయని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మనం ఉద్యమకాలంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మాట్లాడుకున్నాం. వాటి సాధనకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. కేసీఆర్ నాయక త్వంలో ఇంటింటికి మంచినీళ్లు తెచ్చుకున్నాం. సాగునీరు అందివ్వడంతో వ్యవ సాయ విస్తరణ కూడా జరిగింది. వరి పండించడంలో నంబర్ వన్‌లో ఉన్నాం. ఎన్నో కొత్తప్రాజెక్టులు నిర్మిం చాం. నియామకాల విషయానికి వస్తే ప్రభుత్వ రంగంలో 2 లక్షల 32 వేల ఉద్యోగాలు, ప్రయివేటు రంగంలో 24 లక్షల ఉద్యోగాలు సృష్టించారు కేసీఆర్. ఈ మూడింటిలో కేసీఆర్ సంపూర్ణంగా న్యాయం చేశారని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇవాళ రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు పాతాళానికి పోయాయి. బోర్లు ఎండిపోయాయి. కేసీఆర్ మీద కోపంతో సాగునీరు ఇవ్వకపోవడంతో.. పంటలు ఎండిపోతున్నాయి. నీళ్లేమో పాతాళానికి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నా యి. నియామకాలు గాలికి పోయాయి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు అన్నారు కానీ పత్తా లేవు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిండు. ఆరు వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. దగ్బులాజీ నాయకత్వం కాంగ్రెస్ పార్టీది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. మంచి మైకులో చెప్పాలి.. చెడు చెవిలో చెప్పాలని రేవంత్ రెడ్డి డైలాగులు కొడుతుండు.. అదే చెడు చెవిలో చెబితే రక్తం కారుతది.. యాది పెట్టుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో గాంధీ భవన్‌లో కాంగ్రెస్ మీటిగ్ జరిగింది. ఢిల్లీ నుంచి కొత్త ఇంచార్జికి స్వాగతం పలుకుతూ సమావేశం పెట్టారు. మూడు ఆణి ముత్యాల్లాంటి మాటలు చూశాను రేవంత్ రెడ్డి నోటి వెంట. రేవంత్ రెడ్డి సెలవిస్తూ మంచి మైకుల్లో చెప్పాలి.. చెడు చెవుల్లో చెప్పాలని సూచించిండు. మంచి మైకుల్లో చెప్పుదామంటే నువ్వు చేసిన మంచి పని లేదు. మైకుల్లో మంచి చెబుదామన్న కరెంట్ కట్ అయితుంది. చెడు చెవుల్లో చెప్పుడు మొదలుపెడితే హైడ్రా నుంచి మొదలుపెడితే ఆర్ఆర్ ట్యాక్స్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్, పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌజ్ గురించి చెబితే నీ చెవిలో రక్తం కారుతది రేవంత్ రెడ్డి.. యాది పెట్టుకో. రేవంత్ రెడ్డి చాలా తెలివిగా చెప్పానని డైలాగులు కొడుతున్నాడు అని కేటీఆర్ విమర్శించారు. ఇక కొత్త ఇంచార్జి మీనాక్షి మాట్లాడుతూ.. రైల్వేస్టేషన్‌లో దిగగానే బ్యాగులు మోసేందుకు కొంతమంది కాంగ్రెస్ నేతలు ఉరికొచ్చారని. బ్యాగులు మోసి మీ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసుకోవద్దని చెప్పారట ఆమె. మీ పక్కన కూర్చొన్నడు బ్యాగులు మోసిమోసి గాడికి వచ్చిండు. అప్పుడు చంద్రబాబు బ్యాగులు మోసిండు.. ఇప్పుడు ఢిల్లీకి బ్యాగులు మోస్తుండు. ఆయనను పక్కన పెట్టుకుని బ్యాగులు మోయొద్దంటే ఆ మేడంకు ఏం చెప్పాలి. రేవంత్ రెడ్డి ఆయన చేసి మంచి చెప్పుకుంటే వడిసిపోదట. ఈ పదిహేను కాలంలో వాట్సాప్‌లు, యూట్యూబ్‌లు చూస్తున్నారు. ఏ ఒక్క ఆడబిడ్డకు పలుకరించినా రేవంత్‌ను ఏకిపారేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజానీకానికి సంతోషం వచ్చినా.. దుఃఖం వచ్చినా కేసీఆర్‌ను యాది చేసుకుంటున్నారని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# ముస్లిం సోదరులకు సిఎం రేవంత్ శుభాకాంలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి1:** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ మైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీ మణులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్మాత్మి కతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయ న్నారు. లౌకికవాదం, మతసా మరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆద ర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ముస్లింల అభ్యున్నతికి తోడ్ప డే కార్యక్రమాలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ముస్లిం సోదరులు రంజాన్ వేడుక లను సంతోషంగా జరుపుకోవాలని, అల్లా దీవె నలుపొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# మంటెక్కుతున్న మార్చి!

>> ఉష్ణోగ్రతలు నమోదయ్య అవకాశం ఉందన్నారు. గత 125 ఏళ్ల దీర్ఘకాలిక సమాచారం పరిశీలించినప్పుడు ఫిబ్రవరిలో దక్షిణ భారత దేశమంతాకూడా గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగినట్లుగా తెలుస్తోందని వాతావరణశాఖ తెలిపింది. మార్చి నెలలో వడగాలుల తీవ్రత ఉంటుందని వివరించింది. 5 నుంచి 7 రోజుల వరకు కూడా వడగాల్పుల తీవ్రత రాష్ట్రమంతటా ఉండే అవకాశం ఉంటుందని వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు. 1901 నుంచి 2025 వరకు సరాసరి సగటు తీసుకుంటే..ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దక్షిణ, మధ్య తెలంగాణలతో పాటు.. హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో భానుడి భగభగలు తీవ్రంగా నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. దక్షిణ, ఉత్తర తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సాధారణం కంటే రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

## వారం - వర్జ్యం

తేది : 02-03-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల తదియ రా.9.03
ఉత్తరాభాద్ర ఉ.8.58
వర్జ్యం రా.7.48-9.15
దు.సా.4.44-5.31
శుభసమయం : ఉ.6.00-7.00, సా.7.00-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. రుణ వత్తిడులు తప్పవు.

**వృషభం :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**మిథునం:** దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఇతరుల విషయాలలో జోక్యంవద్దు.

**కర్కాటకం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. యాత్రలకు ప్రాధాన్యత.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఖర్చులు పెరిగి చికాకులు పెడతాయి.

**కుంభం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు, వస్త్రా లాభాలు పొందుతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. రుణబాధలు తప్పవు. జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శనివారం హైదరాబాద్‌లో మామునూరు ఎయిర్‌పోర్టుపై సమీక్ష అనంతరం సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తదితరులు

# కొచ్చి తరహాలో వరంగల్ ఎయిర్ పోర్టు

## భూసేకరణ పూర్తిచేసి వీలయినంత త్వరగా డిజైనింగ్ కు పంపించాలి

## మామునూరు ఎయిర్ పోర్టుపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి1:** కొచ్చి విమానాశ్రయం తరహాలో వరంగల్ ఎయిర్ పోర్టు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. శనివారం మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించి పూర్తి వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఎయిర్పోర్టు భూసేకరణ, పెండింగ్ పనులకు సంబంధించి సిఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఎయిర్ పోర్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ పూర్తిచేసి వీలయినంత త్వరగా డిజైనింగ్‌కు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొచ్చి విమా నాశ్రయం తరహాలో వరంగల్ ఎయిర్ పోర్టు ఉండాలని సూచించారు. ఎయిర్ పోర్టు వద్ద నిత్యం యాక్టివిటీ ఉండేలా ఎయిర్ పోర్టు డిజైన్ చేయాలని పేర్కొన్నారు. విమాన రాకపోకలతో పాటు ఇతర యాక్టివిటీస్ ఉండేలా, వరంగల్ నగరానికి ఎస్సెట్‌గా విమానాశ్రయ నిర్మాణం ఉండేలా చూడాలని సిఎం స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతీ నెలా తనకు ప్రోగ్రెస్ రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ధన్యవాదాలు తెలిపారు.

**సిఎంకు ధన్యవాదాలు తెలిపిన వరంగల్ ఎంపీలు,ఎమ్మెల్యేలు**

వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎంపీలు,ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం కు అభినందనలు కూడా తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపినవారిలో వరంగల్ ఎంపీ కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు. తర్వాత అధికారులతో సమావేశమై మామునూరు ఎయిర్‌పోర్టుపై సిఎం సమీక్ష చేశారు.

ఈ సమీక్షలో మంత్రి సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



జన ఔషధి దివస్‌ను పురస్కరించుకుని జనచేతన అభియాన్ కింద రథ్ వ్యాన్‌లను శనివారం న్యూఢిల్లీలో జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా. చిత్రంలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రి అనుప్రియా పటేల్

# బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు నో

## 16 యేళ్ల పిల్లలకు అన్ని షోలకు అనుమతి

## రాష్ట్రంలో సినిమా ప్రదర్శనపై హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** సినిమాలకు బెనిఫిట్ షో, ప్రిమియర్ షో, స్పెషల్ షోలకు హైకోర్టు అనుమతి నిరాకరించింది. అలాగే జనవరి 2న జారీ చేసిన ఉత్తర్వులను తెలంగాణ హైకోర్టు సవరించింది. ఇదే సమయంలో 16 సంవత్సరాల లోపు పిల్లల్ని అన్నీ షోలకు అనుమతించాలని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణలో సినిమా ప్రదర్శనలకు సంబంధించి హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కాగా అల్లు అర్జున్ నటించిన పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన పరిణామాలతో ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వమని రాష్ట్ర సర్కార్ ప్రకటించింది. అయితే రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ మూవీ టికెట్ రేట్ల పెంపునకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. దీనిని సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. ఈ సందర్భంగా పిటిషనర్ సినిమా టికెట్ రేట్ల పెంపు విషయాన్ని పిటీషన్‌లో కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది సినిమా టికెట్ల ధరలను పెంచుతూ ఇచ్చిన అనుమతులను రద్దు చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం అర్ధరాత్రి 1.30 గంటల నుంచి ఉదయం 8.40 గంటల మధ్య సినిమాటో గ్రఫీ చట్టం ప్రకారం ఎలాంటి షోలకు అనుమతి ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్, ప్రత్యేక షోలకు అనుమతించొద్దని స్పష్టం చేసింది. నిర్మాత భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి వాటిని ప్రేక్షకుల నుంచి వసూలు చేసుకోవడం సరికాదని అభిప్రాయపడింది. తదుపరి విచారణ మార్చి 17కి వాయిదా వేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు... శ్రవణ్‌కుమార్‌కు

# హైకోర్టులో చుక్కెదురు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి1:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు శ్రవణ్‌కుమార్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. చార్జ్‌షీట్‌లో పేరున్న వ్యక్తి... చట్ట ప్రకారం నడుచుకోవాలని స్పష్టం చేసింది. దర్యాప్తు వివరాల ఆధారంగా నిందితుడు కొన్ని నెలల పరారీలో ఉన్నందున ముందస్తు బెయిల్‌కు అర్హత లేదని పేర్కొంది. పోలీసుల విచారణకు హాజరుకానందన శ్రవణ్‌కుమార్‌కు బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

# అక్రమ తవ్వకాలపై కొరడా

>> ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కె.శశాంక, గనుల శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్, టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

**పోలీస్ స్కూల్ దేశానికే రోల్ మోడల్**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పోలీస్ స్కూల్ యూనిఫార్మ్స్ నమూనాలను సిఎం పరిశీలించారు. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని సీఎం రేవంత్ రెడ్డి అవలంభించాలని చెప్పారు. స్పోర్ట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం సూచించారు. పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు.

# ప్రపంచ శక్తిగా మారిన భారత్

>> మనం పాటించే యోగా, ధ్యానం వంటి వాటిని విదేశీయులు ఆచరిస్తున్నారన్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు మూడోసారి పట్టం కట్టడం వారికి తమపై ఉన్న విశ్వాసాన్ని తెలియచేస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రారంభిస్తున్న కొత్త గ్లోబల్ న్యూస్ ఛానల్ దేశం సాధించిన విజయాలను స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలనే తన ప్రయత్నాన్ని విదేశాలకు తెలియచేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్‌అభివృద్ధిలో ముందడుగు వేస్తూ అనేక ప్రపంచవ్యాప్త కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తోందని అన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించిన మహాకుంభమేళా భారతదేశం పాటించే నిర్వహణానైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. తమ ప్రభుత్వం పాలనలో కాలంచెల్లిన అనేక చట్టాలను రుద్దచేసి, కొత్త వాటిని రూపొందించామన్నారు.

# సిఎంకు అంత బాధ్యతా రాహిత్యమా?

>> అనుభవ రాహిత్యంతో సిఎం మాట్లాడుతున్నారని అన్నారు. తాను తెలంగాణ అభివృద్ధిపై అనేక ప్రాజెక్టులపై ప్రజలకు వివరిస్తూనే ఉన్నానని చెప్పారు. గత పదేళ్లుగా అనేక కేంద్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కొన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించకపోవడం వల్ల అమలు చేయలేదన్నారు. పంటల భీమా, ఆయుష్మాన్‌భవ ఉదాహరణలన్నారు. తప్పుడు ఆరోపణలపై ఎదురుదాడి, కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. 14 నెలల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న వందరోజుల్లో ఆరు గ్యారంటీలు, 320 సబ్ గ్యారంటీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత చోటు చేసుకుందన్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు తనపై ఎదురుదాడి, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం అంతర్గత కుమ్ములాటలు, సిఎంపై అసంతృప్తి ఆయన మాట్లాడుతున్న విధానంలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బిజెపి, తనను బ్లాక్ మెయిల్, బిజెపిని బెదిరించినంత మాత్రాన, అబద్ధాలు మాట్లాడినంత మాత్రాన ఆయనపై ఉన్న వ్యతిరేకత పోదన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రజలు సిఎం మాటలు వినే పరిస్థితి లేదన్నారు. దిగజారుడు ఆరోపణలు.. అనేక హామీలకు నమ్మి ఓటేస్తే ఏది అమలు చేయలేదని ఏ సామాజిక వర్గం సిఎం రేవంత్‌రెడ్డి మాటలను సీరియస్‌గా తీసుకునే పరిస్థితులు లేవన్నారు. పెద్ద గొంతుతో మాట్లాడినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావన్నారు. గతపదేళ్లుగా తెలంగాణలో ఏం చేశామనే విషయం ఇదివరకే ప్రజలంతా చూశారన్నారు. రూ. 10 లక్షల కోట్లతో రెండున్నరగంటలపాటు ఆర్టీసీ కళ్యాణ మండపం, పింగళి భవన్‌లో వివరించామన్నారు. కేంద్రమంత్రి బెదిరిస్తున్నారని దిగజారి సిఎం మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇవన్నీ దిగజారుడు, దివాళా కోరు ఆరోపణలన్నారు. మూడున్నరేళ్లుగా అంకితభావంతో తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, కేంద్ర కార్యాలయాలు, విద్యాలయాలు, మౌలిక సదుపాయాలపై కేంద్రానికి వివరించి అభివృద్ధిని దరిచేర్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తనమీద తప్పు రుద్దితే ఊరుకునేది లేదు.. దేశంలో ఏడు టెక్స్ టైల్స్ పార్కులు వస్తే ఒకటి తెలంగాణకు ఇండస్ట్రియల్, కోచ్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు వంటి కీలకమైన ప్రాజెక్టులను తీసుకువచ్చానన్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు తాను ప్రాధాన్యతనిస్తానని అన్నారు. అంతేగానీ ప్రాజెక్టులు అడ్డుకోవడంలాంటివి కూడా ఊహించడం తప్పే అవుతుందన్నారు. తాను చిన్నప్పటి నుంచి అయినా ఒక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసేవాడినని, తాటాకు తప్పుళ్లకు భయపడబోనన్నారు. తనమీద తప్పు రుద్దితే ఊరుకోబోనన్నారు. దేశం ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు వాటికి కట్టుబడి ఉండి వాటిని అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో మేనిఫెస్టోను ప్రకటించిందని ఇవన్నీ అమలు చేయాలని కేంద్రమంత్రి డిమాండ్ చేశారు. ఇవన్నీ అమలు చేయకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. డిసెంబర్ 24 లోపల రెండు లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడరెందుకని నిలదీశారు. రైతులకు సంబంధించి ఇచ్చిన హామీలు మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా రూ. 15వేలు, కౌలు రైతులకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు, పది పంటలపై అదనపు రూ. 5వేల బోనస్, రూ.5 లక్షల ఇంటి స్థలం, విద్యాభరోసా కార్డు, పెన్షన్ రూ.4 వేలు లాంటి విషయాలలో తన బాధ్యతను విస్మరించి ప్రవర్తిస్తున్నారని, గాలిమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజల సర్టిఫికెట్ చాలునని, సిఎం సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తనకు రాసిన లేఖలో రూ. 1,66,569.31 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి కూడా ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన పరిస్థితి లేదన్నారు. మరీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు ఎన్ని నిధులు కేటాయించారో? చెప్పాలని నిలదీశారు. ఈ ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం ఎక్కడైనా హామీ ఇచ్చిందా? మేనిఫెస్టోలో పెట్టిందా? అని నిలదీశారు. సీఎం మాటలకు అధికారులే నవ్వుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సిఎం ఇచ్చిన వివరాలను ఆయా మంత్రులవారీగా విభజించి జనవరి 23, నితిన్ గడ్కరీ, అశ్వనీ వైష్ణవ్, మనోహర్ లాల్ కట్టర్ లకు పంపించామన్నారు. ఇంత పద్ధతి ప్రకారం తాము పనిచేస్తామన్నారు. వాస్తవం ఈ రకంగా ఉంటే తాను ప్రాజెక్టులను అడ్డుకుంటున్నామని వితండవాదం చేసే ప్రయత్నాలకు తెరతీశారన్నారు. కేవలం రెండున్నర నెలల్లో ఇంత పెద్ద ప్రాజెక్టులు మంజూరు అవుతాయా? అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు మంజూరు చేయించిందే తానన్నారు. ఈ విషయంలో తాను కేసీఆర్‌కు కూడా అనేక లేఖలు రాశానన్నారు.


భూసేకరణపై 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని అనేకసార్లు విన్నవించామన్నారు. సిఎం రేవంత్‌కు కూడా లేఖ రాశామన్నారు. తెలంగాణలో చేపట్టే ఏ ప్రాజెక్టును ఆలస్యం, అడ్డుకునే అవకాశమే లేదన్నారు. మోడీ నేతృత్వంలో అన్ని పనులు సకాలంలో జరుగుతాయన్నారు. ముస్లిం రిజర్వేషన్ వ్యతిరేకతపై ఆంధ్రలో స్వతంత్రంగా బిజెపి ప్రభుత్వం వస్తే రద్దు చేస్తామన్నారు. మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేసి బిసి, ఎస్సీ, ఎస్టీలకు కలుపుతామని ఆ విషయానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ముస్లింలకు ఇప్పకే ఈబీసీ రిజర్వేషన్లు కల్పించామన్నారు. హైకోర్టు తీర్పును గౌరవించడం ఏ రకంగా తప్పు అవుతుందో? సీఎం రేవంత్ చెప్పాలని నిలదీశారు.

# మహిళా సంఘాలకు ఆరు వందల ఆర్టీసి బస్సులు

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం

### బిసి సంక్షేమం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** మహిళా సంఘాలచేత ఆరువందల బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తామని మరోవైపు అదనం గా వెయ్యి బస్సులు ఆర్టీసీ కొనుగోలు చేస్తుందని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటిం చారు. గాంధీభవన్‌లో శనివారం మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఏర్పాటు చేసి సర్టిఫికెట్ల ప్రదానోత్స వానికి ముఖ్య అతిథిగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజర య్యారు. మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ ఇబ్రహీం పట్నం నియోజకవర్గ పరిధిలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన రెండు వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ప్రధానం చేశారు. మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవల ప్‌మెంట్ సొసైటీ ద్వారా సంధ్యా రెడ్డి 200 మందితో శిక్షణ ప్రారంభించారని ప్రస్తుతం రెండు లక్షల పైగా శిక్షణ ఇచ్చారనీ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. స్కూల్ యూనిఫాంలకు సంబంధించి ప్రభుత్వం ఒక పాలసి తీసుకుంది అని అన్నారు. ఈ యేడాది మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూని ఫాం కుట్టడానికి ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. గతంలో ప్రైవేట్ వ్యక్తులకు ఉండేదనీ కానీ ఉపాధి కల్పించడం కోసమే మహిళలకు ఇవ్వడం జరిగిందనీ చెప్పారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు మహిళా సంఘాల ద్వారా ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళలు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుంది తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తుంది వివరించారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్, రెండు లక్షల రైతు రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర వాటిని అమలు చేస్తున్నాం. ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం పస్త మైనార్టీ సంక్షేమ ద్వారా మైనార్టీలకు కుట్టు మిషన్లు ప్రభుత్వం అందిస్తుం దని అన్నారు. రాబోయే కాలంలో అన్నివర్గాలకు కమిషన్ల ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్‌కుమార్, టిజిఐఐసి ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.




గాంధీభవన్‌లో శనివారం మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, వేదికపై మంత్రి పొన్నం తదితరులు

# నకిలీ విజయ బ్రాండ్ పాలు

## కఠిన చర్యలు తప్పవన్న చైర్మన్ అమిత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన విజయ బ్రాండ్ పేరుతో నకిలీ పాలు విక్రయిస్తున్న సంఘటనలు వెలుగుచూస్తున్నాయి. కొంతమంది ప్రైవేట్ డైయిరీ సంస్థలు విజయ పేరుతో పాల ప్యాకెట్లను విక్రయిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో విజయ తెలంగాణ డెయిరీ ఛైర్మన్ అమిత్‌రెడ్డి స్పందిస్తూ ప్రైవేటు పాల డెయిరీల యాజమానులు విజయ తెలంగాణ బ్రాండ్, లోగోను ముద్రించి పాలను, పాల పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాంటి పాలను కొనుగోలు చేయవద్దని వినియోగదారులను కోరారు. విజయ బ్రాండింగ్ పేరు, లాఫింగ్ కౌ లోగోను వాడుకుంటూ పాలను విక్రయించే హక్కు జిల్లా యూనియన్లు, ప్రైవేటు సంస్థలకు లేదని స్పష్టం చేశారు.

విజయ బ్రాండు ప్రైవేట్ డెయిరీలు వినియోగించడం చట్టరీత్యా నేరమని చెప్పారు. విజయ డెయిరీ లోగో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థల ఉమ్మడి హక్కుని వివరించారు.

స్వయం ప్రతిపత్తి పొంది జిల్లా యూనిట్లకు ఈ పేరు గానీ, బ్రాండ్ గానీ వాడే హక్కు లేదని తేల్చిచెప్పారు. విజయ బ్రాండ్ పేరు, లోగో జిల్లా యూనిట్ల వాడేందుకు హక్కును తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఎవరికీ ఇవ్వలేదని తెలిపారు. తెలంగాణలో అనేక ప్రైవేట్ డెయిరీలు విజయ బ్రాండింగ్‌ను, లోగోను ఉపయోగించు కుంటూ చట్టవ్యతిరేకంగా నకిలీ పాలను ఉపయోగిస్తున్నారు. అయితే బ్రాండ్ పేరు వాడుకుంటున్న పాల ప్యాకెట్ల వెనకాల విజయ తెలంగాణ అని ఉండదని గుర్తించాల్ని అని గుత్తా అమిత్ రెడ్డి కోరారు. విజయ తెలంగాణ అని బ్రాండ్ ఉంటేనే పాలను కొనుగోలు చేయాలని సూచించారు. అదే అసలైన బ్రాండ్ అన్నారు. విజయ పేరుతో ప్రైవేట్ డైయిరీ సంస్థలు స్వచ్ఛమైన పాల విక్రయం, నాణ్యతపరమైన ప్రమాణాలను పాటించడం వంటి వాటి గూర్చి ఎవరికి తెలియదని, అందుకే ప్రజలు పాలను కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# 8 రోజలుగా సాగుతున్నా..
# ఇంకా ఫలితమివ్వని అన్వేషణ



ఇతర బృందాలతో మాట్లాడుతున్న అధికారులు

## సహాయక చర్యల్లో 18 ఏజెన్సీలు, 703 మంది రెస్క్యూ నిపుణులు

### నిరంతరం పర్యవేక్షిస్తున్న డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సెక్రటరీ అరవింద్ కుమార్, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 1 ప్రభాతవార్త:** మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో రూ.1,925 కోట్ల అంచనాతో ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పనులు 2007లో మొదల య్యాయి. ఈ ప్రాజెక్టులో 43.93 కిలోమీటర్ల సొరంగం (టన్నెల్) మార్గం నిర్మించడం కీలకమైనది. చుట్టుపక్కల పరిసరాలు దెబ్బ తినకుండా టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో జైపీ నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. దోమల పెంట (ఎస్.ఎల్.బి.సి) ఇన్‌లెట్ వన్, మన్నెవారి పల్లి అవుట్ లెట్, 2 చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టు లో భాగమయ్యాయి. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సొరంగం ద్వారా నీటిని తీసుకుని నల్గొండ జిల్లా పరిధిలో 44 కిలోమీటర్ల (43.930కి.మీ) మేర సొరంగం తవ్వాల్సి వచ్చింది. 2026 జూన్ లోపు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్ట్ ద్వారా నల్గొండకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టగా గత నెల 22న సొరంగంలో జరిగిన దుర్ఘటనలో 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. వారిని ప్రాణాలతో బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టినట్లు కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, నిర్మాణ సంస్థలు సమన్వ యం చేసుకుంటూ సహా యక చర్యలు చేపట్టగా మంత్రులు ఉత్తమ్ కుమా ర్‌రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి సమీక్షలు నిర్వహిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేశారు. సొరం గంలో చిక్కుకున్న కార్మికుల జాడ కోసం అత్యా ధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆక్వా-ఐ, ప్రోబో స్కోప్, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్, (జీపీఆర్) ఉపయోగించు కుంటూ సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 18 సంస్థలు 54 మంది అధికారులు, 703 మంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఓ) సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎన్‌డీఆర్ ఎఫ్, ఎస్డి ఆర్ఎఫ్, జిఐఎస్, నేషనల్ జియో ఫిజిక ల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూ ట్, ర్యాట్ మైనర్స్, హైడ్రా, ఆర్మీ, నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీ ఆర్ ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్స్, ఆర్మీ ఇంజి నీర్స్, ఆర్మీ మెడికల్ ఆఫీసర్స్, మిలిటరీ సర్వీస్ ఇంజినీర్స్, కేకే బిల్డర్స్ ఢిల్లీ, ఎల్అండ్‌టి, డిఆర్ఎఫ్, నవయుగ, మెగా, రాబిన్ సన్ సంస్థల, అధికారులతో సహాయక చర్యలపై సమీక్ష నిర్వహిస్తూ సహాయక బృందాలతో శిథి లాల తొలగింపు, బురద తొలగింపు పనులను వేగవంతం చేసినట్లు వివరించారు. సహాయక బృందాలతో మూడు షిఫ్టుల్లో సహాయక చర్యలు చేపడుతూ, డీవాటరింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. టన్నెల్‌లో ఊట నీటిని తొలగిం చేందుకు డీవాటరింగ్ నిరంతరం కొనసాగు తోంది. సిల్ట్ తొలగింపు కోసం ఒక ఎక్స్కవేటర్ సొరంగం లోపల పని చేస్తుందన్నారు. సింగరేణి నుంచి మరో 200 మంది సహాయక చర్యల్లో పాల్గొనేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ఇప్పటికే టన్నెల్ వద్ద 100 మంది వరకు సింగరేణి రెస్క్యూ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరికి అదనంగా భూగర్భ టన్నె ళ్లలో ప్రమాదాల నుంచి రక్షించే సుశిక్షితులైన సిబ్బందిని రప్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం సొరంగంలో జీపీఆర్ పరికరంతో గుర్తించిన సర్ఫేస్ డిస్టబెన్స్ చిత్రాలను నిపుణులు విశ్లేషిస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం)ను తెప్పించింది. అల్ట్రా థర్మిక్ కట్టింగ్ మెషిన్ యొక్క 2వ యూనిట్ నుండి వచ్చింది లోపలికి పంపబడుతుంది. దీనితో, 2 యూటీసీ పనిచేస్తాయి. షిఫ్ట్‌కు 120 మంది చొప్పున పనిచే స్తున్నట్లు 3 షిఫ్టులలో 24/7 మా న్యువల్‌గా సిల్ట్ తొలగింపు చేపడుతున్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందంతో పాటు కల్నల్ పరీక్షిత్ మెహ్రా శని వారం ఉదయం షిఫ్ట్‌లో లోపలికి వెళ్లారు. సహా యక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ డిఐజి మోహ్సె న్ షహది, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, నేవీ అధికారి వికె ప్రసాద్, రాబిన్సన్ టన్నెల్ అధికారి గ్లెన్, ర్యాట్‌మైనర్స్ బృందం ప్రతినిధి ఫిరోజ్‌కు రేషి, టి.ఎస్.ఎస్. పి.డి.సి. ఎల్.సి.యం. ఉ ముషారాఫ్‌అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికా రులు కల్నల్‌పరీక్షిత్ మెహ్రా, టిఎస్ఎస్ పిడిసిఎల్ సిఎండి ముషరఫ్ ఆలీ, కల్లల్ పరీక్షిత్ మెహ్రా, అమిత్‌కుమార్ గుప్తా, కలెక్టర్ బాధవత్ సంతోష్, ఎస్‌పి గైక్వాడ్ రఘునాథ్ పర్యవేక్షిస్తున్నారు.

# త్వరలో మున్నూరు కాపుల భారీ బహిరంగసభ



మున్నూరు కాపు ప్రజాప్రతినిధుల సమావేశంలో వి.హెచ్., కె.కేశవరావు, ఆది శ్రీనివాస్, వద్దిరాజు రవిచంద్ర తదితరులు

## కులగణనతో తీరని అన్యాయం

### ఆత్మగౌరవ భవనానికి నిధుల సాధన
### ప్రత్యేక కార్పొరేషన్‌కు నిధులు, పాలకవర్గం కోసం
### విహెచ్, కెకె ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా
### మున్నూరుకాపు ప్రతినిధుల సమావేశం

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** వివిధ రాజకీయ పార్టీల మున్నూరుకాపు నేతలు ఏకమయ్యారు. మాజీ ఎంపిలు వి.హనుమంత రావు, కె.కేశవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. శనివారం అంబర్ పేటలోని విహెచ్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వం బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు న్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించే బిల్లు కేంద్ర ప్రభుత్వానికి పంపి చేతులు దులుపు కోవద్దని, పార్లమెంట్‌లో బిల్లు పాసయ్యేలా కాంగ్రెస్ పార్టీ కొట్లాడాలని, దానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతుగా పార్లమెంట్‌లో గొంతు వినిపిస్తామని ఆ పార్టీ ఎంపి వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. బిసి కులగణనలో మున్నూరు కాపులు తీవ్రంగా నష్టపోయారని కుల గణన సరిగా జరగలేదని సరిచేయాలనీ కోరారు. మున్నూరు కాపులకు కోకపేటలో ఇచ్చిన ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ. 10కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డును ప్రభుత్వం దేవదాయ ధర్మాదాయ శాఖ నుండి విడుదల చేయాలని కోరారు.

మంత్రివర్గంలో మున్నూరు కాపులకు స్థానం కల్పించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. మున్నూరు కాపుల సత్తాచాటేలా త్వరలో హైదరాబాద్ మహా నగరంలో మున్నూరు కాపుల భారీ బహిరంగసభ జరపాలని తీర్మానం చేశారు. దీనికి వి.హనుమంతరావు చైర్మన్‌గా కే.కేశవరావును సలహాదారుగా కమిటీ ఏర్పాటు చేశారు. సమావేశంలో కె.కేశవరావు, వి.హను మంత రావు, ఆది శ్రీనివాస్,వద్దిరాజు రవిచంద్ర, గంగుల కమలాకర్, నేతి విద్యాసాగర్, వి ప్రకాష్, రౌతు కనకయ్య మీసాల చంద్రయ్య సుంకరి బాలకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎటిసి ఉండాల్సిందే

## ఐటిఐల అప్‌గ్రేడ్‌పై సిఎం రేవంత్ ఆరా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 1:** ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక ఏటీసీ ఉండాల్సిందేనని, ఐటీఐలన్నింటినీ ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఐటీఐలు లేనిచోట ఏటీసీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కార్మిక శాఖపై సమీక్ష చేశారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా(ఏటీసీ) అప్ గ్రేడ్ చేసే ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఏటీసీలలో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. సిబ్బంది నియామకంపై అధికారులకు సిఎం పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులు ప్రభుత్వం వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్ పై పూర్తిస్థాయి అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

# జాతీయ పసుపు బోర్డు కార్యదర్శిగా భవాని

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** జాతీయ పసుపు బోర్డుకు కార్యదర్శిగా ఐఏఎస్ కేడర్‌కు చెందిన ఎన్.భవాని నియమితులయ్యారు. ఈ మేరకు 2017వ బ్యాచ్ నాగాలాండ్ కేడర్‌కి చెందిన ఎన్.భవాని జాతీయ పసుపు బోర్డు కార్యదర్శిగా నియమించినట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సుగంధ ద్రవ్యాల బోర్డు డైరెక్టర్ (పరిశోధన) డాక్టర్ ఎ.బి. రెమాశ్రీ, సుగంధ ద్రవ్యాల బోర్డు జాతీయ పసుపు బోర్డు మధ్య కార్యకలాపాలను సమన్వయం చేస్తారు. కాగా అన్ని సుంగధ ద్రవ్యాలపై కాకుండా కేవలం పసుపుపైనే పనిచేసే ఈ బోర్డు పసుపు పంటపై పరిశోధన, మార్కెట్ పెంచడం, కొత్త మార్కెట్ సృష్టిం చడంపై పనిచేస్తుంది. అలాగే కొత్త వంగడాలు కనిపెట్టడం, తెగుళ్ల నివారణకు పనిచేయడం, యాంత్రీ కరణ, రైతులకు సూచనలు, మార్కెటింగ్ పెంచడం, నాణ్యత పెంచడం వంటి పనులపై ఈ బోర్డు శ్రద్ధ పెడుతుంది.

# అన్నాడిఎంకె పళనిసామి సిఎం

## డిప్యూటీ సిఎంగా టివికె విజయ్
## రూట్‌మ్యాప్ ఇచ్చిన వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్

**చెన్నై, మార్చి 1:** తమిళనాడులో వచ్చే సంవత్సరం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కోలివుడ్‌నటుడు విజయన్‌స్థాపించిన పార్టీ ఎడప్పాడి పళనిస్వామి ఆద్వర్యం లోని ఎఐఎడిఎంకెతో అవగాహనకు వస్తోంది. ఈ మేరకు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ విజయ్‌కు సమగ్రంగా వివరించినట్లు పార్టీనేతలు చెపుతున్నారు. అవగాహనల పరంగా అయితే పళని సామి ముఖ్య మంత్రి గాను, డిప్యూటి సిఎంగా విజయ్ అనేప్రతిపాదనలు తీసుకుంటే బావుం టుందని సూచించారు. అయితే విజయ్ ఈ అవగాహనపై ఎటూ తేల్చుకోలేకపోతు న్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని డిఎంకె తనకు శత్రువులని ప్రకటించిన విజయ్ తన నాయకత్వం స్వీకరించే పార్టీలతో పొత్తులకు సిద్ధమని కూడా ప్రకటించారు. ఇటీవలే వ్యూహకర్త ప్రశాంత్‌కివోర్ టివికె చీఫ్ విజయ్‌ని కలిసిన సంగతి తెలిసిందే. అప్పుడే ఈసూచనలు విజయ్‌కు చేసారని అంటున్నారు. రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా విజయ్ రాజీపడాల్సిందేనని చెప్పినట్లు సమాచారం. టివికెప్రచార కార్యదర్శి ఆదవ్ అర్జున నేతృత్వంలో 2026 ఎన్నికల వ్యూహాలను రచించేందుకు ప్రశాంత్‌కిశోర్‌తో టివికె జతకట్టినట్లు తెలుస్తోంది. విజయ్‌తో కలిసినపుడు శాశ్వత ఓటు బ్యాంకు ఉన్న అన్నాడిఎంకెతో కూటమి ఏర్పాటుచేస్తే డిఎంకెను కట్టడి చేయగలమని పీకే చెప్పినట్లు సమా చారం. అన్నాడిఎంకెకు 25శాతం ఓట్లు ఉన్నాయని, టివికెకు ఎక్కువ అయితే మహా 20శాతం ఓట్లు వచ్చిన అవకాశం ఉందని దాంతోపాటు అన్నాడిఎంకె కూటమిలోని ఇతర పార్టీలను చేర్చుకుంటే మొత్తం 50శాతం ఓట్లు దక్కుతాయని పికె విజయ్‌కి చెప్పారని రాష్ట్రంలో చర్చలు జరుగుతున్నాయి. కూటమివల్లనే ఎపిలో చంద్రబాబు విజయం సాధిం చారని పీకే వివరించారు. అలాగే పళని సామి సీఎంగాను, విజయ్ డి.సిఎం గా ఒప్పందం చేసుకోవచ్చని ప్రశాంత్ కిశోర్ సూచించారు.

# సుక్మా జిల్లాలో ఎదురుకాల్పులు

## ఇద్దరు మావోయిస్టుల మృతి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో శనివారం భద్రతా బలగాలకు, మావో యిస్టుల కు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావో యిస్టులు మృతి చెందారు. వీరిలో ఒక మహిళ మావోయిస్టు ఉన్నా రు. కిష్టారం అటవీప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారని, నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్జీ, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు తారాసపడడంతో ఇరు వురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాం తాన్ని గాలించిన భద్రతా బలగాలకు ఇద్దరి మృతదేహాలు లభ్య మయ్యా యి. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో మావోయిస్టులకు సంబం ధించిన ఆయుధ సామాగ్రి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.కాగా ఎన్‌కౌంటర్‌లో మృతి చెం దిన పద్మ బాంబుల తయారీలో నిపుణురాలు అని తెలిసింది. మృతి చెందిన మరో మావోయిస్టు లింగయ్యగా పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు.

# ఓపెన్ ఓషన్ స్విమ్మింగ్‌లో తల్లీకొడుకులు!

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** భారతీయ జలాలను రక్షించండి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి అనే నినాదంతో గోవాలో ఓపెన్ ఓషన్ స్విమ్మింగ్‌లో తల్లి కొడుకుల ద్వయం పాల్గొనబోతున్నారు. స్విమ్మింగ్‌లో విశేష అనుభవం ఉన్న క్వీని విక్టోరియా, ఆమె కుమారుడు స్టీఫెన్‌కుమార్ గోవా మీదుగా ఓపెన్ ఓషన్‌లో ఈత కొట్టి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మార్చి 4వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఈ ఫిట్ చేయనున్నారు. తల్లి కొడుకులు పాల్గొన బోతున్న ఈ ఫీట్‌లో విజయం సాధించాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. దీనికి తాము మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

# సౌదీలో పోసానిపేటవాసి దారుణహత్య

**కథలాపూర్, మార్చి 1, ప్రభాతవార్త:** అద్దె గదిలో జరిగిన ఇద్దరి స్నేహితుల మధ్య గొడవ శుక్రవారం ఒకరి ప్రాణాన్ని బలిగొంది. గల్ఫ్ కార్మికుల సమాచారం మేరకు జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేటకు చెందిన గుంట హనుమంతు బతుకుదెరువు కోసం సౌదీలోని జుబెల్‌లో పని చేసుకుంటూ కుటుం బానికి ఆసరాగా ఉంటున్నాడు. ఆరోజు ఏం జరిగిందో తెలియదు కానీ ఇద్దరు రూమ్మేట్స్ మధ్య తలెత్తిన వివాదం హనుమంతు ప్రాణాన్ని బలిగొంది. హత్య చేసిన నిందితుడు పరారీలో ఉన్నట్లు సమా చారం. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.


**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
ఆపరేషన్ మేడ్చల్ సర్కిల్
టెండర్ ప్రకటన నం : 13/2024-25
Old-Ext-II-Tsp No. 166/24-25, Ext-I-Tsp No. 177/24-25, New-Tsp No.221 to 266/24-25

అనుభవం గల మరియు GST నమోదిత వితేతల నుండి వీటి కొరకు సీల్ టెండర్లు కోరబడుతున్నవి. 1. Tsp No. 241 to 251/24-25- జీడిమెట్ల డివిజన్. 2. Tsp No. 223 & 252 to 259/24-25- కూకట్‌పల్లి డివిజన్. 3. Tsp No. 166, 177, 221, 224, 224 to 233, 235 to 240, 260 to 266/24-25- మేడ్చల్ డివిజన్. 4. Tsp No. 234/24-25- మేడ్చల్ సివిల్ సబ్-డివిజన్ కార్యాలయం. 5. Tsp No. 222/24-25- మేడ్చల్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ కార్యాలయం. తదుపరి వివరాలకు www.tgsouthernpower.org

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, మేడ్చల్.
DIPR.NO. 10772-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 01.03.2025



BAJAJ FINSERV

**బంగారు అభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, అయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-03-25) అదిలాబాద్-ద్వారకా నగర్; PEK4SGL10293045, 0435603, 0512240, 0517485, 0555073. అర్మూర్-అంబేద్కర్ చౌరస్తా; PB56SGL10264108, 0276923, 0289979, 0358532, 0358273, 0364554, 0411414, 0543692, 0555148. బాన్సువాడ-బస్ స్టాండ్; PCV9SGL10188294, 0281203, 0480719. భద్రాచలం - అర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL10342398, 0428873, 0538581. బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL10214595, 0245885, 0292351, 0354329, 0370480, 0415489, 0474380, 0475453, 0530382. భోంగిర్- హైదరాబాద్ రోడ్; PCW1SGL10387276, 0479421, 0543920. (18-03-25) భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL10188405, 0201512, 0227273, 0301816, 0379058, 0392443, 0448718, 0444705, 0518576, 0531514, 0552979. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL10290119, 0459797. గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL10213785, 0374282, 0383277, 0489272, 0489468, 0557199. హాలియా-దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL9591357, 0191952, 0218791, 0228622, 0262537, 0354237, 0398155, 0457853, 0492652. హుస్నాబాద్-అక్కన్నపేట చౌరస్తా; PCW5SGL10213123, 0433676. ఇబ్రహింపట్నం-బిజిఎల్; P19WSGL10297417. జనగాం-బాలాజీ నగర్; PCW7SGL10245852, 0318649, 0518223. కాగజ్‌నగర్-పటేల్ రోడ్; PGM7SGL10190897, 0227373, 0366655, 0478738, 0556582. కామారెడ్డి-నిజాంసాగర్ రోడ్; P86QSGL10212204, 0216456, 0226258, 0231681, 0232991, 0317801, 0318365, 0397025, 0414985, 0434388, 0433019, 0427779, 0451333, 0490334, 0517444, 0512360, 0516613, 0541879, 0556625. కరీంనగర్-పివిఆర్ఎన్ రోడ్; PCW8SGL10314584. ఖమ్మం- గాంధీ చౌక్; PB54SGL10269996, 0276245, 0340094, 0368338, 0489919, 0530607, 0559524. ఖమ్మం-జమ్మిబండ రోడ్; PGG1SGL10184237, 0245111, 0276858, 0303352, 0348588, 0414482, 0471621, 0471846, 0480592, 0491930, 0538589, 0542050, 0542505, 0557794. కోరుట్ల - బిజిఎల్; PV44SGL10393802, 0421535, 0515588, 0553463. కొత్తగూడెం-మథురా బస్తీ; PEJ5SGL10288348, 0322869, 0393588, 0416571, 0450214. మంచెరియాల్-హైదరాబాద్ రోడ్; PCW9SGL10243534, 0415348, 0463700, 0519505. మనుగూరు-అశోక్ నగర్; PCX1SGL9588429, 0147197, 0320021, 0347667, 0488353. మెదక్ - టిఎల్ బ్రాంహ్మణ్ వీధి; PCX2SGL10558569. (19-03-25) మెట్పల్లి - మైన్ రోడ్; PEF7SGL10199934, 0219983, 0240854, 0414149. మిర్యాలగూడ-బిజిఎల్; P7B7SGL10340325, 0373701, 0370130, 0366779, 0369077, 0466053, 0545577. ములుగు-గాంధీ చౌక్; PJV5SGL10558666. నాగర్‌కర్నూల్ - బిజిఎల్; P21DSGL10243040, 0356948, 0369222, 0393668. నల్గొండ-బిజిఎల్; P558SGL9881578, 0529215, 0528065. నర్సంపేట-జై శ్రీ థియేటర్; PCX3SGL10217238, 0318287, 0343231, 0347432, 0494717. (21-03-25) నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL10189664, 0191594, 0293140, 0361315, 0367948, 0395027, 0541937, 0555361, 0555643. నిజామాబాద్-కపిలా హోటల్ రోడ్; PB94SGL10189221, 0295437, 0317068, 0321539, 0338123, 0491782, 0530158. నిజామాబాద్-వినాయక నగర్; PCX5SGL10284707, 0295402, 0370735, 0378077, 0447105, 0480127, 0525158. పటాన్‌చెరు-బిజిఎల్; PY29SGL10445968. పెద్దపల్లి-సుభాష్ నగర్; PEO3SGL10204240, 0264479, 0394445, 0421504. సదాశివపేట-రాచయ్య నగర్; PCX6SGL10037892, 0189125, 0187024, 0242025, 0264702, 0367986, 0445556, 0443722, 0525184, 0556236. షాద్‌నగర్-వెంకటేశ్వర కాలనీ; PCX7SGL10233541, 0283332, 0392853. సత్తుపల్లి-సూపర్ మార్కెట్; PCX8SGL10198817, 0206656, 0227182, 0374240, 0530302, 0544708, 0554877. శంషాబాద్-బిజిఎల్; PY30SGL10430377, 0491539, 0514642. సిద్దిపేట-మెదక్ రోడ్; PGM8SGL10220149, 0302997, 0393808, 0488458. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL10197860, 0242563, 0239803, 0269097, 0276995, 0347210, 0383744, 0393006, 0491531, 0558857. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL10206136, 0347786. వనపర్తి-రాజీవ్ చౌక్; PCX9SGL10293653, 0378561, 0479387, 0560405, 0554639, 0558718. వరంగల్ - కెయు క్రాస్ రోడ్; PGP7SGL10199763, 0272131, 0271924, 0354154, 0387585, 0380197, 0524221, 0540440, 0555552. వరంగల్-స్టేషన్ రోడ్; PO4ISGL10366116. వరంగల్-సుబేదారి; PB55SGL10367020, 0445688, 0474696, 0524237, 0528137, 0539759. యెల్లందు-బుగ్గవాగు; PGC4SGL10203385, 0265141, 0317782, 0345165, 0384247, 0445601, 0458980, 0493001. జహీరాబాద్ - ఆర్‌టిసి బస్ స్టాండ్; PER4SGL10202604, 0268517.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ప్రాణాలతో చెలగాటం ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు!

ఎస్ఎల్‌బిసి సొరంగం తవ్వడంతో నిధులు, నిండు ప్రాణాలు వృధాకావొద్దు. శ్రీశైలం జలాశయంలో గరిష్టంగా 885అడుగుల నీరు నిలువుకొనే సామర్థ్యం ఉంటుంది. 215.8 టిఎంసిల గరిష్ఠంగా నీటిని నిల్వ చేసుకోవచ్చు .శ్రీశైలం నుంచి ఎపి ఇప్పటికే అత్యధికంగా రోజుకు 8టిఎంసిలు డ్రాచేసే మౌళికవసతులు నిర్మించుకొంది,.శ్రీశైలం ప్రాజెక్టుకు నాలుగు కి.మి దూరంలో 854 అడుగులకు నీరు చేరితే ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లోకి నీరు వస్తుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు 798అడుగుల నీరుచేరితే చాలు రాయలసీమ ఎత్తిపోత పథకం ద్వారా హంద్రీనీవాకు రాయసీమకు నీటిని తీసుకొని పోవచ్చును. అదిపోతే శ్రీశైలంలో 802అడుగులవరకు నీరురాగానే ముచ్చుమర్రినుంచి నీటిని తరలించుకొని పోయే అవకాశం ఉంది.ఈ రెండు కైలాసం పాములు దాటితే 841అడుగుల



వరకు నీరు శ్రీశైలంలోకి చేరితే కైలాసంలోని పెద్దపాము వలే మూడోది పోతిరెడ్డిపాడు ఉంటుంది. పోతిరెడ్డి పాడు నుంచి రోజుకు ఆరుటిఎంసిలు తరలించుకొని పోయే మౌళిక వసుతుఉన్నాయి. బనకచర్లనుంచి ఇక చంద్రబాబు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే 854అడుగుఎత్తులో శ్రీశైలంలోకి వస్తే ప్రస్తుతం కడుతున్నా ఎస్ఎల్‌బిసి సొరంగంలోకి నీరు గ్రావిటిద్వారా నల్లగొండకు తరలించే అవకాశం ఉంది. ఇంత వ్యయప్రయా సలతో కట్టే ఈ ఎస్ఎల్‌బిసిసొరంగం ఇచ్చే ఆయకట్టు లేదు.ఆల్‌రడీ పులిచింతలతోకొంత ఎస్సారెస్పీ స్టెజ్-2,కాళేశ్వరం,దేవాదులతో తడిచిన భూములకు స్థిరీకరణ చేయడం కోసమే.

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'జీవితమే ఒక వైకుంఠపాళి ... ఎగరేసే నిచ్చనలే కాదు పడదోసే పాములు ఉంటాయి" సినారె అన్నట్లు ఎస్ఎల్‌బిసి సొరంగ తవ్వకపు పనులు ఆది నుంచి విష వలయాలను చేధించలేక దశాబ్దాలుగా నత్తలకు నడకనేర్పుతూ కొనసాగుతోంది. ఒక అడుగు ముందుకు పడుతోందనే సమయంలో పెద్ద అవాంతరం వచ్చిపడుతోన్నది. తాజాగా షీర్ జోన్‌లో తవ్వకాల కారణంగా సొరంగం కుప్పకూలి ఎనిమిది మంది కార్మికులు, ఇంజినీర్లు ఫిబ్రవరి 22ఉదయం గల్లంతైనారు. దుర్ఘటన జరిగి ఆరురోజుల వరకు ఎన్ఆర్ఎఫ్, ఇండియన్ మెరైన్ కమాండోలతోపాటు త్రివిధ దళాలకు చెందినవారు అనేకమంది విపత్తు రక్షణ దాళాలు పరిశ్రమిస్తున్నా గల్లంతైనవారి ఆచూకి తెలియక సర్వత్రా అనిశ్చితి ఆవరించింది. పంజాబ్ నుంచి గల్లంతైన ఇంజినీరు గురుప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన గల్లంతైన కుటుంబ సభ్యులు ప్రమాదస్థలికి చేరుకొని "మా వాళ్ళు ఎప్పుడు వస్తారని కన్నీళ్లతో అధికారుల వద్దకు వెళ్ళి ఆరా తీస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది. మరోవైపు ఎస్ఎల్‌బిసి దుర్ఘటనను అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ శవరాజకీయంకు వాడుకొంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఈప్రమాదం బిఆర్ఎస్ వైఫల్యంగా వర్ణించడంతోపాటు ఇటీవల అనుమానస్పద చావులు సంభవిస్తున్నాయని వ్యాఖ్యలు చేయడంతో రెస్క్యూ ఆపరేషన్ రాజకీయాల వైరుధ్యాలకు ఆజ్యంపోసింది. దీనికి ప్రతిగా హరీష్‌రావు సంఘటస్థలంకు మందిమార్బలంతో వెళ్ళారు.పోలీసులు ఆయనను అడ్డుకోవడంతో భైఠాయించి నిరసన తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టూరిజం శాఖ నాగర్‌కర్నూల్ జిల్లా వాస్తవ్యుడు జూపల్లి కృష్ణారావు అక్కడకు చేరుకొని సహాయక చర్యలను పరిశీలిస్తున్నారు. జూపల్లి కృష్ణారావు తన వయస్సును కూడా లెక్క చేయకుండా టన్నెల్‌లోకి వెళ్ళి దాదాపు 10కి.మిలోపలికి వెళ్ళి రెస్క్యూటీమ్‌కు నైతిక బలం మద్దతు ఇచ్చే ప్రయత్నంచేశారు. ప్రమాదం జరిగిన ఆరు రోజులకు మొత్తానికి శుక్రవారం ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో ఎనిమిది మంది చిక్కుకున్న ప్రదేశాన్ని గుర్తించారు. రేడియోతరంగాల ద్వారాకార్మికులు చిక్కుకున్న ప్రదేశాన్ని గుర్తించి గల్లంతైనవారి కోసం తవ్వకాలు చేపట్టారు. గురువారం టన్నెల్‌బోర్ మిషన్ చివరివరకు చేరుకొన్నరెస్క్యూ బృందాలు టిబిఎం విభాగాలను తొలగించడం మొదలుపెట్టారు. దేశంలోని ప్రముఖ పదకొండు విభాగాలకు రెస్క్యూ బృందాలు సింగరేణి కార్మికులు ప్రాణాలకు తెగించి పనతి చేస్తున్నారు.130మీటర్ల నిడివి కలిగిన టిబిఎం చేరుకోవడానికి రెస్క్యూ బృందాలు పెద్దఎత్తునకష్టపడాల్సి వచ్చింది. బురదలో





కాలు కదపలేని స్థితిలోబరువైన యంత్రాలతో వారు సహాయక చర్యలు చేపట్టేందుకు కఠిన పరీక్షలను ఎదుర్కొన్నారు. సొరంగం పనులను పరిశీలనకు వెళ్లిన మంత్రి మండలి సభ్యులు అక్కడి పరిస్థితులు జియాలోజికల్, జియోఫిజిక్ అంశాలపై కూడా నిపుణుల అభిప్రాయం స్వీకరిం చాల్సి ఉండాల్సింది. ఎస్ఎల్‌బిసి సొరంగం 43.931కి.మి తవ్వకాలు పూర్తిచేస్తే శ్రీశైలం రిజర్వాయర్‌నుంచి గ్రావిటి ద్వారా మిడ్‌డిండి రిజర్వాయర్‌వరకు నీటి వసతి కలుగుతోంది. శ్రీశైలం రిజర్వాయర్ దోమలపెంట ఇన్‌లెట్‌నుంచి ఒక టన్నెల్‌బోరింగ్ మిషన్ 13.93కిమి మన్నెవారి గూడెం నుంచి ఔట్‌లెట్ నుంచిమరొక టిబిఎం 20.43కి.మి సొరంగం తవ్వినారు. ఇంకా తవ్వాల్సింది.9.55 కిమి మాత్రమేఉంది. ఔట్‌లెట్ మిషన్ చెడిపోవడంతో రెండు సంవత్సరాలకు పైగా పనులు నిలిచిపోయాయి. ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేకంగా అమెరికా రాబిన్‌సన్ కంపెనీకి వెళ్ళి ఔట్‌లెట్ తవ్వకాలు జరిపే చెడిపోయినటిబిఎం బేరింగ్‌లు త్వరగా ఇండియాకు వచ్చేలా అనేక ప్రయత్నాలు చేశారు. ఇన్‌లెట్ పనులు కూడా నిమిషాని 10వేల లీటర్ల బురద నీరు ఉబికి రావడంతో నిలిపివేశారు. గతంలోకూడా ఇలాగే షీర్‌జోన్ వస్తే ఆనాటి నీటిపారుదల శాఖమంత్రి హరీష్‌రావు కశ్మీర్‌నుంచి ఒక నిపుణుడి అభిప్రాయంతో సొరంగం తవ్వకాలను ప్రమాదరహితంగా ముందుకు నడిచేలా చేశారు. అప్పుడు కూడాచాలారోజులు పనులు నిలిచిపోయాయి. శ్రీశైలం కుడిగట్టున వెలిగొండ ప్రాజెక్టులో కూడా ఇలాంటి షీర్‌జోన్ ఎదురుకాగా అంతర్జాతీయ నిపుణులను సంప్రదించి ప్రమాద రహితంగా ఆంధ్ర పాలకులు పరిష్కరించారు. ఆ ప్రాజెక్టులో కూడా రెండు సొరంగాలు రెండు టిబిఎంలతో తవ్వినారు. అమెరికాకు చెందిన రాబిన్‌సన్ కంపెనీ టిబిఎంతో 21 కి.మి, జర్మనికి చెందిన టిబిఎంతో 20కి.మి నిడివితో తవ్విఇటీవలే పనులు విజయవంతంగా ఎపి పాలకులు ముగించారు. ఇన్ని అనుభవాలు నీటిపారుదల శాఖ ఇంజనీర్లకు కాంట్రాక్టు కంపె నీకి ఉన్నా షీర్‌జోన్ తేలికగా తీసుకొని ఏపరీక్షలు నిపుణుల అభిప్రాయాలుస్వీకరించకుండా శ్రీశైలం జలాశయంలో నీటినిల్వలు తగ్గడంతో జనవరి చివరివారంపనులు ఆరంభించేందుకు ట్రయల్ రన్‌చేశారు. అప్పుడుకూడా నీటి ఊటఉబికి వస్తున్న విషయం గుర్తించారు.ప్రభుత్వం ఎలాగైనాఎస్ఎల్‌బిసి సొరంగం పనులు వేగంగా చేయాలని సంకల్పంతో ఉండటంతో పనులను ఫిబ్రవరి మూడవ వారంలో మొదలుపెట్టారు. ఫిబ్రవరి 21శుక్రవారం విధులకు వెళ్ళి తిరిగివచ్చిన కార్మికులు లోపల లీకేజి ప్రమా దకరంగా ఉందని తోటి కార్మికులను హెచ్చరించారని తెలిసింది. దీనికి బయపడి కొంత మంది కార్మికులు పనులకు వెళ్ళ డానికి సంకోచించగా కాంట్రాక్టు సంస్థ ఒత్తిడిచేసి వారిని బలవంతంగా పంపారని కార్మికుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మర్రిచెన్నారెడ్డి ఎస్ఎల్‌బిసి ద్వారా నల్లగొండజిల్లాకు సాగు తాగునీరు వసతి కల్పించాలని సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు తయారీకి నిపుణుల కమిటీ వేశారు.

హైదరాబాద్ రాష్ట్రంలో నిజామ్‌రాజు సూచనల మేరకుఅలీనా వాజ్‌జంగ్ ఏలేశ్వరం ప్రాజెక్టు కృష్ణానదిపై ప్రతిపాదించారు. హైదరాబాద్ స్టేట్ ఇండియన్‌యూనియన్‌లో విలీనంఅయ్యాక అత్యధిక ప్రయోజనం కలిగించే ఈ ప్రాజె క్టును నందికొండ వద్దకు మార్చినారు. దీనితో నల్లగొండ,జనగామ,ఖమ్మం వరకు పదిలక్షల ఎకరాలకు పారకంకలిగే ఏలేశ్వరం నాగార్జున సాగర్ ముంపుకు గురైంది. కృష్ణానది జడపిన్ను ఆకృతిలో వంక తిరిగాక కట్టడంతో ఆంధ్రప్రదేశ్‌కు లాభం కలిగింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన నల్లగొండ ఖమ్మంకు ఐదులక్షల ఎకరాలకు పారకం వచ్చేలా కుదించబడ్డది. 1969 తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఇదే పెద్దచర్చగామారింది.నాగార్జున సాగర్ కుడివైపు జవహర్‌కాలువకు 21లక్షల క్యూసెక్కుల నీరువిడుదలచేసే సామర్థ్యంతో ఆంధ్రపాలకులు నిర్మించారు. తెలంగాణకు వచ్చేఎడమ కాలువకు చిన్నవి మూడు తూములు పెట్టి 11లక్షలక్యూసెక్కుల నీటినితీసుకొచ్చే కాలువను తవ్వినారు. తెలంగాణ భూములు ఎత్తు పైఉండటంతో అసంతృప్తి చెందడంతో లిఫ్టులు పెడుతామని చెప్పి ఆంధ్రావైపు లిఫ్టులుపెట్టుకొన్నారు.రైతులు కట్టుకొన్న లిఫ్టులకు కరెంటుబిల్లువేశారు. వీటిని సవరించాలని చెన్నారెడ్డి సూచనల మేరకు డిపిఆర్ తయారుచేశారు. డిపిఆర్ వచ్చే సమయానికి ఆయన కుర్చి నుంచి దిగిపోయారు. ఇక అంజయ్య 1982 ఎస్ఎల్‌బిసి జివోఇచ్చారు. ఎన్టీఆర్ టన్నెల్ కాదని పులిచింత ప్రాజెక్టు ప్రతిపాదన చేశారు. పులిచింతల ప్రాజెక్టు కట్టడంతో ఎస్ఎల్‌బిసి ప్రతిపాదన కాగితాలకు పరిమితమైంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004ఆగస్టులో నార్కెట్‌పల్లి కామినేని గెస్ట్‌హౌజ్‌లో విలేఖరు సమావేశంలో టన్నెల్ బోరింగ్ మిషన్లతో సొరంగం తవ్వుతా మని ప్రకటించారు. 2005లో టెండర్ ప్రక టన ఇచ్చారు. చైనా కంపెనీ తక్కువ కోట్‌చేసినా జెపి కంపెనీకి బాక్రానంగళ్ ,సర్దార్‌సరోవర్ ప్రాజెక్టు అనుభవం ఉందనికట్టబెట్టారు.2008 లోపనులు మొదలుపెట్టగానే అవాంతరాలు వచ్చాయి. 2009 అక్టోబర్ నెలలో శ్రీశైలం వరదల్లో ఇన్‌లెట్‌వైపు ఉన్న టిబిఎం మునిగింది. 2011పనులు జరగలేదు.వైఎస్ నుంచి కిరణ్ కుమార్‌రెడ్డిహయాం వరకు ఈప్రాజెక్టు3300 కోట్లు ఖర్చుచేశారు. బిఆర్ఎస్‌హయాంలో 3900కోట్లు ఖర్చుచేశారు వైఎస్ హయంలో 2008అంచనా వ్యయంతో మొదలైన ప్రాజెక్టు తాజాగా పూర్తిచేయడానికి రూ.4637కోట్లకు చేరింది. ●

# తుట్టె కదిలింది!

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

తేనెతుట్టె మళ్లీ కదులుతోంది. కొంత కాలానికొకసారి తమిళనాట ఇది సాధారణమే అయినా ఈ సారి మాత్రం అసాధారణ రీతిలో కదులుతున్నట్లుగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి స్టాలిన్ ఇటీవల పదే పదే చెబుతున్నమాట త్రిభాషా సూత్రాన్ని తాము అంగీకరించబోమనీ,ద్విభాషావిధానానికే కట్టుబడి ఉంటామనీ అంటున్నారు. అది మొదటినుంచి డిఎంకె విధానంలోభాగమే.తమిళనాట ద్రవిడపార్టీలన్నీ అదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. అన్నాడిఎంకె పార్టీ కూడా గతంలో ఇదే బాటపట్టింది. అయితే బిజెపితో చేతులు కలిపినప్పుడు మాత్రం నిశ్శబ్దంగాఉన్నా, తర్వాత హిందీ వ్యతిరేక విధానమే అనుసరించేది.అయితే ఇక్కడ గమనించవలసిన విషయంఒకటి ఉంది. దక్షిణాదిలో తమిళమే అతిప్రాచీన భాష అనీ, ఆ తర్వాతే మిగిలిన భాషలన్నీ అభివృద్ధి చెందాయనీ, హిందీ కూడా అటువంటిదేననీ, ఉత్తరాది పార్టీలు అక్కడిభాషలను తమపైరుద్దితే సహించబోమనీ హెచ్చరికలు చేయడం కూడా డిఎంకె పార్టీకి అలవాటైనదే. ఇప్పుడిక ఎన్నికలు దగ్గర కొస్తున్నాయి గనుక 'బ్యాలట్ భాష' ఉపయోగించడం మొదలు పెట్టిందనిపిస్తుంది.స్టాలిన్ కేంద్ర వ్యతిరేక విధానంలో భాగంగా మళ్లీ భాషా వాదాన్ని లేవనెత్తడం తమకు పదివేల కోట్లుఇచ్చినా త్రిభాషాసూత్రం అంతర్భాగంగా ఉన్న 'ఎన్ఐపి'(కొత్త జాతీయ విద్యావిధానం)అమలు చేయబోమని చెప్పడం చూస్తుంటే నిజంగానే యుద్ధానికి సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తోంది.తన వాదానికి సమర్థనగా ఆయన మరికొన్నిఅంశాలుకూడా లేవనెత్తుతున్నారు.వాటిలో ముఖ్యమైనది హిందీ వల్ల దేశంలో చాలాభాషలు అంతరించిపోతున్నాయనే అంశం. హిందీ వ్యతిరేకతతోపాటు సంస్కృతాన్ని వ్యతిరేకించడంకూడా వారివాదంలో అంతర్భాగం. ప్రత్యేకంగా 'ద్రవిడ వేదం' ద్రవిడ సంస్కృతి అనేపేర్లతో ప్రత్యేక ద్రావిడ భాషావిధానం ప్రకటించి దేశభాషలందు తమిళం ఒకటిగా గాక, ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కలిగిన భాషగా ప్రకటించాలన్నది కూడాచాలా కాలంనుంచితమిళ పార్టీలవాదంగా సాగుతోంది.పెరియార్, అన్నాదురై కాలం నుంచి తొలుత ద్రవిడకజగం పార్టీ కాలం నుంచి ఈవాదం ఆరంభమైనా, కరుణానిధి నాయకత్వంలోడిఎంకె (ద్రవిడ మున్నేట్ర కజగం)ఆరంభమైనప్పటి నుంచి ఊపందుకొంది. ఎమ్జీఆర్ నాయకత్వంలోని అన్నాడిఎంకె, తర్వాత జయలలిత పాలనలో కూడా హిందీ వ్యతిరేకత కొనసాగింది.అయితేజయలలిత హయాంలో అన్నాడిఎంకె కొన్ని'పట్టువిడుపులు'ప్రదర్శించింది. ప్రాంతీయ పార్టీల ఆధిక్యత కొనసాగడంతోహిందీ వ్యతిరేకోద్యమం కూడా చల్లారకుండానే సాగుతోంది. ఎన్నికలు వచ్చినప్రతిసారి అదొక కీలకాంశంగాకూడా మారుతోంది.



స్టాలిన్

తమిళ సంస్కృతిని నాశనం చేయడానికి ప్రయత్నించి హిందీ,సంస్కృతం భాషలను రుద్దడానికి ఎవరు ప్రయత్నించినాతాము తిప్పికొడతామనీ, తమిళ గడ్డపై మరోసంస్కృతికి, మరోభాషకు తావులేదనీ బాహాటంగానే స్టాలిన్ అంటున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరికొన్ని రాష్ట్రాలలో మాట్లాడే ప్రాంతీయ భాషలైన మైథిలి, వ్రజ, అవధివంటి దాదాపు 25 భాషలు హిందీని రుద్దడంవల్ల అంతరించిపోయాయనీ, తమిళానికి అటువంటి గతిపట్టనీయబోమనీ ఆయన ప్రకటిస్తున్నారు.నిజానికి ఆరేడు దశాబ్దాల క్రితం ద్రవిడ భాషోద్యమం మొదలవడానికి వెనుకగల పరిస్థితులువేరు, ఇప్పుడున్న పరిస్థితులు వేరు.హిందీ నేర్చుకొన్నంత మాత్రాన ఇతరభాషలు అంతరించిపోతాయనడం వితండవాదంగానే అనిపిస్తుంది. మారుతున్న కాలానుగుణంగా, విద్యావసరాలు విస్తరిస్తున్న కారణంగా ఎన్నో కొత్తదారులలోకి వెళ్లవలసివస్తుంది. పూర్వకాలం అనుకొనే బి.సి అయిదారువేల యేళ్లకింద ఉన్న ప్రాకృతం దగ్గరభారతీయ భాషావైభవం ఆగిపోలేదుకదా! ప్రాకృతాన్ని సంస్కరించిసంస్కృతం వ్యాప్తిచెందింది. ఆతర్వాత ఎన్నో ప్రాంతీయ భాషలు ఉద్భవించాయి. కొన్నియాసలు భాషలుగా మారాయి. కొన్ని భాషలు యాసలుగా మారి కాలక్రమంలో కనుమరుగయ్యాయి. దానంతటికి ప్రధాన కారణం మారుతున్న వైజ్ఞానిక అవసరాలుమాత్రమే.కంప్యూటర్లు వచ్చిన తరువాతవాటికి అనుగుణంగా అన్ని భాషలలో చాలా మార్పులు వచ్చాయి.తెలుగులోను అటువంటి పరిణామాలు కనిపిస్తాయి.అది వేరేఅంశం. కానీ హిందీని రుద్దడంవల్ల ప్రాంతీయ భాషలు అంతరించిపోతున్నాయనడమే విడ్డూరంగా కనిపిస్తుంది. సంస్కృతంతోపాటు తమిళం, తెలుగు,కన్నడం, ఒరియాతో కలిపి ఇప్పటికి ఐదుభాషలకు ప్రాచీనభాషహోదా లభించింది. వాటిలో మూడు దక్షిణాది భాషలే కావడం గమనించవలసిన అంశం. ఆ మూడింటిలో తమిళానికి తొలుత లభించింది. తెలుగుకు రాకుండా చేయాలని అప్పట్లో కొందరు తమిళ నేతలు ఎంతో ప్రయత్నించారని కూడా గతంలో చాలాసార్లు వినిపించింది. అలా ఏం జరిగినా తెలుగు తట్టుకొని నిలబడింది. అయినా ద్రవిడ పార్టీలనేతల అక్కసువల్ల జనాభాపరంగాఆధిక్యం ఉన్నా తమిళనాడులోని పలుప్రాంతాల్లో తెలుగు వారు రెండు,మూడవ స్థానాల్లోనే మిగిలిపోయారు. తెలుగువారికి రావలసిన ఎన్నో ప్రయోజనాలను తమిళనేతలు సాధించారని కూడాఅంటారు. అప్పుడు వారికిలేని నొప్పికేంద్రప్రభుత్వంత్రిభాషా సూత్రాన్ని అమలుచేయడంలో కనిపించడమేవిచిత్రంగా అనిపిస్తుంది. ప్రజలను రెచ్చగొట్టేవిధానం గాక, నిజంగా ప్రయోజనం కలిగించే విధానాలు అవసరం. త్రిభాషా సూత్రాన్ని నిరసిస్తూ బిజెపి నాయకురాలు,నటిరంజన గతవారంపార్టీకి రాజీనామా చేయడం కూడా కొంతసంచలనం కలిగించింది. త్రిభాషాసూత్రాన్ని ప్రతిపాదించిందిబిజెపి కాదు. 1948-49 నుంచే ఉన్న ప్రతిపాదనను 1968నుంచి ఆధికారికంగా అమలుచేసే యత్నాలు ఆరంభించారు. ఆ మూడు భాషల్లో కూడా రెండుస్థానిక భాషలుండవచ్చన్నారు. అటువంటప్పుడు తగవులెందుకు? వాస్తవాలను వక్రీకరించకూడదు కదా!అనవసరంగా తుట్టెను కదలించడంవల్ల ఎవరికినష్టంకలుగుతుందోఆలోచించుకోవాలి. ఎన్నికలొస్తున్నాయి కదాఅని అనవసరయుద్ధం చేయడం మంచిదికాదేమో!నేతలుఆలోచించాలి. ●

# సైనిక తిరుగుబాటు!

బంగ్లాదేశ్

**గన్ని మోహన్**

అంతర్గత సంక్షోభంతో అట్టుడికి పోతున్న బంగ్లాదేశ్‌లో రానురాను అంతర్యుద్ధాలు పెరిగిపోతున్నాయి. గత ఏడాది విద్యార్థులు రిజర్వేషన్ ఉద్యమం పేరుతో నాటిప్రధాని షేక్ హాసీనాను గద్దెదించడం, ఆపై హాసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న వైనం తెలిసిందే. ఇప్పుడు బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వ పాలనపై విసిగిపోయారో ఏమోకాని కొత్తగా విద్యార్థి సంఘాలు పుట్టుకొస్తున్నాయి. గణతంత్ర ఛాత్రసంఘ్‌సద్ పేరిట కొత్తసంఘం వచ్చింది. ఒకప్పుడు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన నేతలు ఇప్పుడు తాత్కాలిక ప్రభుత్వ సారథి యూనస్ కేబినెట్‌లో మంత్రి పదవిలో ఉన్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం కూలిపోవడానికి అమెరికా కారణమని హాసీనా ఆరోపిస్తుంటే మరోవైపు పాకిస్థాన్ ప్రత్యక్ష పరోక్ష మద్దతుతోనే విద్యార్థి సంఘాలను రెచ్చగొట్టిందన్నది సమాచారం. కేవలం భారత్‌కు సానుకూలంగా వ్యవహరించారన్న నెపంతోనే హాసీనాపై రాజకీయ పోరాటానికి దిగారు. వీటన్నింటి పరిణామాల కంటే తాజాగా బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్‌జమాన్ చేసిన వ్యాఖ్యలు బంగ్లాలో సైనిక తిరుగుబాటు తప్పదన్న సంకేతాలు ఇస్తున్నాయి. దేశంలో సామాజిక ఆర్థిక సంక్షోభానికి కారణం మనమేనని ఆయన అన్నారు. ఇప్పుడు పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, పౌరులు నిరంతరం ఒకరినొకరు దూషించుకోవడంలో ఉన్నారన్నారు. సాయుధ దళాల కార్యక్రమంలో పాల్గొని ఆయన చేసిన ప్రసంగం ఆసాంతం చూస్తుంటే సైనిక తిరుగుబాటు అనివార్యం అవుతున్నదన్న భావన వ్యక్తం అవుతోంది. మనం చూస్తున్న అరాచకం మనమే సృష్టించుకున్నదని పోలీసుల నిస్సహాయతకూడా ప్రమాదకరంగా మారిందని ఆయన అన్నారు. అన్ని స్థాయిల అధికారులు భయపడుతున్నారని వారి సహచరులు న్యాయపరమైన కేసులు ఎదు ర్కోవడం లేదా జైలుకు వెళ్లడం వంటివి జరిగి నందువల్లనే అధికార యంత్రాంగం మొత్తం భయం గుప్పిట్లో బతుకుతున్నదన్నారు. క్షీణించిన శాంతిభద్రతలు బంగ్లాదేశ్ సాయుధ దళాలపై బాధ్యతలు మరింతగా పెంచుతున్నాయని చేసిన వ్యాఖ్యలు బంగ్లా ప్రభుత్వాన్ని సైన్యం స్వాధీనం చేసుకోక తప్పదన్నట్లుగా ఉన్నాయి. మరోపక్క భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హాసీనా కూడా తీవ్రస్థాయిలోనే స్పందిస్తున్నారు. తన కార్యకర్త లను హత్యలు చేస్తున్నారని, ప్రత్యేకించి అవామీ లీగ్ నేతలు,కేడర్ ఇళ్లను ధ్వంసం చేస్తున్నారని, తాను తిరిగి వచ్చి అంతకుఅంతా ప్రతీకారం తీర్చుకుంటానని కూడా హెచ్చరికలు జారీచేసా రు. దీనితో బంగ్లాదేశ్‌లో ఇప్పుడు మరింత ఉద్రిక్తతలు పెరిగాయి. ఓవైపు ముస్లిం నేతలు కరుడు గట్టిన మతఛాందసవాదుల ఆధ్వర్యంలో హిందూ మైనార్టీలపై దాడులు, అణిచివేతలు యధేచ్ఛగా సాగిస్తున్నారు.



వకార్ ఉజ్ జమాన్

ఈ క్రమంలో కేర్‌టేకర్ మహ్మద్ యూనస్ పాకిస్థాన్ ప్రధానమంత్రితో భేటీ కావడం సరి హద్దు సమ స్యలపై చర్చలు జరపడం వంటివి కూడా భారత్‌కు ఆందోళన కలిగించే పరిణామా లు. ఆ రోజు హాసీనా గద్దెదిగడానికి కారణమైన విద్యార్థినేత కూడా పాకిస్థాన్ ఐఎస్ఐ ఛీఫ్‌తో సమావేశం కావడం భవిష్యత్తులో ఎదురయ్యే తీవ్రస్థాయి పరిణామాలను సూచించింది వీట న్నింటినీ పరిగణనలోనికి తీసుకునే ఆర్మీ చీఫ్ వకార్ తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. గడచిన ఏడెనిమిది నెలలుగా దేశానికి అపారమైన నష్టం జరిగిందని, ఇకనైనా ఒక్కటిగా వెళ్లాలని, నాయకులు ఒకరి నొకరు నిందించుకోవడంలో బిజీగా ఉండటంతో దుండగులు, ఉగ్రవాదులు, చట్టవ్యతిరేక శక్తులు అనుకూలంగా తీసుకుని పేట్రేగిపోతారని హెచ్చరించారు. ఇప్పుదున్న పరిస్థితుల్లో వారు దేనినైనా తప్పించుకోగలమని నమ్ముతున్నారని బంగ్లా ఆర్మీ చీఫ్ హెచ్చరించారు. అలాగే షేక్ హాసీనా ప్రభుత్వాన్ని కూల్చివేసిన విద్యార్థుల నేతృత్వంలోని విప్లవం ప్రయోజనాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని జనరల్ జమాన్ అన్నారు. గత ఏడాది ఆగస్టులో హాసీనా రాజీనామా చేసి భారత్‌కు పరారయిన తర్వాత ఆర్మీచీఫ్‌గా జనరల్ వకార్ ఉజ్ జమాన్ బాధ్యతలు చేపట్టారు. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో కేర్‌టేకర్ ప్రభుత్వం వచ్చినా అక్కడ శాంతి మాత్రం నెలకొనలేదు. ఈ నేపథ్యంలో ఆర్మీచీఫ్ వకార్ చేసిన వ్యాఖ్యలు ఆలోచింప చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న అశాంతి, అస్థిరతను కట్టడి చేయాలంటే ప్రభుత్వాన్ని ఆర్మీ హస్తగతం చేసుకోవడం ఒక్కటే మార్గం అన్నట్లుగా ఉన్నాయి. ఇప్పటికే భారత్‌కు పొరుగుననే ఉన్న మయన్మార్‌లో కొనసాగుతున్న అణిచివేత, సైనికపాలన ఏరకంగా సాగుతుందో మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఆ దేశ సైనిక చీఫ్ మిన్‌ఆంగ్‌హ్లాయింగ్ ఆధ్వర్యంలో జరిగిన మయన్మార్ తిరుగుబాటు ప్రజాస్వామ్య హక్కులవాది ఆంగ్‌సాంగ్ సూకీని జైలుపాలు చేసింది. మంత్రులందరూ పారిపోవడమో లేక కటకటాల వెనక్కి పోవడమో జరిగింది. ఎక్కడ నిరసనలు కనిపించినా అత్యంత కఠినంగా అణిచివేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి హెచ్చరించినా కూడా మయన్మార్ ఆర్మీ చీఫ్ వైఖరి మారలేదు. ఇప్పుడు బంగ్లాదేశ్ పరిస్థితి కూడా చూస్తుంటే అదే దారిలో వెళు తున్నట్లుగా ఉంది. మరోపక్క ఈ ఏడాది చివరిలో కానీ వచ్చే ఏడాది ప్రారంభంలో కానీ బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇలాంటి అంతర్గత సంక్షోభ పరిస్థితుల్లో బంగ్లా దేశ్‌లో ఎన్నికలు జరుగుతాయని కూడా ఊహిం చలేం. ఆర్మీ జనరల్ వకార్ ఉజ్‌జమాన్ చేసిన వ్యాఖ్యలు గమనిస్తుంటే సమీప భవిష్యత్తులో బంగ్లాదేశ్ పరిరక్షణకోసం పేరిట సైనిక తిరుగు బాటు తప్పదన్న సంకేతాలు బలంగా వెలువడు తున్నాయి. ఈలోపు రాజకీయ పార్టీలు ఏక తాటిపైకి రాకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థ అనేది ఇక ఆదేశంలో మనం ఎప్పటికీ చూడలేం అన్నది నగ్నసత్యం. ●

# జాబ్ క్యాలెండరు జాడ ఏదీ?

**శ్రవణ్ కుమార్**

మన దేశంలో మిగితా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, తెలంగాణ ఒక భావోద్వేగ రాష్ట్రం. కదిలిస్తే ఇక్కడ అమర వీరుల తల్లుల కన్నీళ్లు కన్పిస్తాయి. నీళ్లు, నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువువస్తదని, గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్కచేయకుండా, ప్రాణాలని పనంగా పెడితే ఆ త్యాగల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి. అది వారి హక్కు కూడా. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, ఆసంతృప్తినీ, ఆందోనళనీ, తీవ్రతని, భయాన్ని, దయనియా స్థితిని అర్థంచేసుకోవాలి. ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీనీ వెంటనే అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి, యుద్ధ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీ చేయాలనీ నిరుద్యోగులంతా ప్రజాప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగులదే కీరోల్‌అని ప్రభుత్వం ఏర్పాటు తర్వాతకూడా ప్రభుత్వంగుర్తించడం నిజంగా గొప్ప విషయం. ఇది నిరుద్యోగుల యొక్క గౌరవాన్ని పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే మాది నిరుద్యోగుల ప్రభుత్వం అని, మా ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన 2లక్షలఉద్యోగాలు, జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగ జాబ్ క్యాలెండరు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. బీజీపిఎస్సీ చైర్మన్ పదవీకాలం పూర్తి కాకముందే కొత్త చైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీనుండి గ్రామీణ పేద విద్యార్థులకి విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటుచేస్తాం అని గొప్పగా ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లనీ ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేతఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందిస్తాం అని,25,000 టీచర్ ఉద్యోగాలతో మెగా డిఎస్సీ,4000 రూపాయల నిరుద్యోగభృతి, పరీక్ష ఫీజులు వసూలు చేయమని, లైబ్రరీలని అభివృద్ధి చేస్తాం అని, పరీక్ష పరీక్షకి సమయం అంటూ అనేక హామీలని స్వయంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం నిరుద్యోగులకి హామీ ఇచ్చింది.ఇగ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొలువులపండగే అనుకున్నాం కానీ కొలువులు ఇవ్వకుండా కాంగ్రెస్‌ప్రభుత్వం నిరుద్యోగులని నిలువు,మోసం చేస్తున్నదని నిరుద్యోగులంతా తీవ్ర అగ్రహంతో ఉన్నారు. సంవత్సరం తిరిగేలోపే ఇచ్చిన హామీలని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగులని నమ్మించి మోసం చేసిందని నిరుద్యోగులంతా తీవ్రనిరాశ, నిస్పృహాలో ఉన్నారు. కొలువుల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై కోటిఆశలు నిరుద్యోగులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయింది. సంవత్సరం తిరిగేలోగా 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తాం అని కాంగ్రెస్ పెద్దలు గొప్పగా చెప్పారు. కానీ నేటికీ ఇచ్చింది కొంచెం ఆటుఇటుగా 12వేల ఉద్యోగాలు మాత్రమే అంటే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మొత్తం ఉద్యోగాలలో ఇది కేవలం 5 శాతం మాత్రమే ఇంకా 95శాతంఉద్యోగాలు భర్తీ ఎప్పుడు? ఉద్యోగాలు ఇచ్చింది కొంత కానీ కాంగ్రెస్ చెప్పుకునేది మాత్రం కొండంతే. కాంగ్రెస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు దేవుడెరుగు, 12వేల ఉద్యోగాలు ఇచ్చి 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పుకోవడం సమంజసం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా 1.9లక్షల ఉద్యోగాలనీ ఎప్పుడు నింపుతుంది. ఎక్కడ ఆచిత్తశుద్ధి, కనీసం ఆ వైపు అడుగులు పడటం లేదు. మేడిపండు కథల 2లక్షల ఉద్యోగాల భర్తీ మారింది.మా ఉద్యోగాలు మాకు దక్కుతాయన్న



నమ్మకం రోజురోజుకి సన్నగిల్లుతున్నది. ఇచ్చిందిలేదు. జాబ్ క్యాలెండరు అమలు లేదు అయినా కాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా జబ్ క్యాలెండరు కృతజ్ఞత సభలు ఎందుకు పెడుతున్నారో అర్థం కావడంలేదు. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదు, చదువుకున్న వారిని కూడా సునాయసంగా మోసం చేస్తాం అంటే ఎలా?ఉద్యోగాల ఊసేలేదు, ఉద్యోగాలు నింపడంలో ఎక్కడ మీ కార్యాచరణ? స్వయానా కాంగ్రెస్ అగ్రనాయకుడైనా రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి నిరుద్యోగుల బాధలని కళ్లారా చూసి చలించిపోయి రాహుల్‌గాంధీ ఇది నా గ్యారంటీఅని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఎక్కడ? 2లక్షల ఉద్యోగాల భర్తీ ఎక్కడ? కనీసం పదవిలో ఉన్నప్పుడైనా ప్రభుత్వ పెద్దలు హుందగా, గౌరవంగా మాట్లాడుతారని, ఇచ్చిన మాటకి కట్టుబడతారని అనుకున్నారు. కానీ రాజకీయాలనీ రోజురోజుకి దిగజార్చుతున్నారు. ప్రతిపక్షంలో ఉంటే ఎదో మంచోడిలా నటిస్తున్నారు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్ళ అసలు రంగు కన్పిస్తున్నది. ముఖ్యమంత్రి పదే పదే చెప్తున్నా 55,000 ఉద్యోగాల రికార్డు గురించి పరీక్ష రాసిన నిరుద్యోగులకి, పరీక్ష పెట్టిన ప్రభుత్వానికి తెలుసు కానీ సామాన్య ప్రజలకి తెలియదు. ఇదే వాళ్లబలం, పడిపడి రికార్డు స్థాయిలో ఉద్యోగాలని భర్తీ చేస్తున్నాం అని చెప్తూ ఇటు ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ, అటు జాబ్ క్యాలెండరు, 2లక్షల ఉద్యోగాలని తొక్కిపెడుతున్నారు. చివరికి అప్పులంటూ, వర్గీకరణ అంటూ కాలయాపన కావాలనే చేస్తున్నారని నిరుద్యోగులంతా ప్రభుత్వంపైమండిపడుతున్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ఎస్సీ వర్గీకరణ అడ్డంకికాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీవర్గీకరణ అమలు చేస్తాం అంటూనే జాబ్‌క్యాలెండరుని ఇటీవల విడుదలచేసింది. జాబ్ క్యాలెండరు అమలులో, ఉద్యోగాల భర్తీ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో రానిఅడ్డంకి తెలంగాణలో ఎందుకువస్తున్నదని ప్రభుత్వాన్ని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగులంటే ఎందుకు ప్రభుత్వాలకి అంతనిర్లక్ష్యం? నిరుద్యోగులంటే అంత చిన్నచూపా. అవమానకరంగా అప్పులతో నిరుద్యోగుల జీవితాలని తీసిపడేయడం ఇది ఏ విధంగా ప్రజా ప్రభుత్వ గౌరవాన్నిపెంచుతుంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలని, జాబ్ క్యాలెండరు ద్వారా భర్తీ చేస్తుందని అనుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు 10యేండ్లు అధికారంలో లేదు, రాజకీయ నిరుద్యోగులుగా ఉన్నారు. తప్పకుండా వారికి నిరుద్యోగుల బాధలు తెలుసు కాబట్టి ఉద్యోగాల భర్తీనే ప్రధాన ఎజెండాగా ప్రజా ప్రభుత్వం శరవేగంగా కొలువుల భర్తీ చేయాలనీ నిరుద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అంతేకాని అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడివేయడం నిజంగా బాధాకరం. ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే, అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు పోరాడారు కదా, కొట్టాడారు కదా? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీచేసి ఆగమైన జీవితాలకి భరోసా ఇవ్వాలని నిరుద్యోగులుప్రార్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు పెంపు చేస్తున్నట్టు, ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఉద్యోగుల వయస వయస్సు పెంపు ప్రతిపాదనలని సిద్ధం చేయాలనీ స్వయంగా ముఖ్యమంత్రి ఆదేశించడనే వస్తున్న వార్తలతో నిరుద్యోగులలో తీవ్ర నిరాశనెలకొన్నది.కేవలం ఆర్థిక ఇబ్బందులు అనే కారణంతో ప్రభుత్వం రిటైర్ అయ్యే ఉద్యోగుల అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం ఇలా ప్రభుత్వమే నిరుద్యోగుల ఉద్యోగ కలలని సమాధి చేస్తదని ఊహించలేదు.ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, ఖాళీ అయ్యేముందు రోజువరకే ఆ ఉద్యోగం భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఉంటాయి కాబట్టి ప్రభుత్వం ప్రయివేట్ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి. తెలంగా బిడ్డలకి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు ప్రభుత్వం రాయితీలని, ప్రోత్సహాకాలని అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే. నియామకాల కోసంకాబట్టి, ప్రయివేటు ఉద్యోగాలలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకి దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. పరిశ్రమలకి కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి పరిశ్రమలకి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలని ప్రభుత్వమే అందివ్వాలి. ప్రతిమండలంలో నైపుణ్య శిక్షణకేంద్రాలని ఏర్పాటుచేయాలి. పరిశ్రమలు కోరుకుంటున్న పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్యావ్యవస్థని సమూలంగా మార్చాలి. ●

# భారత్ ధనికదేశంగా మారాలంటే..

## ఏడు సూత్రాలు ప్రతిపాదించిన ప్రపంచ బ్యాంకు



**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్ అత్యంతధనిక దేశంగా మారాలంటే ఆదేశ ఆర్థికవ్యవస్థ వేగంగా వృద్ధి పథంలోకి రావాల్సి ఉందని ప్రపంచ బ్యాంకు విశ్లేషించింది. ఆబ్యాంకు నివేదిక ప్రకారం 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా మారాలంటే భారత్ ప్రతి ఏడాది సగటున 7.8శాతం వృద్ధిని సాధించాలి. ప్రస్తుతం ఇండియాలో తలసరి స్థూల జాతీయఆదాయం 2.22 లక్షలుగా ఉంది. ఈ స్థాయినుంచి తలసరి స్థూల జాతీయ ఆదాయం 17.48 లక్షలు అంటే ఎనిమిదిరెట్లు పెరిగితేనే 2047 నాటికి భారతదేశం అధిక ఆదాయ దేశంగా మారుతుందని అందుకోసం కొన్ని కీలక సూత్రాలు ఆచరించాలని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. దేశంలోకి కొత్తపెట్టుబడులు పెరగాలని, పరిశ్రమలు మరిన్ని నెలకొల్పాలని సూచించింది. ఉద్యోగావకాశాలు ఎక్కువ సృష్టించగలగాలని మరీ ముఖ్యంగా మౌలికవసతులను బలోపేతం చేయాలన్నారు. రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు డిజిటల్‌కనెక్టివిటీ మెరుగుపరచడం వల్ల వ్యాపార వాతావరణం మెరుగవుతుంది. దీనితోపాటు విద్యా వ్యవస్థను ఆధునీకరించాలని సాంకేతిక నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించింది. పరిశోధన అభివృద్ధి రంగంలో పెట్టుబడులు పెరగాల్సి ఉందన్నారు. ప్రపంచం లోనే అత్యధిక జనాభా కలిగిన దేశం అయిన భారతదేశం 2032 నాటికి ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. దేశంలో ఉన్న యువతశక్తిని సద్వి నియోగం చేసుకుని కొత్త ఉద్యోగావకాశాలను సృష్టించాలని కార్మిక నిబంధనలను సరళీకరించి మరింతమంది ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పాదకతను పెంచేందుకు తయారీ రంగంబలోపేతం కావాలనిమేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లాంటి కార్యక్రమాలు మరింతప్రోత్సహించాలని విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు వ్యాపార నిబంధనలు సరళీకరించాలని సూచించారు. ఇక భారత వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలని, కొత్త సాంకేతికతలను అందుబాటులోకి తీసుకురావాలని కర్షకులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా వ్యవస్థనను మార్చాలని పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని క్లీన్‌ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలన్నారు. ఈమార్గంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందితే 2047నాటికి ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక శక్తిగా మారే అవకాశంఉందన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రజల భాగస్వామ్యం పరిశ్రమల సహ కారం ఉంటే భారత దేశాన్ని ధనికదేశంగా మార్చ డం అసాధ్యం కాదని ప్రపంచబ్యాంకు విశ్లేషించింది.



# క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదు

## ట్రంప్‌తో జరిగిన వాగ్వాదంపై జెలెన్‌స్కీ

**కీవ్, మార్చి 1:** అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల భేటీ నేపథ్యంలో ఇద్దరునేతల మధ్య మాటల యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. ఈ భేటీ తర్వాత జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్‌నకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఘటనపై మాట్లాడారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఘటనపై ట్రంప్‌నకు క్షమాపణ చెప్పే ఉద్దేశం ఉందా అని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి జెలెన్‌స్కీ బదులిస్తూ 'అలాంటిలేదీ లేదు. నేను అధ్యక్షుడిని, అమెరికన్ ప్రజలను గౌరవిస్తాను. నేను ఏదో తప్పు చేశానని అనుకోవడం లేదు' అని అన్నారు. ఇది చాలా కఠినమైన పరిస్థితి అని, ఇందులో స్నేహం ఎక్కడ ఉందంటూ అమెరికాను ఉద్దేశించి అన్నారు. ఖనిజాల ఒప్పందం ఒక భద్రతా హామీ మాత్రమేనని స్పష్టం చేశారు. ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌ల మధ్య సంబంధంపైనా జెలెన్‌స్కీ స్పందించారు. ట్రంప్ తటస్థంగా ఉండాలని, తమవైపే ఉండాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఓవెల్ ఆఫీసులోని ఘర్షణ ఇరుపక్షాలకు మంచిది కాదన్నారు. రష్యాపై ఉన్న అభిప్రాయాన్ని తాను మార్చుకోలేనని స్పష్టం చేశారు.

రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంతో పాటు కీవ్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకం వంటి కీలక అంశాలపై మాట్లాడేందుకు ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఒత్తిడి చేశారు. ట్రంప్, ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్‌లకు ఇది ఆగ్రహం తెప్పించింది. దీంతో ఇన్నాళ్లుగా సాయపడుతూ వస్తున్న దేశంతో మాట్లాడే పద్ధతి ఇది కాదని,ఇది అవమానకరంగా ఉందని ట్రంప్ ఖండించారు. ఇలాగైతే లాభం లేదని తేల్చి చెప్పేశారు. డిమాండ్ చేసే పరిస్థితుల్లో ఉక్రెయిన్ లేదంటూ మండిపడ్డారు. దీనికి జెలెన్‌స్కీ కూడా అంతే స్థాయిలో బదులిచ్చారు. తమ దేశంలో తాము ఉంటున్నామని, ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలోనే ఇరువురు నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో జెలెన్‌స్కీ అమెరికాతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే అక్కడి నుంచి వెనుదిరిగారు.

# యుఎస్ ఎయిడ్ నిలిపివేతతో ట్రాన్స్‌జెండర్ల క్లినిక్‌లు మూత

## దాదాపు 5వేల మందికి అందని వైద్యసేవలు



**న్యూఢిల్లీ, మార్చి 1:** అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించే యూఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్‌పై పడిందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. యూఎస్ ఎయిడ్ నుంచి భారత్‌కు అందుతున్న సాయం నిలిచిపోవడంతో దేశంలో ట్రాన్స్‌జెండర్లకోసం ఏర్పాటు చేసిన మూడు క్లినిక్‌లు మూతపడినట్లుగా వార్తలు వస్తున్నాయి. దీనివల్ల దాదాపు 5 వేల మందికి వైద్యసేవలు అందడం లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. భారత్‌లోని హైదరాబాద్, కళ్యాణ్, పుణె ప్రాంతాల్లో ఈ క్లినిక్‌లు ఏర్పాటు చేశారని నివేదికలు పేర్కొంటున్నాయి. 2021లో హైదరాబాద్‌లో మొదట ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు సమాచారం. ఈ క్లినిక్‌ల ద్వారా ట్రాన్స్‌జెండర్లకు హార్మోన్ థెరపీపై అవగాహన, మందులు, మానసిక ఆరోగ్యంతో పాటు హెచ్ఐవి, ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధులపై కౌన్సిలింగ్, సాధారణ వైద్య సంరక్షణ, న్యాయసహాయంతో సహా పలు సేవలను అందించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ సేవలు అందించడానికి ప్రతిఒక్కరికీ ఏడాదికి రూ.30 లక్షల వరకు అవుతుందని తెలిపాయి. ప్రస్తుతం యూఎస్ ఎయిడ్ నిధులు అందకపోవడంతో ఈ సేవలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. భారత్‌లోని మూడు ట్రాన్స్‌జెండర్ల క్లినిక్‌లు మూసివేస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రపంచకుబేరుడు ఎలాన్‌మస్క్, రిపబ్లికన్ సెనెటర్ జాన్ కెన్నడీ స్పందిస్తూ అమెరికా ప్రజలు చెల్లిస్తున్న పన్నుల వల్ల ఏ దేశాలు బాగుపడుతున్నాయో, ఎవరికి నిదులు వెళుతున్నాయో ఇప్పటికైనా అర్థం అయిందా అంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. యూఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని మస్క్ ఆరోపించడంతో ఆయన సూచనల మేరకు తొలుత కొంతకాలం పాటు యుఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అనంతరం ఆ సంస్థలోని వేల మంది ఉద్యోగులను తొలగించి దానిని మూసివేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇన్నాళ్లు యూఎస్ ఎయిడ్‌పై ఆధారపడిన దేశాలపై తీవ్ర ప్రభావం పడింది.



# పాస్‌పోర్టుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి

## నిబంధనలు సవరించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 1:** పాస్‌పోర్టు పొందగోరే అభ్యర్థులకు ప్రభుత్వం కొత్తనిబంధనలు విడుదల చేసింది. ఈ క్రమంలోనే విదేశాంగశాఖ గెజిట్‌నోటిఫికేషన్ కూడా జారీచేసింది. 1980నాటి పాస్‌పోర్టు నిబంధనల్లో సవరణ తెచ్చింది. పాస్‌పోర్టు దరఖాస్తుచేసుకున్న సమయంలో జనన ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని కొత్త నిబంధనల్లో పేర్కొన్నారు. సవరించిన నిబంధనల ప్రకారం 2023 అక్టోబరు ఒకటవ తేదీకంటే ముందు జన్మించిన అభ్యర్థులు బర్త్ సర్టిఫికేట్‌ను ప్రూఫ్‌గా ఇవ్వాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీల్లో ఇచ్చే బర్త్ సర్టిఫికేట్లు లేదా మెట్రిక్యులేషన్, స్కూలు సర్టిఫికేట్లు, లేదా పాన్‌కార్డు, పిపిఒ, ఎల్ఐసి బీమా పాలసీ పత్రాల్లో ఏదో ఒకటి ఇవ్వాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. ఇక 2023 అక్టోబరు ఒకటవ తేదీ తర్వాత జన్మించిన వారు మాత్రం రిజిస్ట్రారు ఆఫ్ బర్త్ అండ్ డెత్స్ లేదా మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఇతర అధికారులు ఇచ్చే జనన ధృవీకరణ పత్రాలు సరిపోతాయని ఆ నోటిఫికేషన్‌లో కేంద్రం వెల్లడించింది.

# జెలెన్‌స్కీ శాంతిని కాంక్షించే వ్యక్తి కాదు

## యుఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 1:** ఖనిజాల తవ్వకం ఒప్పందంపై చర్చల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య అత్యవసరంగా కాల్పుల విరమణ ఒప్పందం జరగాలని తాను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. శాంతి చర్చలకు జెలెన్‌స్కీ తిరిగి వచ్చినప్పటికీ.. అందుకు తాను సిద్ధంగా లేనని తెలిపారు. ఈ భేటీలో ఘర్షణ తర్వాత విలేకరులతో ట్రంప్ మాట్లాడారు. 'మేము ఈ రోజు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యాం. ఈ సమావేశంలో ఆయన కొంచెం అతి చేసినట్లు నాకు అనిపించింది. మేము శాంతి కోసం చూస్తున్నాం. కానీ, ఆయన దాన్ని కోరుకుంటున్నట్లుగా నాకు అనిపించడం లేదు. మరో పదేళ్లు యుద్ధానికి వెళ్లి ఆటలాడాలని మేము అనుకోవడం లేదు. శాంతి నెలకొల్పాలని నేను చూస్తుంటే ఆయన మరొకదాన్ని ఆశిస్తున్నారు. మాకు తక్షణమే శాంతి కావాలి. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇదే కోరుకుంటున్నారు. ఈ యుద్ధాన్ని ముగించాలనుకుంటున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీతో శాంతిచర్చలు కొనసాగిస్తారా అని ఓ విలేకరి ప్రశ్నించారు. ఆయన అందుకు రావాలనుకుంటున్నారు. కానీ తాను అందుకు సిద్ధంగా లేనని ట్రంప్ బదులిచ్చారు. జెలెన్‌స్కీ శాంతి కోరుకోవడం లేదు, ఆయన అలాంటి వ్యక్తే కాదంటూ విమర్శించారు.

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదర్చడానికి బదులుగా కీవ్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందంపై చర్చించేందుకు ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు ఇది ట్రంప్‌నకు ఆగ్రహం తెప్పించింది. దీనిపై ఇరువుని నేతల మధ్య వాగ్వాదం జరిగింది.

# ఉత్తరాఖండ్ మంచు చరియల్లో

# మరో నలుగురు మృతి, ఇంకా ఆచూకీ తెలియని మరో ఐదుగురు



**డెహ్రాడూన్, మార్చి 1:** ఉత్తరాఖండ్ మంచు చరియల్లో మరోనలుగురు తీవ్ర గాయాలతో చనిపోయారు. మరో ఐదుగురి ఆచూకీ ఇప్పటికీ వెలుగులోకి రాలేదు. రక్షణ, సహాయ కార్యకలాపాలు మాత్రం కొనసాగుతున్నాయి. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చరియలు విరిగిపడిన మానా ప్రాంతంలో ఒక ప్రత్యేక స్థావరాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతంచైనా సరిహద్దుకు సమీపంలో ఉంది. మొత్తం 55 మంది బిఆర్ఓ కార్మికులు ఈ మంచుచరియల్లో కూరుకుని పోయారు. వారిలో 50 మందిని రక్షించామని అధికారులు చెపుతున్నారు. అయితే వీరంతా కూడా కొంత ఆందోళనకర స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. మిస్ అయిన వారికోసం కృషిచేస్తున్నామని గాలింపు జరుగుతున్నట్లు లెఫ్టినెంట్ కల్నల్ మనీష్ శ్రీవాస్తవ చెప్పారు.

ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన సహాయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. ఈప్రాంతంలో నిరంతరం మంచుకురుస్తుండటం వల్ల సహాయ కార్యకలాపాలకు కొంత ఆటంకం కలుగుతున్న దన్నారు. భారీ ఎత్తున మంచుకురుస్తున్నందున శుక్రవారం రాత్రినుంచి గాలింపుచర్యలు నిలిపి వేసారు. ఛమోలి జిల్లా ఉపద్రవ నివారణ కమిటీ అధికారి శనివారం ఉదయంనుంచి సహాయక చర్యలు పునరుద్ధరించామనానరు. ఆర్మీ సిబ్బంది కూడా సహకరిస్తున్నట్లు చెప్పారు. ఆర్మీ పిఆర్ఒ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఏడుగురు అధికారులు, 17 మంది జూనియర్ కమాండింగ్ అధికారులు, 150 మంది సిబ్బంది భారత్ ఆర్మీనుంచి మనా గ్రామంలో మోహరించామని వారంతా ఈ పనుల్లో నిమగ్నం అయ్యారాన్నరు. ఇండో భూటాన్ బ్రిగేడ్ అత్యధిక మంచుకురిసే ప్రాంతాల్లోనే పనులు నిరాఘాటంగా చేస్తుందని ఆదిశగా వారికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. రాడార్లు, యుఎవిలు క్వాడ్‌కాప్టర్లు, మంచు చరియల నుంచి రక్షణసూచించే జాగిలాలు, ఇతర అన్ని వనరు లను ఈ ప్రాంతంలో దించినట్లు ఆయన తెలిపారు. వెలికితీసిన వారిని హెలికాప్టర్ల ద్వారా ఆసు పత్రులకు తరలిస్తున్నట్లు చెప్పారు.

# ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ట్రక్కును ఢీకొన్న బస్సు 4గురు మృతి, 19 మందికి గాయాలు

**ఆగ్రా, మార్చి 1:** వారణాసి జైపూర్ బస్సు ఒక స్టేషనరీ ట్రక్కును ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. మరో 19 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం ఉదయం ఈ ఘోరప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బస్సు ట్రక్కుపైకి దూసుకువచ్చిందని తేలింది.



ఉదయం 5.30 గంటలప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఫతేబాద్ ఎసిపి అమర్ దీప్ లాల్ మాట్లాడుతూ మృతదేహాలను పోస్టుమార్టంకోసం పంపించామని, మృతుల్లో ఒకరిని ఇంకా గుర్తించాల్సి ఉందని గాయపడిన అందరినీ కూడా అంబులెన్స్‌ల్లో ఆసుపత్రులకు తరలించినట్లు చెప్పారు. మృతుల్లో ముగ్గురు 68 ఏళ్ల గోవింద్ రాజస్థాన్‌కు చెందినవాడు. రాజస్థాన్‌నుంచే 45 ఏళ్ల రమేష్, ఆగ్రా వాసి 40 ఏళ్ల దీపక్ వర్మలుగా పోలీసులు గుర్తించారు. తీవ్ర గాయాలపాలయిన వారిని ఒకప్రైవేటు ఆసు పత్రికి తరలించారు. మిగిలిన వారందరినీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు ఫతేబాద్ ఎసిపి తెలిపారు.

# బీహార్‌లో పాతబడిన ఎన్డీయే ప్రభుత్వాన్ని మార్చాలి..

## ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ మండిపాటు!



**పాట్నా, మార్చి 1:** బీహార్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మండిపడ్డారు. సిఎం నితీష్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం పాత వాహనం మాదిరిగా ప్రజలకు భారంగా మారిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో 15 ఏళ్ల వాహనాల మాదిరిగా ఆ ప్రభుత్వాన్ని నిషేధించాలని అన్నారు. 'బీహార్‌లో సిఎం నితీశ్‌కుమార్ నేతృత్వంలోని 20 ఏళ్ల ఎన్డీయే ప్రభుత్వం ఇప్పుడు పాతగా, పాడైన వాహనంగా మారింది. బీహార్ అంతగా 15 ఏళ్ల కంటే ఎక్కువ కాలం నాటి వాహనాలపై నిషేధం ఉంది. ఎందుకంటే అవి ఎక్కువ పొగను విడుదల చేస్తాయి. కాలుష్యాన్ని పెంచుతాయి. ప్రజలకు హానికరం. అందుకే 20 ఏళ్ల దుర్భరమైన ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేయడానికి ఎందుకు అనుమతించాలి? ఈ ప్రభుత్వం బీహార్ ప్రజలకు భారంగా మారింది. దీనిని మార్చాలి తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. కాగా, గత 20 ఏళ్లుగా నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం, అవినీతి, నేరాలు, వలసలు వంటి ప్రాణాంతక కాలుష్యాన్ని వ్యాప్తి చేసిందని, తేజస్వియాదవ్ మండిపడ్డారు. నితీశ్, బిజెపి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించడం వలన 20 ఏళ్లలో రెండు తరాల జీవితాలు నాశనం అయ్యాయని విమర్శించారు.

ఈ శిథిలమైన, అనారోగ్యకరమైన, నమ్మదగని ప్రభుత్వాన్ని తొలగించి, కొత్త ఆలోచన, కొత్త దృక్పథం, కొత్త ఉత్సాహం, కొత్త దిశను తీసుకురావాలని బీహార్ యువత నిశ్చయించుకున్నారు. ఇది విశ్వసనీయమైనది. ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధిని అందించడానికి అంకితభావంతో ఉంటుంది అని ఆ పోస్ట్‌లో ప్రస్తావించారు.

# జీఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలో వస్తుసేవలపన్ను అంటే జీఎస్టీ వసూళ్లుమరోసారి రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో జీఎస్టీ మొత్తంగా రూ.1.84 లక్షలకోట్లు వసూలు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లలో 9.1శాతం వృద్ధిని నమోదుచేసింది. జీఎస్టీ రాబడుల్లో దేశీయ రెవెన్యూ పరంగా 10.2శాతం పెరిగి 1.42 లక్షలకోట్లరూపాయలకు చేరాయి. దిగుమతులద్వారా వచ్చే రాబడుల్లో 5.4శాతం వృద్ధి నమోదయింది. రూ.41,702 కోట్లు వసూలయ్యాయి. ఫిబ్రవరి నెలకు వసూలైన మొత్తం వసూళ్లలోసెంట్రల్ జీఎస్టీనుంచి రూ.35,204 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ నుంచి రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీనుంచి రూ.90,870 కోట్లు వసూలయినట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. ఇవికాకుండా సుంకాలరూపంలో రూ.13,868 కోట్లు వచ్చాయి. ఈ ఏడాదిజనవరిలో అత్యధికంగా రూ.1.96 లక్షలకోట్లు జీఎస్టీ వసూళ్ల నమోదయిన సంగతి తెలిసిందే. గత ఏడాది ఫిబ్రవరిలో స్థూల జీఎస్టీ1.68 లక్షలకోట్ల రూపాయలు వసూలు కాగా నికర వసూల్లు 1.50 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు కేంద్ర పరోక్ష పన్నులబోర్డు ప్రకటించింది.

# కెమికల్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం



**భోపాల్, మార్చి 1:** కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు ఎంతో భయాందోళనలు వ్యక్తం చేసారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈసంఘటన జరిగింది. శనివారం గోవింద్‌పూర్‌లోని పెయింట్ తయారీ కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జెకెరోడ్డులోని టాటా మహీంద్రషోరూమ్ వెనుక ఉన్న ఈ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగాయి. 20 అడుగుల ఎత్తువరకూ మంటలు ఎగిసిపడ్డాయి. పొగలు దట్టంగా వ్యాపించాయి. ఈ మంటలు పొగలు చాలాదూరంనుంచి కనిపించాయి. దీనితో స్థానికులు భయాందోలన చెందారు. సమీపంలోని షాపులను వ్యాపారులు మూసివేసారు. కాగా పలుప్రాంతాలనుంచి అగ్నిమాపక వాహనాలు అక్కడకు చేరుకున్నాయి. మంటలను ఆర్పేందుకు ఫైర్‌సిబ్బందిప్రయత్నించారు. జనం పెద్దసంఖ్యలో అక్కడగుమిగూడారు. దీనితో పోలీసులు పరిస్థితిని అదుపుచేసారు.మరోవైపు ఈ అగ్నిప్రమాదానికి సంబంధించిన విడియోలు నెట్టింటవైరల్‌కావడంతో స్థానికులు ఇరుగు పొరుగున ఉన్నవారు తీవ్రంగాభీతిల్లారు. కొం దరయితే ఇళ్లు ఖాళీచేసి బయటికి పరుగులు తీసారు.

# మణిపూర్ పరిస్థితులపై సమీక్షించిన అమిత్ షా



**న్యూఢిల్లీ, మార్చి 1:** గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8 నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఢిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపూర్ గవర్నర్ అజయ్‌కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితుపలై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపుగా రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సిఎం బీరేన్‌సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్‌కుమార్ విజప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

# 15 యేళ్లు పైబడిన వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం బంద్



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశ రాజధానిలో కాలుష్య నివారణకు ఢిల్లీ బిజెపి సర్కారు కీలక నిర్ణయాలు తీసుకుంది. 15 సంవత్సరాలు పైబడిన వాహనాలకు మార్చి 31వ తేదీ తర్వాత పెట్రోల్ బంకుల్లో ఇంధనం పోయడం నిలిపివేయాలని నిర్ణయించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా అధికారులతో పర్యావరణ శాఖ మంత్రి మంజిందార్ సింగ్ సిర్సా శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వాహన కాలుష్య నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్లు మీడియాతో మాట్లాడుతూ సిర్సా చెప్పారు. పాత వాహనాలపై ఆంక్షలు, తప్పనిసరి యాంటీ స్మోగ్ చర్యలు, దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడంపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు 'పెట్రోల్ పంపుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. వాటి సాయంతో 15 యేళ్లు పైబడిన వాహనాలను గుర్తిస్తాం. వాటికి ఇంధనం సరఫరా ఆపేస్తాం' అని మంత్ర తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పెట్రోలియం శాఖకు కూడా తెలియజేశామని చెప్పారు. ఇంధనం సరఫరా ఆంక్షలతోపాటు, ఢిల్లీలోని బహుళ అంతస్తుల భవనాలు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు తప్పనిసరిగా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్ల డించారు. ఈ యేడాది డిసెంబరు కల్లా సుమారు 90 శాతం సిఎన్‌జి బస్సులను దశలవారీగా ఉపసంహరించుకుని ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఢిల్లీలో కొన్ని పెద్ద హోటళ్లు, పెద్ద ఆఫీస్ కాంప్లెక్‌లు, ఢిల్లీ విమానాశ్రయం, పెద్ద నిర్మాణ స్థలాలు ఉన్నాయని, వాటన్నింటినీ వెంటనే యాంటీ స్మోగ్ గన్స్‌ను ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరి చేయనున్నట్లు మంత్రి చెప్పారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లకు కూడా ఇది వర్తింప జేస్తామని తెలిపారు.

# రాష్ట్రంలో పెద్దఎత్తున ఆయిల్‌పామ్ సాగు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత, వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపడుతున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో గత ఏడాది టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ.13,135 ఉండగా ఈ నెల అది రూ.20,871 పెరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి లాభ సాటిగా చేయటమే లక్ష్యమని తెలిపారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుందన్నారు. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్‌పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో టెక్నాలజీ, కొత్త యంత్రాలు కారణంతో నూనె రికవరీ శాతం టన్నుకు 19.02 నుండి 19.42 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.39 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. వచ్చే సంవత్సరంలో మరో లక్ష ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపడతామని చెప్పారు. ఆయిల్ పామ్ ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ.50,918 రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇస్తున్నామని

# 113 గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

## ఆర్థిక శాఖ కార్యదర్శికి సిఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 1:** గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు సిఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆదేశించారు. రూ.5 లక్షల చొప్పున 113 గల్ఫ్ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు కోసం నిధులు విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణారావును సిఎం శనివారం ఆదేశించినట్లు తెలంగాణ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి తెలిపారు. శనివారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఖనిజాభివృద్ధి శాఖ సమీక్ష సందర్భంగా అనిల్ ఈరవత్రి గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా విషయాన్ని సిఎం దృష్టికి తీసికెళ్లారు. వెంటనే స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి నిధుల విడుదలకు ఆదేశాలిచ్చారు.

# యుపిఎస్‌పై నేడు యుద్ధభేరి

## ధర్నా చౌక్‌లో సిపిఎస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** దేశంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) ను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సిపిఎస్ ఎం ప్లాయీస్ యూనియన్ అధ్వర్యంలో యుద్ధబేరి పేరుతో ఇందిరాపార్క్ దగ్గరి ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించాలని సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానించిందని రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సిపిఎస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమా వేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు, శ్యాంసుందర్, కోటకొండ పవన్ పాల్గొని ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించాలని తీర్మానించినట్టు తెలిపారు. గత నెల 24న కేంద్రం యూనిఫైడ్ పెన్షన్స్ స్కీమ్(యుపిఎస్)ను ఆమోదిస్తూ గెజెట్‌ను విడుదల చేసిందని గుర్తు చేశారు. దానికనుగుణంగా అన్ని రాష్ట్రాలకు ఈ యుపిఎస్ విధానం అమలుకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ(పిఎఫ్‌ఆర్‌డిఏ) అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలకు తెరలేపిందన్నారు. యుపిఎస్ అమలుతో రాష్ట్రాల హక్కులు, స్వేఛ్ఛ పూర్తిగా హరించుకుని పోతుందని విమర్శించారు.

# మొదటిరోజు ఎప్‌సెట్‌కు 5,010 దరఖాస్తులు

## ఏప్రిల్ 4 వరకు గడువు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్‌నఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 దరఖాస్తుల ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైంది. మొదటి రోజు 5010 దరఖాస్తులు వచ్చినట్టు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మొదటిరోజు ఇంజనీరింగ్‌కి 3,116 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 1,891 దరఖాస్తులు వచ్చాయి. రెండింటికి మూడు దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఎప్ సెట్-2025 నోటిఫి కేషన్‌ను ఫిబ్రవరి 20న జారీ చేయగా.. దరఖాస్తులను శనివారం(మార్చి 1) నుంచి స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఏప్రిల్ 4 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదిల్లో నిర్వహించనుండగా.. ఇంజనీరింగ్ పరీక్ష లను మే 2 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహంచనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక సెషన్‌ను.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు మరో సెషన్ ను కొనసాగించనున్నట్టు ఎప్ సెట్ అధికారులు ప్రకటించారు.



బిసిసిఐ సంయుక్త కార్యదర్శి రోహన్ దేశాయితో, జగన్మోహన్‌రావు, దల్జీత్ సింగ్, సునీల్‌అగర్వాల్ తదితరులు

# టిపిఎల్‌కు బిసిసిఐ గ్రీన్‌సిగ్నల్!

## జూన్‌లో తెలంగాణ ప్రీమియర్ లీగ్ నిర్వహణకు సన్నాహకాలు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) నిర్వహణకు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. శనివారం ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో జరిగిన సంయుక్త కార్యదర్శి ఎన్నికలో గోవా క్రికెట్ అసోసియేషన్‌కి చెందిన రోహన్ దేశాయ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో హెచ్‌సీఏ ప్రతినిధిగా జగన్ మోహన్ రావు పాల్గొని రోహన్ అభ్యర్థిత్వాన్ని బలపర్చారు. ఈ ఎన్నికల అనంతరం బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవాజిత్ సైకియా, ట్రెజరర్ ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, సంయుక్త కార్యదర్శి రోహన్‌తో జగన్ మోహన్ రావు, హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. టీపీఎల్‌తో పాటు తెలంగాణలో ప్రఖ్యాతి గాంచిన మొయినుద్దౌలా గోల్డ్‌కప్‌ను తిరిగి ప్రారంభించేందుకు బీసీసీఐ సహకరించాలని జగన్‌మోహన్‌రావు కోరగా, బీసీసీఐ ఆ విజ్ఞప్తిని స్వాగతించింది. ఐపీఎల్ ముగిశాక జూన్‌లో టీపీఎల్ నిర్వహణకు బీసీసీఐ అనుమతి ఇచ్చిందని జగన్ మోహన్ రావు తెలిపారు. అలానే రాష్ట్రంలో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా బీసీసీఐ సహకరించాలని జగన్‌మోహన్‌రావు చేసిన విన్నపాన్ని బోర్డు కార్యవర్గసభ్యుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది.

# బ్లాక్ లిస్ట్‌లో సాగు భూములు

## అర్హత ఉన్నా అందని రైతు భరోసా

## సమస్య పరిష్కారానికి వ్యవసాయ శాఖ

## మూడెకరాలకు సాయంపై వీడని సస్పెన్స్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసాను అర్హులైన రైతులందరికీ అందించే పనిలో వ్యవసాయ శాఖ నిమగ్నమైంది. సాగుయోగ్యమైన భూములు సైతం బ్లాక్ లిస్టులోకి వెళ్లడంతో పలువురు అర్హులైన రైతులకు భరోసా నిధులు అందకుండా పోయాయి. ఒక సర్వే నెంబర్‌లో పదిహేను ఎకరాల భూమి ఉండగా, అందులో ఐదెకరాలు మాత్రమే సాగుకు యోగ్యం కాని భూమి ఉంది. అయితే, ఆ సర్వే నెంబర్‌లో మిగిలిన 10 ఎకరాలు కూడా బ్లాక్ లిస్టులోకి వెళ్లడం వల్ల ఆయా రైతులకు పెట్టుబడి సాయం జమకాలేదని తెలుస్తోంది. దీంతో ఈ సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. రెవెన్యూ అధికారుల సహాయంతో ఈ సమస్యను పరిష్కరించి అర్హులైన రైతుల ఖాతాల్లో డబ్బును జమ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో త్వరలోనే భరోసా సొమ్ము రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉంది. మరోవైపు మూడెకరాలు పైబడిన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు ఎప్పుడు పడుతాయన్న అంశంపైనా సస్పెన్షన్ కొనసాగుతుంది. వ్యవసాయ శాఖ ఎప్పటికప్పుడు రైతుల జాబితాను ఆన్ లైన్‌లో ఆర్థిక శాఖకు అప్‌డేట్ చేయాలి. అందుకు అనుగుణంగా ఆర్బీఐకి, అటు నుంచి రైతుల ఖాతాలకు పెట్టుబడి సాయం జమ అవుతుంది. అయితే, రైతుల వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసి బిల్లులు రిలీజ్ కోసం ఆర్థిక శాఖకు పంపినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ, ఇప్పటికీ మూడు విడతల్లో మూడు ఎకరాల వరకు 3 వేల కోట్ల రూపాయల వరకూ జమ చేసిన ఆర్థిక శాఖ మిగిలిన రైతు భరోసాను పక్కనపెట్టింది. కొన్ని సాంకేతిక సమస్యలు రావడం వల్లే ఈ ప్రాసెస్ ఆగిపోయినట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అంటున్నారు. ఈ నెలలో మూడెకరాలు పైబడిన అర్హులైన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అధికారులు వెల్లడిస్తున్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం ఎకరానికి ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున రెండు విడుతల్లో రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మూడు విడుతల్లో మూడెకరాల వరకు రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. తొలి విడతలో ఎకరా వరకు ఉన్న 17.03 లక్షల మంది రైతులకు చెందిన 9.29 లక్షల సాగు భూమికి 557.54 కోట్ల రూపాయలను జమ చేయగా, రెండో విడతలో 13.23 లక్షల మంది రైతులకు 18.19 లక్షల ఎకరాలకు 1,091.95 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసింది. మూడో విడతలో 21.12 లక్షల ఎకరాలకుగాను 1,269.32 కోట్ల రూపాయలను 10.13 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఇప్పటి వరకు మొత్తంగా మూడెకరాల లోపు రైతులకు 3 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసింది. అయితే, మూడెకరాల లోపు భూమి కలిగిఉన్న కొంతమంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ కాలేదు. దీంతో రైతు భరోసా డబ్బులు పడని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# ఎస్ఎల్‌బిసి సంఘటనపై బిఆర్ఎస్ మొసలికన్నీరు

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** ఎస్ ఎల్ బి సి ఘటన పై బిఆర్ ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శిం చారు గాంధీ భవన్‌లో విలేకరులతో శనివారం ప్రమాదం జరిగిన కొన్ని నిమిషాల్లోనే సిఎం స్పందించారని ఆయన గుర్తుచేశారు. ప్రాణానష్టం జరుగ కుండా అధికారులను, మంత్రులకు ఆదేశాలు ఇచ్చారని వివరించారు. ఇలాంటి సంఘటన జరుగడం బాధాకరం అని ఆవేదనచెందారు. బీఆర్ఎస్ శవ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు బుద్ధి చెప్పిన బీఆర్ఎస్ నాయకుల్లో ఇంకా మార్పు రాలేదు. నా నియోజకవర్గం లో(కొండగట్టు) అనుకోని బస్ ప్రమాదం జరిగితే కనీసం అప్పుడు సిఎం గా ఉన్న కేసీఆర్ స్పందించలేదు, మాట్లాడలేదు. ఇంకా అనేక సంఘటనలో కేసీఆర్ కనీసం స్పందించిన పరిస్థితి లేదు. ఎక్కువగా మాట్లాడితే ఎక్కువ మైలేజ్ వస్తుందని అనుకుంటే తప్పేఅని భాష్యం చెప్పారు.

# నీరా కేఫ్‌ను కల్లుగీత కార్పొరేషన్‌కు అప్పగించాల్సిందే

## ప్రభుత్వానికి గౌడ సంఘాల అల్టిమేటం



సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, స్వామిగౌడ్, పల్లె రవికుమార్ తదితరులు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిం చిన నీరా కేఫ్ గౌడ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అలాంటి నీరా కేఫ్‌ను ప్రైవేట్ వ్యక్తులకు కాకుండా కల్లుగీత కార్పొరేషన్‌కు అప్పగించాలని గౌడ సం ఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు శనివారం నెక్లెస్‌రోడ్‌లోని నీరాకేఫ్‌లో కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్‌తోపాటు వివిధ గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నీరా కేఫ్ గౌడుల ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఊరుకునేది లేదని, కల్లుగీత కార్పొరేషన్‌కు అప్పగిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హామీ మేరకు మహాధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని చెప్పారు. పూర్తి హక్కులతో కల్లుగీత కార్పొరేషన్‌కు అప్ప గించకపోతే యధావిధిగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ తమ హక్కుల సాధనకు రాజకీయాలకు అతీతంగా గౌడులు సంఘటితమై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో పలు తీర్మానాల చేశారు. వారం రోజులుగా నీరాకేఫ్ రక్షణ కోసం ఆందోళన చేస్తున్న కారణంగా ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసిందని అందుకే మహా ధర్నా కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవడం జరిగింద న్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్రంలో ఒక 'తెలంగాణ గౌడ మహాసభ'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు.

# డ్యాన్స్‌మాస్టర్ మోసం చేశాడని యువతి బలవన్మరణం

## సెల్ఫీ విడియో తీసుకొని ఉరేసుకున్న వైనం

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :** ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని ఐదు సంవత్స రాలుగా సహజీవనం చేస్తూ చివరికి మోసం చేశాడని, తన చావుకు డ్యాన్స్ మాస్టరే కారణమని సెల్ఫీ వీడియో తీసుకుని ఓ యువతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకు న్నసంఘటన ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్లు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరంలోని, బ్యాంక్ కాలనీకి చెందిన మంగళగిరి శ్రీనివాస్ రావుకు శ్రీ కళ్యాణి (కావ్య) (32) కూతురు ఉంది. కళ్యాణి ఖమ్మంలోని ఓ హోటల్ లో ప్రయివేట్ ఉద్యోగం చేస్తుంది. ఖమ్మంలోని రమణగుట్ట ప్రాంతానికి చెందిన వేల్పుల అభిలాష్ అనే యువకుడు హైదరాబాద్‌లో ఢీ షోలో డ్యాన్సర్‌గా పని చేస్తుంటాడు.

కొంతకాలంగా ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్లు గ్రామంలోని తన అమమ్మగారి ఇంట్లో ఉంటున్నాడు. కళ్యాణికి డ్యాన్స్ మాస్టర్ అభిలాషకు 5 సంవత్సరాల క్రితం ఖమ్మంలో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. వీరు ఐదు సంవత్సరాలుగా ప్రేమించు కుంటున్నారు. అయితే కొన్ని నెలలుగా డ్యాన్స్ మాస్టర్ అభిలాష్ కళ్యాణిని పట్టించుకోవడం లేదు.

శనివారం ఉదయం కళ్యాణితో మాట్లాడాలని పొన్నేకల్లు రావాలని ఫోన్ చేసి పిలిచాడు. వెంటనే కళ్యాణి పొన్నేకల్లులోని అభిలాష్ ఇంటికి చేరుకుంది. వారి మధ్య పెండ్లి వ్యవహారం రావడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో తనను కాదని వేరే యువతిని పెండ్లి చేసుకుంటున్నాడని, తనను ప్రేమించి పెండ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని, తను చనిపోతున్నానని తన చావుకు అభినే కారణమని కళ్యాణి సెల్ఫీవిడియో తీసి అభి ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకుంది.

ఇది గమనించిన అభి కుటుంబసభ్యులు తలుపులు పగులగొట్టి కళ్యాణిని ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే కళ్యాణి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కళ్యాణి తండ్రి శ్రీనివాస్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఇన్‌స్పెక్టర్ ముష్క రాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రం తలదించుకునేలా విమర్శలు చేయడమా?

## ఎమ్మెల్సీ కవితపై విప్ అడ్లూరి లక్ష్మణ్ విసుర్లు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంతో ఎమ్మెల్సీ కవిత తెలంగాణ సమాజం తల దించుకునేలా, రాష్ట్ర పరువు తీశారని ఆమె కూడా ఎస్ఎల్‌బిసి, ఇతర విషయాలలో విమర్శలు చేయడం విడ్డూరం అని విప్ అడ్లూరి లక్ష్మణ్ విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి దర్ఘటనపై మాజీ మంత్రులు ఎవరు మాట్లాడడం లేదు కానీ కేవలం కవిత, హరీశ్‌రావు, కేటీఆర్ ముగ్గురే మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయంలో కొండగట్టు ప్రమాదం, 10వ ప్యాకేజీలో జరిగిన ఘటన పై ఎప్పుడు వారు స్పందించలేదు అడ్లూరి గుర్తుచేసుకున్నారు. ఎస్ఎల్‌బిసి ఘటన పై ప్రభుత్వం చాలా ఫాస్ట్ గా స్పందించిందని ఆయన స్తోత్కర్షలు చెప్పుకొన్నారు. ఇలాంటి ఘటనల పై ప్రతిపక్షంలో ఉన్నవారు సలహాలు సూచనలు చేసి ఘటన స్థలానికి రావాల్సింది. కానీ సిఎం రేవంత్ రెడ్డిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆవేదన చెందారు.

గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కాళేశ్వరానికి వెళ్ళనివ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని నెమరేసుకొన్నారు. 10 ఏళ్లలో ఎస్సి, ఎస్టీ లు పెట్టుకున్న ఇండస్ట్రీస్ సబ్సిడీ డబ్బులు ఇవ్వలేదని అన్నారు. బీఆర్ఎస్ 2వేల కోట్ల సబ్సిడీ ఎమౌంట్ ఇవ్వలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ని అడ్రెస్స్ లేకుండా ప్రజలు చేస్తారని జోస్యం చెప్పారు. 14 నెలలుగా మేము ప్రజలతో ఉంటున్నామని ఆయన అన్నారు.. హరీష్ రావు, కేటీఆర్, కవిత ఇష్టం వచిన్నట్లు మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. మా నియోజకవర్గాలలో బిఆర్ఎస్ హయాంలో సాగు, తాగు నీరు ఇవ్వలేదని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనా పై మా 14నెలల పాలనా పై ఎలాంటి చర్చకు వచ్చిన మేము సిద్ధం అని ఆయన అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు ఎస్ ఎల్ బిసి వద్దకు రాలేదని ప్రశ్నించారు. దేశం లో తెలంగాణ కూడా ఉంది కదా అని ఆయన సందేహం వ్యక్తంచేశారు. కేంద్రంలో అధికారం లో ఉంది బీజేపీ యే కదా అనుమానం వ్యక్తీకరించారు. కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఎందుకు ఒక నోట్ కూడా విడుదల చేయలేదు అని నిలదీశారు. మేము మీకు అండగా ఉంటామని ఎందుకు మాట్లాడలేదు అని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బిసి ఘటన పై మా సిఎం గారు చాలా బాధలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఎస్ ఎల్ బిసి ఘటన బాధితులకు అండగా ఉంటుందని హామి ఇచ్చారు.

# గ్రూపు-2 పోస్టులను మూడు వేలకు పెంచండి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** గ్రూప్-2 పోస్టులను 783 నుంచి 3వేలకు పెంచాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. గ్రూప్-2 పోస్టులు పెద్ద మొత్తంలో ఖాళీలు ఉంటే సంబం ధిత శాఖ అధికారులు తప్పుడు లెక్కలు చేసి తక్కువ చూపిస్తున్నా రన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదని వీటిని వెంటనే మంజూరు చేయాలి. అలాగే గ్రూప్-2లో శాఖల ఆధారంగా 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తిస్థాయిలో లెక్కించి భర్తీ చేయాల న్నారు. రాష్ట్రంలో 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 25 డిఎస్‌పి ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయని వీటికి కొత్తపోస్టులు మంజూరు చేయలేదని, వెంటనే వీటికి పోస్టులు మంజూరు చేయాలన్నారు. అలాగే పదేళ్లుగా గ్రూప్-1 స్థాయి పోస్టులు, గ్రూప్-2 పోస్టుల్లో ఎంతమంది రిటైర్ అయ్యారు. ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు లెక్కించి భర్తీ చేయాలన్నారు. కొత్త యువతరాన్ని డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తేనే సమర్ధవంత మైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుందని కృష్ణయ్య ఆ లేఖలో పేర్కొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు, శుభాశీస్సులని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. నెలవంక దర్శ నంతో పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ప్రతీ ముస్లిం సోదరసోదరీమణులు ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని, పేదలకు జకాత్, ఫిత్రా పేరుతో దానధర్మాలు చేస్తారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ముస్లిం మైనార్టీల అభి వృద్ధికి ప్రజా ప్రభు త్వం కట్టుబడి ఉందని మంత్రి తెలియజేశారు. పవిత్ర మాసాన్ని ప్రశాం తంగా జరుపుకొని అల్లాకృపకు పాత్రులు కావాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఉర్దూ మీడియం స్కూళ్ల వేళల్లో మార్పు

## నేటి నుంచి ఏప్రిల్ 1 వరకు ఇదే టైమ్‌టేబుల్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసం నేపథ్యంలో రాష్ట్రం లోని ఉర్దూ మీడియం స్కూళ్ల వేళల్లో మార్పులు చేస్తూ పాఠశాల విద్య శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యం లో నేటి(మార్చి 2) నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యా హ్నం 1.30 గంటల వరకు పాఠశాలలు కొనసాగనున్నట్టు తెలిపారు. ఉర్దూ మీడియానికి చెందిన నప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లతోపాటు డైట్ కాలేజీలు కూడా ఇదే టైమ్‌టేబుల్‌ను కొనసాగిస్తాయని అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖాధికారులు(డీఈవో) ఈ ఆదేశాలను పాటించి తమ పరిధిలో ఉన్న ఉర్దూ మీడియం స్కూళ్లతోపాటు ఉర్దూ మీడియం సెక్షన్లు కొనసాగే స్కూళ్లలోనూ ఇదే టైమ్‌టేబుల్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరెక్టర్ ఇవి నరసింహారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎంఐఎం పార్టీ 67వ వ్యవస్థాపక దినోత్సవం

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 1, ప్రభాతవార్త :** దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం పార్టీ 67వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ నెల 2న పార్టీ వ్యవస్థాపక దినోత్సవం జరగవలసి



ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, ఎంపి అసదుద్దీన్ ఒవైసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం.

ఉందని అయితే రంజాన్ మాసం కూడా 2వ తేదీ నుంచే ప్రారంభం కావటంతో శనివారం నిర్వ హించారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ అధ్య క్షుడు, ఎంపి అసదుద్దీన్ ఒవైసి పార్టీ పతాకాన్ని ఎగురువేశారు. అనం తరం జరిగిన సభలో ఎంఐఎం పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఆయన వివరించారు. పాత బస్తీలోని పలు ప్రాంతాలు నుంచి ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు దారుసలాంలోని పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యుడు సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి, మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, యాకుత్‌పుర ఎమ్మెల్యే జాఫర్‌హుస్సేన్, చార్మినార్ ఎమ్మెల్యే మీర్‌జుల్ఫికర్ అలీ, బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, నాం పల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, ఎమ్మెల్సీలు మీర్జా రియాజుల్‌హాసన్ అఫెందీ, మీర్జా రెహ్మత్‌బేగ్‌తో పాటు కార్పొరేటర్లు పాల్గొన్నారు. కాగా ఎంఐఎం పార్టీకి ఎంపి, ఇద్దరు ఎమ్మెల్సీలు, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆరుగురు శాసనసభ్యులు, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక ఎమ్మెల్యే, మహారాష్ట్రలో ఒక ఎమ్మెల్యే, బీహార్‌లో ఒక ఎమ్మెల్యే, జిహెచ్‌ఎంసి పరిధిలో 44 మంది కార్పొరేటర్లు ఉన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ


**హైదరాబాద్ (సికిందబాద్), మార్చి 1, ప్రభాతవార్త:** మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, వ్యవ స్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు, ఈ సందర్భంగా పద్మశ్రీ మంద కృష్ణమాది మాట్లాడుతూ మాదిగ అమరవీరుల త్యాగాలను, మాదిగ జాతి మరువవదన్నారు. గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునిచ్చిన సందర్భంగా 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నామని సుప్రీంకోర్టు సాక్షిగా తెలిపామన్నారు.

మాదిగ అమరవీరుల ఆశయాలు సాధించడం అంటే వర్గీకరణ విజయాన్ని మాదిజాతికి భవిష్యత్ తరాలకు అందించడమేనన్నారు. నిజమైన నివాళులని ఈ విజయం ఎమ్మార్పీఎస్ సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిలుగా అమలు చేయాలని సంపూర్ణంగా శాస్త్రీయంగా ఎస్సీల్లో 59 కులాలకు సమాన న్యాయంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబొర్ర బిక్షపతి మాదిగ, జాతీయ అధికార ప్రతినిధిటీవీ నరసింహారావు మాదిగ, నాయకులు మునిరతి అరుణ్, సాయికుమాం, నలిమల విజయరావు, ఎడవల్లి యాదయ్య, కొండ్రుపల్లి శివ, వానం నర్సింగ్ రావు, నరసింహస్వామి, రుద్ర, తుమ్మల శివప్రసాద్ ఇతర నేతలు పాల్గొన్నారు.

# మంజీరా నదిలో నీటమునిగి ఇద్దరు యువకులు మృతి



కృష్ణ (ఫైల్)



శ్యామ్‌కుమార్ (ఫైల్)

**కొల్చారం, మార్చి 1, ప్రభాతవార్త:** సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లి మంజీరా నదిలో నీట మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారులోని మంజీరా నంది రెండవ బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కృష్ణ (18), ఆసిఫ్‌నగర్‌కు చెందిన శ్యామ్ కుమార్ (21)లు కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల క్రితం ఏడుపాయల జాతరకు వచ్చారు. తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని పోతంశెట్టిపల్లి శివారులోని మంజీర నది రెండవ బ్రిడ్జ్ వద్ద స్నానికి వెళ్లి ఈత కొడుతుండగా దమ్ము సరిగా ఆడకపోవడంతో ప్రమాదవశత్తు నీటిలో మునిగి మృతి చెందారు. అక్కడే ఉన్న అన్న అంబదాస్ నీటిలోకి వెళ్లి కాపాడే ప్రయత్నం చేసినా, అప్పటికే నీటిలో మునిగిపోయారు. వెంటనే పక్కనే ఉన్న గజ ఈతగాళ్లతో ఈ విషయం తెలుపగా బెస్త కాశీరాం, శాలయ్య వెంటనే నీటిలోకి వెళ్లి గాలించి మృతదేహాలను ఒడ్డుకు తీసుకొచ్చారు. మృతుడి తండ్రి గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.



# మాదకద్రవ్యాలపై పంజాబ్ అణిచివేత షురూ

## 12వేలమంది సిబ్బందితో తనిఖీలు

**అమృత్‌సర్, మార్చి 1:** మాదకద్రవ్యాలను సమూలంగా కట్టడిచేసే దిశగా పంజాబ్ చర్యలుచేపట్టింది. మూడునెలల్లోపు రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగావ వార్చాలంటూ సీఎం భగవంత్‌మాన్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున చర్యలకు ఉపక్రమించారు. సుమారు 12 వేలమంది సిబ్బంది శనివారం రాష్ట్రవ్యాప్తంగా 750కిపైగా ప్రాంతాల్లో తనిఖీలునిర్వహించారు. 8 కిలోలకుపైగా హెరాయిన్ 16 వేలకుపైగా మత్తు మాత్రలు, గంజాయి ఇతరత్రా స్వాధీనంచేసుకున్నట్లు డిజిపి గౌరవ్ యాదవ్ వెల్లడించారు. 232 కేసులునమోదుచేసి 290 మంది స్మగ్లర్లను అరెస్టుచేసినట్లు తెలిపారు. మరోవైపు డ్రగ్స్ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ చర్యలు పర్యవేక్షించేందుకు ఏర్పాటయిన కేబినెట్ సబ్‌కమిటీ శనివారం తొలి సమావేశం నిర్వహించింది. తమ కార్యాచరణకు మద్దతివ్వాలని మంత్రి అమన్ అరోడా అన్ని పార్టీలకు విజ్ఞప్తిచేసారు. ఇది ఒక పార్టీకో ప్రభుత్వానికో చెందిన సమస్య కాదని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో సామాజిక సంస్థలు ఎన్జీవోలు వంటివి ప్రభుత్వంతో చేతులు కలపాలని పిలుపునిచ్చారు. మరోవైపు కేబినెట్‌సబ్ కమిటీ సమావేశం తర్వాత రాష్ట్ర ఆర్థికమంత్రి హార్‌పాల్‌సింగ్ చీమా మాట్లాడుతూ డ్రగ్స్‌పై ఆప్‌ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు త్వరలోనే రాష్ట్రంలో ఒక్క డ్రగ్ పెడ్లర్‌కూడా కనిపించబోరని తెలిపారు. పోలీసు చర్యలను పర్యవేక్షించేందుకు కేబినెట్ సబ్‌కమిటీ సభ్యులకు వివిధజిల్లాలుకూడా కేటాయించామన్నారు.



# 30న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం

**తిరుమల,మార్చి 01ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ ఆదివారం తెలుగు నూతన "విశ్వావసుఃనామ సంవ త్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సందర్భంగా 30వ తేదీవిఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 29వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. బంగారు వాకిలిలో ఆస్థానం: శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో 30వతేదీ ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం,ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.

# కాంగ్రెస్‌లో రోజురోజుకు పెరుగుతున్న అసమ్మతి స్వరాలు

## పార్టీలోకి వచ్చినవారికి గౌరవం ఇవ్వండి.. పదవులు ఇవ్వకండి

## రంగారెడ్డి జిల్లా మంత్రి పదవి కోసం అవసరమైతే రాజీనామా చేస్తా : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి అధికారంలోకి వచ్చాక ఒకే జట్టుగా తాము ఉంటున్నామని గత పదిహేను నెలలుగా గవాక్ష అలంకరణతో ప్రజలను మభ్యపెట్టిన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఏదో ఒక రూపంలో తమ అసంతృప్తిని బహిరంగ వేదికలపై వెల్లగక్కుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి వలసవచ్చిన ఎమ్మెల్యేలకు ప్రాధన్యత ఇవ్వడంతో మొదలైన రగడ రోజురోజుకు పెరుగుతోన్నదేకానీ తగ్గడంలేదు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వాళ్లకు గౌరవం ఇవ్వాలేగానీ, వెంటనే పదవులు ఇవ్వొద్దని ప్రతికూల పరిస్థితిలో కాంగ్రెస్ అంటిపెట్టుకొన్నవారు కోరుకొంటున్నారు. పార్టీ కోసం ఆది నుంచి పనిచేసిన వాళ్లను పక్కన పెడితే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని కరుడుగట్టిన కాంగ్రెస్ వాదుల అభిప్రాయం. తాజాగా ఇబ్రహిపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఇతర పార్టీల నుంచి ఎవరైనా వస్తే గౌరవం ఇవ్వండి పదవులు ఇవ్వకండని అని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కనపెట్టవద్దని ఆయన వేడుకొన్నారు.సామాజిక సమీకరణాలు నాకు మంత్రి పదవి ఇవ్వడానికి అడ్డొస్తే నేను రాజీనామా చేసి ఇతర సామాజికవర్గాలను గెలిపిస్తానని రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి లేకుండా చేయొద్దని ఆయన అన్నారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునైనా గ్రేటర్ పరిధిలోని నేతలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. మంత్రి పదవి కోసం మల్‌రెడ్డి రంగారెడ్డి గళం విప్పితే ఎమ్మెల్సీ పదవుల పందేరంలో చోటు కోసం అంజన్‌కుమార్ యాదవ్ కూడా ఒక సామాజికవర్గంకు ఇచ్చిన అవకాశాలు ఇతర సామాజిక వర్గాలకు ఇవ్వడంలేదని నిరసనగళం విప్పారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ప్రధాన అనుచరుడైన కాంగ్రెస్ కార్యకర్తను హత్య చేసేంత వరకు వెళ్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సిఎం, రెవెన్యూ మంత్రి అనుచరులు గాంధీ భవన్‌లోనే యువ జన కాంగ్రెస్ పదవుల కోసం జనవరి 22న బాహాబాహికి దిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాసరెడ్డి కి వ్యతిరేకంగా కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓటమిపాలైన ఏనుగు రవీందర్‌రెడ్డి ఢీ అంటే ఢీగా పోటీ పడుతున్నారు. గద్వాలలో బిఆర్ఎస్ నుంచి వలస వచ్చిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వర్సెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని ఎమ్మెల్యేగా పోటీ చేసిన మాజీ జడ్పీచైర్‌పర్సన్ సరిత మధ్య యుద్ధం నడుస్తోన్నది. పొరుగువారి పట్ల మమకారం పెరగడంతో ప్రతికూల పరిస్థితిలో పార్టీని అంటిపెట్టుకొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అసంతృప్తికి గురవుతున్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి ఆమధ్య ఏఐసిసి ఇంచార్జి విష్ణును ఒక ఫంక్షన్‌లో దొరకపుచ్చుకొని తెలంగాణలో అధికారంలోకి రాగానే సీనియర్లను పక్కనబెట్టి కనీసం సమాచారం ఇవ్వకుండా కొత్తవారిని పార్టీలోకి తీసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.పదేళ్ళు పార్టీ కోసం జెండా పట్టుకున్నోళ్ళకు కాకుండా పార్టీలోకి కొత్తగా వచ్చినవారికి పదవులు ఇవ్వాలని సిఫార్సుచేస్తున్నారని ఏఐసిసి తెలంగాణ ఇంచార్జిల తీరును అప్పట్లో ఆయన విమర్శించడం కూడా కాంగ్రెస్‌లో నానాటికి పెరుగుతున్న అసంతృప్తికి సంకేతంగా మారింది. ఒక మంత్రి వైఖరిపై కొంత మంది ఎమ్మెల్యేలు హోటల్‌లో సమావేశం కావడం వంటి పరిణామాలు తెలంగాణ కాంగ్రెస్‌లో చోటుచేసుకొంటున్నాయి. ఏదీ ఏమైనా విండో డ్రెస్సింగ్‌తో అంతా బాగుందని పైకి చూపుతున్నా తీన్మార్ మల్లన్న వంటి వారు సస్పెన్షన్‌కు వెరవకుండా బహిరంగానే అసంతృప్తిని ధిక్కారస్వరం వినిపించి హస్తినలలో అనిశ్చితి లేపుతున్నారు.

# 14యేళ్లలోపు బాలికలకు ఉచిత కేన్సర్ వ్యాక్సిన్

## మహారాష్ట్రలో అమలుకు సంకల్పించిన ప్రభుత్వం



**ముంబయి, మార్చి 1:** మారుతున్న జీవన విధానంతోగ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కేన్సర్ వ్యాధులు పెరుగుతున్నారని గతంలో నిర్దిష్టమైన వ్యసనాలు ఉన్నవారే కేన్సర్ బారినపడేవారని ఇపుడు పిల్లలతో సహా అన్ని వయసుల వారిలోనూ ఈ లక్షణాలున్నాయని మహారాష్ట్ర ఆరోగ్యమంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం 14 ఏళ్లలోపు బాలికలకు ఉచిత కేన్సర్ వాక్సిన్ ఇవ్వాలనిప్రభుత్వం నిర్ణయించింది. మారుతున్న జీవన విదానంతో గ్రామీణ పట్టణప్రాంతాల్లోకేన్సర్ వ్యాదులు పెరుగుతున్నాయని అలాగే రోగుల సంఖ్యకూడా గణనీయంగాపెరుగుతున్నట్లు ఆయన అన్నారు. 14 ఏళ్లలోపు బాలికలకు ఉచిత వాక్సిన్ సదుపాయం కల్పించాలని ఉపముఖ్యమంత్రి ఆర్థికమంత్రి అజిత్‌పవార్‌నుకోరామని ఆయన వెంటనే అంగీకరించారని అన్నారు.అలాగే విదర్భలోనిక ఆకుల్లో బర్డ్‌ఫ్లూ కనిపించడంతోముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు మంత్రి వివరించారు. మనుషుల్లో ఎవరికి బర్డ్‌ఫ్లూ సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపారు. ముందస్తు చర్యగా ఆప్రాంతంలోని చికెన్ దుకాణాలు తాత్కాలికంగామూసేసామన్నారు. పూణెలో జిబిఎస్ లక్షణాలుకనిపించడంలో వంటకోసం సిద్ధంచేసిన చికెన్‌కు ప్రజలు దూరంగా ఉండాలని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ కోరారు.



శనివారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కడపకు పోసాని మురళీకృష్ణను తరలిస్తున్న దృశ్యం

# పోసానికి అస్వస్థత: కడప రిమ్స్‌కు తరలింపు

**రాజంపేట అర్బన్, మార్చి1 ప్రభాతవార్త:** సినీ నటుడు పోసాని మురళీకృష్ణ శనివారం అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట సబ్ జైలుకు తరలించిన విషయం తెలి సిందే. రాజంపేటకు వచ్చిన కొద్దిసేపటికే ఆయనకు కడుపునొప్పి, విరోచనాలు అయ్యాయి. శనివారం మరలా అస్వస్థతకు గురి కావడంతో వైద్యం కోసం జైలు అధికారులను కోరినట్టు తెలిసింది. జైలుకు వచ్చిన వైద్యులు పరీక్షల కోసం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించాలని సూచించారు. ఈ మేరకు పోలీసు అధికారులు బందోబస్తు కడప రిమ్స్ కు తర లించారు. అక్కడ పోసాని మురళీకృష్ణకు వైద్యం అందిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. అనా రోగ్య పరిస్థితుల నేపథ్యంలో పోసాని మురళీకృష్ణ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసినట్టు తెలిసింది. మరోవైపు పోలీసులు కూడా పోసానినీ విచారించేందుకు దాఖలు చేసినట్లు తెలిసింది. రెండు పిటిషన్లు సోమవారం విచారణకు రాను న్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా పోసాని మురళీకృష్ణను సబ్ జైల్లో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి పరామర్శించారు. ఆయన అనారోగ్యం ఉన్నట్లు చెప్పారు. మరోవైపు రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కూడా పోసానినీ కలిసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఆయన్ను సబ్ జైల్‌లోకి వెళ్లేందుకు జైలు అధికారులు ఒప్పుకోలేదు.

# అమెరికాకు భవిష్యత్తులో అధ్యక్షుడు ఆయనే

## వైస్ జెడివాన్స్‌ను ప్రశంసించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మార్చి 1:** ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ అమెరికాకు భవిష్యత్తులో ఆయనే అధ్యక్షుడవుతారని ప్రస్తుత ఉపాధ్యక్షుడు జెడివాన్స్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. దేశానికి మంచి నాయకుడిగా ఉంటారంటూ ఎక్స్ వేదికగా కొనియాడారు. అమెరికా ఉపాధ్యక్షుడి హోదాలో ఉన్న జెడి వాన్స్ అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ఆయన దేశానికి కాబోయే అధ్యక్షుడు అంటూ మస్క్ ఒక పోస్టుకు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం మస్క్ పెట్టిన పోస్టు దేశంలో వైరల్ అయింది. అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించడంలోమస్క్ కీలకపాత్ర పోషించారు. ట్రంప్ బాధ్యతలుచేపట్టినప్పటినుంచి టెస్లా అధినేత నేతృత్వంలోని డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్



ఎఫిషియెన్సీ (డోజ్) ప్రభుత్వ శాఖల్లో ప్రక్షాళన కోసం కొతనత విధానాలు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన అమెరికాకు భవిష్యత్తులో కాబోయే అధ్యక్షుడి విషయంలో ఈ వ్యాఖ్యలుచేసారు.

# పునర్విభజన, త్రిభాషా సూత్రంపై చెన్నైలో 5న స్టాలిన్ అఖిలపక్ష సమావేశం

**చెన్నై, మార్చి 1:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ త్రిభాషా సూత్రంపై పోరాటానికి సిద్ధం కావాలంటూ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. ఈనెల ఐదవ తేదీ అన్ని రాజకీయ పార్టీలనేతలతో సమావేశం అయి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు, త్రిభాషా విధానంపైనా చర్చించాలనినిర్ణయించారు. అయితే భారతీయ జనతాపార్టీ ఇప్పటికే ఈ సమావేశాన్ని బాయ్‌కాట్‌చేస్తున్నట్లుప్రకటించింది. సమగ్ర చర్చల తర్వాతనే తాము ఈనిర్ణయం ప్రకటించామని, ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరణ ఇస్తూ లేఖరాసామని బిజెపినాయకుడు తెలిపారు.

త్రిభాషా విధానం, పునర్వి భజనకసరత్తుపై స్టాలిన్ లేవనెత్తిన ప్రశ్నలకు తాము వివరణాత్మకంగా లేఖను పంపించినట్లు చెప్పారు. తమిళనాడులో పార్లమెంటు సీట్లు తగ్గుతాయని ఏ ప్రాతిపదికన మీరు చెపుతున్నారని బిజెపి నేతలుప్రశ్నించారు. ఎవరు మీకు ఈసమాచారం ఇచ్చారు. మీరు సమాచారం వివరాలుతెలిపితే మేం మా వైఖరిపట్ల పునరాలోచనచేస్తామని వెల్లడించారు.

ఇదిలా ఉంటే తమిళనాడులో బిజెపి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టింది. త్రిభాషా విదానం అమలుచేయాలని, రాష్ట్ర విద్యావ్యవస్థలో త్రిభాష సూత్రం భాగం కావాలంటూ సంతకాల సేకరణచేసింది. ఈనెల 5వ తేదీనే ఈ సంతకాల సేకరణ ఎలక్ట్రానిక్, భౌతికంగా కూడా సంతకాలను స్వీకరిస్తారని బిజెపి చీఫ్ అన్నామలై చెప్పారు. పార్టీ అధ్యక్షుడికి తుదినివేదిక ఇస్తామన్నారు. అయితే బిజెపి మిత్రపక్షంగా న్న ఎఐఎడిఎంకె ఈ సమావేశానికి హాజరవుతున్నట్లుప్రకటించింది. ఎఐఎడిఎంకెప్రధాన కార్యదర్శి



ఎడప్పాడి కె పళనిసామి మాట్లాడుతూ పార్టీనుంచి ఇద్దరు ప్రతినిధులను సమావేశానికి పంపిస్తామని పార్టీ వైఖరిని కూడా సమావేశంలోనే ప్రకటిస్తామని చెప్పారు.

తమిళనాడులో ఎక్కువమంది రాజకీయ నాయకులు పార్లమెంటు సీట్లు తగ్గుతాయన్న ఆందోళనలోనే ఉన్నారు. అందుకోసం స్టాలిన్ సమావేశానికి వచ్చేందుకే ఆసక్తిచూపిస్తున్నారు.

# జెలెన్‌స్కీతో ట్రంప్ వైఖరి ఆమోదయోగ్యం కాదు

## ఉక్రెయిన్‌కు అండగా యూరోపియన్ యూనియన్

## ఇయు కమిషనర్ ఆండ్రియస్ కుబిలియస్

**బ్రస్సెల్స్, మార్చి 1:** ఉక్రెయిన్ రష్యా యుద్ధం ముగింపుకోసం శాంతిసయోధ్యకోసం ఏర్పాటుచేసిన భేటీలో అమెరికా అధ్యక్ష ఉపాధ్యక్షులు అనుసరించిన తీరు ఆమోదయోగ్యం కాదని యూరోపియన్ యూనియన్ కమిషనర్ ఆంఢ్రియస్ కుబిలియస్ వ్యాఖ్యానించారు. సాయంకోసం వచ్చిన ఒక దేశాధ్యక్షుడితో అనుసరించాల్సిన తీరు ఇదికాదని ఆయన అన్నారు. మనుగడకోసం పోరాడుతున్న దేశాధ్యక్షుడితో ప్రవర్తించే తీరు ఇదేనా అని ఆయన ట్రంప్‌ను ప్రశ్నించారు. యూరోపియన్ యూనియన్ రక్షణ,పరిశ్రమ,అంతరిక్ష కమిషనర్ కూడా అయిన కుబిలియస్ మాట్లాడుతూ 21వ శతాబ్దంభారత దేశ శతాబ్దం అవుతుందని, ఆదేశంతో స్వేఛ్ఛా వాణిజ్యం నిర్వహించేందుకు ఈయూ ఎంతో ఆసక్తితో ఉందన్నారు. లిథువేనియా మాజీ ప్రధానికూడా అయిన కుబిలియస్ మాట్లాడుతూ ట్రంప్ జెలెన్‌స్కీలమధ్య జరిగిన వాగ్వాదం దురదృష్టకరమని, అయితే ట్రంప్ తెచ్చిన ప్రతిపాదనలు అర్థంచేసుకోడానికి కష్టమైన ఆమోదయోగ్యం కాని మార్గం అని అన్నారు. ఇదే వైఖరిని ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయన్‌తోసహా చాల



మంది యూరోపియన్ నేతలు జెలెన్‌స్కీకి మద్దతిచ్చారు. ఫ్రాన్స్, ఇంగ్లండ్ వంటి దేశాలు అయితే బాహాటంగానే మద్దతిచ్చాయని గుర్తుచేసారు. మ్యూనిచ్ సమావేశంనుంచే ఈయూకి వింత సందేశాలు ప్రారంభించాయని, ఆసమయంలో అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ అనేక అంశాలపై యూనియన్‌ను విమర్శించారని, ఇది ఎంతమాత్రం తగదన్నారు.

ఇయు కూటమి మొత్తం ఉక్రెయిన్‌లో శాంతికోసం నిలిచారని ఉక్రేనియన్లు శాంతికి పూర్తిగా అర్హులని వారు శాంతికాముకులని బలంద్వారా శాంతిసూత్రం ద్వారా మాత్రమే న్యాయమైన శాంతిని అందుకోగలమని కుబిలియస్ అన్నారు. పుతిన్ ఉక్రెయిన్‌లో ఏమీ సాధించలేదని చెప్పేందుకు ఈయు మొత్తం సైనిక, ఆర్థిక అన్నిరకాల బలాన్ని సమకూర్చాలని, పుతిన్ యుద్ధాన్ని ప్రారంభించి దురాక్రమణను కూడాప్రారంభించాడని కుబిలియస్‌అన్నారు. ఈయు కంటే తామే ఎక్కువ మద్దతిచ్చామని అమెరికా తప్పు అవగాహనతో ఉందని అన్నారు.

మేం మద్దతిస్తున్నాం, అమెరికన్లు ఉక్రెయిన్‌కు చాలా మద్దతిస్తున్నారు. కానీ యూనియన్ సాధారణ, సైనిక ఆర్థికమద్దతు అమెరికన్ మద్దతుకంటే దాదాపు 30శాతం పెద్దదని అన్నారు. మా మద్దతు 130 బిలియన్ డాలర్లు అయితే అమెరికా 100 బిలియన్ డాలర్లు అని చెప్పారు. అమెరికా, ఈయూల సైనికమద్దతు సాలీనా జిడిపిలో 0.1% కంటే తకునకవగా ఉందని పెంచుకోవాలని కమిషనర్ స్పష్టంచేసారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, అయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-03-25) అదిలాబాద్-ద్వారకా నగర్; PEK4SGL10293045, 0435603, 0512240, 0517485, 0555073. ఆర్మూర్-అంబేద్కర్ చౌరస్తా; PB56SGL10264108, 0276923, 0289979, 0358532, 0358273, 0364554, 0411414, 0543692, 0555148. బాన్సువాడ-బస్ స్టాండ్; PCV9SGL10188294, 0281203, 0480719. భద్రాచలం - ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL10342398, 0428873, 0538581. బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL10214595, 0245885, 0292351, 0354329, 0370480, 0415489, 0474380, 0475453, 0530382. భోంగిర్- హైదరాబాద్ రోడ్; PCW1SGL10387276, 0479421, 0543920. (18-03-25) భూపాలపల్లి - మెయిన్ రోడ్; PCW2SGL10188405, 0201512, 0227273, 0301816, 0379058, 0392443, 0448718, 0444705, 0518576, 0531514, 0552979. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL10290119, 0459797. గజ్వేల్ - సిద్దేట్; PEJ6SGL10213785, 0374282, 0383277, 0489272, 0489468, 0557199. హాలియా-దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL9591357, 0191952, 0218791, 0228622, 0262537, 0354237, 0398155, 0457853, 0492652. హుస్నాబాద్-అక్కన్నపేట చౌరస్తా; PCW5SGL10213123, 0433676. ఇబ్రహింపట్నం-బిజిఎల్; P19WSGL10297417. జనగాం-బాలాజీ నగర్; PCW7SGL10245852, 0318649, 0518223. కాగజ్‌నగర్-పటేల్ రోడ్; PGM7SGL10190897, 0227373, 0366655, 0478738, 0556582. కామారెడ్డి-నిజాంసాగర్ రోడ్; P86QSGL10212204, 0216456, 0226258, 0231681, 0232991, 0317801, 0318365, 0397025, 0414985, 0434388, 0433019, 0427779, 0451333, 0490334, 0517444, 0512360, 0516613, 0541879, 0556625. కరీంనగర్-సివిఆర్ఎన్ రోడ్; PCW8SGL10314584. ఖమ్మం- గాంధీ చౌక్; PB54SGL10269996, 0276245, 0340094, 0368338, 0489919, 0530607, 0559524. ఖమ్మం-జమ్మిబండ రోడ్; PGG1SGL10184237, 0245111, 0276858, 0303352, 0348588, 0414482, 0471621, 0471846, 0480592, 0491930, 0538589, 0542050, 0542505, 0557794. కోరుట్ల - బిజిఎల్; PV44SGL10393802, 0421535, 0515588, 0553463. కొత్తగూడెం-మధురా బస్తీ; PEJ5SGL10288348, 0322869, 0393588, 0416571, 0450214. మంచెరియాల్-హైదరాబాద్ రోడ్; PCW9SGL10243534, 0415348, 0463700, 0519505. మనుగూరు-అశోక్ నగర్; PCX1SGL9588429, 0147197, 0320021, 0347667, 0488353. మెదక్ - టిఎల్ బ్రాంహ్మణ్ వీధి; PCX2SGL10558569. (19-03-25) మెట్పల్లి - మైన్ రోడ్; PEF7SGL10199934, 0219983, 0240854, 0414149. మిర్యాలగూడ-బిజిఎల్; P7B7SGL10340325, 0373701, 0370130, 0366779, 0369077, 0466053, 0545577. ములుగు-గాంధీ చౌక్; PJV5SGL10558666. నాగర్‌కర్నూల్ - బిజిఎల్; P21DSGL10243040, 0356948, 0369222, 0393668. నల్గొండ-బిజిఎల్; P558SGL9881578, 0529215, 0528065. నర్సంపేట-జై శ్రీ థియేటర్; PCX3SGL10217238, 0318287, 0343231, 0347432, 0494717. (21-03-25) నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL10189664, 0191594, 0293140, 0361315, 0367948, 0395027, 0541937, 0555361, 0555643. నిజామాబాద్-కపిలా హోటల్ రోడ్; PB94SGL10189221, 0295437, 0317068, 0321539, 0338123, 0491782, 0530158. నిజామాబాద్-వినాయక నగర్; PCX5SGL10284707, 0295402, 0370735, 0378077, 0447105, 0480127, 0525158. పటాన్‌చెరు-బిజిఎల్; PY29SGL10445968. పెద్దపల్లి-సుభాష్ నగర్; PE03SGL10204240, 0264479, 0394445, 0421504. సదాశివపేట-రాచయ్య నగర్; PCX6SGL10037892, 0189125, 0187024, 0242025, 0264702, 0367986, 0445556, 0443722, 0525184, 0556236. షాద్‌నగర్-వెంకటేశ్వర కాలనీ; PCX7SGL10233541, 0283332, 0392853. సత్తుపల్లి-సూపర్ మార్కెట్; PCX8SGL10198817, 0206656, 0227182, 0374240, 0530302, 0544708, 0554877. శంషాబాద్-బిజిఎల్; PY30SGL10430377, 0491539, 0514642. సిద్దిపేట-మెదక్ రోడ్; PGM8SGL10220149, 0302997, 0393808, 0488458. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL10197860, 0242563, 0239803, 0269097, 0276995, 0347210, 0383744, 0393006, 0491531, 0558857. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL10206136, 0347786. వనపర్తి-రాజీవ్ చౌక్; PCX9SGL10293653, 0378561, 0479387, 0560405, 0554639, 0558718. వరంగల్ - కెయు క్రాస్ రోడ్; PGP7SGL10199763, 0272131, 0271924, 0354154, 0387585, 0380197, 0524221, 0540440, 0555552. వరంగల్-స్టేషన్ రోడ్; P04ISGL10366116. వరంగల్-సుబేదారి; PB55SGL10367020, 0445688, 0474696, 0524237, 0528137, 0539759. యెల్లందు-బుగ్గవాగు; PGC4SGL10203385, 0265141, 0317782, 0345165, 0384247, 0445601, 0458980, 0493001. జహీరాబాద్ - ఆర్‌టిసి బస్ స్టాండ్; PER4SGL10202604, 0268517.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# '14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' ట్రైలర్ లాంచ్

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులు మీదుగా 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో ట్రైలర్ విడుదలైంది. యూత్‌ని కట్టిపడేసే కంటెంట్‌తో వస్తున్న తాజా చిత్రం 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో. సత్య ఆర్ట్స్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్‌పై సత్య కోమల్ నిర్మిస్తున్న 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రాన్ని శ్రీ హర్ష మన్నె దర్శకత్వం వహించారు. సౌండ్ మిక్సింగ్ విభాగంలో గ్రామీ అవార్డును అందుకున్న పీ.ఏ దీపక్ 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రానికి పనిచేయడం విశేషం. ఈ చిత్రం ట్రైలర్ విడుదలచేసిన రాఘవేంద్ర రావు సినిమా కాస్ట్ అండ్ క్రూ ను అభినందించారు. నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఉందని మెచ్చుకున్నారు. మార్చి 7న విడుదల అవుతున్న 14 డేస్‌చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో నటించిన అంకిత్ కొయ్య హీరోగా నటిస్తుండగా ఆయన సరసన శ్రియ కొంతం హీరోయిన్‌గా నటిస్తున్నారు. సినిమా ఆద్యంతం యువతను ఆకట్టుకునేలా, లవ్, కామెడీ సన్నివేశాలతో తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. గర్ల్ ఫ్రెండ్‌ను కలవడానికి వెళ్లిన కుర్రాడు అనుకోకుండా అదే ఇంట్లో 14రోజులు ఉండాల్సి వస్తే ఏంటి పరిస్థితి అనే పాయింట్ చుట్టూ అల్లుకున్న కథ ఇది. అమ్మాయి వాళ్ల తల్లిదండ్రులకు, తాతాకు ఈ విషయాన్ని తెలియకుండా హీరోయిన్ ఎలాంటి పాట్లు పడింది అనేది చాలా ఆసక్తిగా ఉంది. వెన్నెల కిషోర్ పాత్ర కూడా చాలా కెమెడీగా తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌లో కనిపిస్తుంది. ఇక ఫుల్ సినిమాలో ఆయన కామెడీ ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి. శ్రియ కొంతం హీరోయిన్‌గా నటిస్తున్నారు. తన స్క్రీన్ ప్రజెన్స్ చాలా బాగుంది. స్క్రీన్‌పై చాలా గ్లామరస్‌గా కనిపిస్తున్నారు. అంకిత్ కొయ్య, శ్రియ కొంతంలతో పాటు ఇంద్రజ, వెన్నెల కిషోర్, ప్రశాంత్ శర్మ తదితరులు నటిస్తున్నారు. దర్శకుడు పూరి జగన్నాథ్ అసోసియేట్‌గా పనిచేసిన శ్రీ హర్ష మన్నె 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రంతో డెబ్యూగా ఎంట్రీ ఇస్తున్నారు. శ్రీ హర్ష మన్నె అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి స్క్రిప్ట్ కోర్స్ పూర్తి చేశారు. మంచి సినిమాను ప్రేక్షకులకు అందించాలనే తపనతో సత్యకోమల్ ఖర్చుకు వెనకాడకుండా ఈ సినిమాను నిర్మించారు.



# హిమాలయాల్లో రెక్కీ చేస్తున్న 'అఖండ 2: తాండవం'

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నంద మూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండవం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్‌ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఈసన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయి. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సిరాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలోకి రానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: సి రాంప్రసాద్, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్ లక్ష్మణ్, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'కోర్టు-స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' గ్లింప్స్ విడుదల

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత మేకర్స్ ఒక ఆసక్తికరమైన గ్లింప్స్ ద్వారా సినిమా ట్రైలర్ గురించి అనౌన్స్ చేశారు. వీడియోలో హార్ష్ రోషన్ పాత్ర అతను ఫోన్‌లో మాత్రమే మాట్లాడిన తన గర్ల్ ఫ్రండ్‌ని కలవమని ఉత్సాహంగా అడుగుతున్నట్లు చూపిస్తుంది. మరొక సన్నివేశంలో ఒక క్లయింట్ న్యాయవాదితో మీటింగ్ షెడ్యూల్ చేయడానికి ప్రయత్నిస్తాడు, అతని అసిస్టెంట్, ప్రియదర్శి శుక్రవారం ఏదో ముఖ్యమైన విషయం గురించి సూచిస్తాడు. సినిమా థియేటర్లలోకి రావడానికి వారం ముందు మార్చి 7న ట్రైలర్ విడుదల అవుతుందని రివిల్ చేస్తూ క్లిప్ ముగుస్తుంది. ముందుగా రివిల్ చేసినట్లు సినిమా పోక్సో చట్టం నేపథ్యంలో వుంటుంది, ఇది క్లిష్టమైన, సోషల్ ఇష్యూని ప్రస్తావిస్తుంది. శివాజీ, సాయి కుమార్, రోహిణి, హార్షవర్దన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తున్నారు. దినేష్ పురుషోత్తమన్ తన అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించగా, విఠల్ కోసనం ఆర్ట్ డైరెక్టర్, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు. స్క్రీన్‌ప్లేను కార్తికేయ శ్రీనివాసులు, వంశీధర్ సిరిగిరి రాశారు. తారాగణం: ప్రియదర్శి, శివాజీ, సాయి కుమార్, రోహిణి, హార్షవర్ధన్, హార్ష్ రోషన్, శ్రీదేవి, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విషిక, వడ్లమాని శ్రీనివాస్, సాంకేతిక సిబ్బంది: సమర్పణ: నాని నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, సహ నిర్మాత: దీప్తి గంటా, బ్యానర్: వాల్ పోస్టర్ సినిమా, కథ, దర్శకత్వం: రామ్ జగదీష్, డీవోపీ: దినేష్ పురుషోత్తమన్, సంగీతం: విజయ్ బుల్గానిన్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ఆర్ట్: విట్టల్ కోసనం.





నివేత థామస్ నయా లుక్

# పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం'

విరాట్ కర్ణ హీరోగా, అభిషేక్ నామా దర్శకత్వంలో, కిషోర్ అన్నపురెడ్డి నిర్మాతగా వి.రీ స్టూడియోస్, ఇన్ అసోసియేషన్ విత్ అభిషేక్ పిక్చర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం' క్రూషియల్ రోల్ లో వెర్సటైల్ యాక్టర్ అనసూయ భరద్వాజ్ యంగ్ హీరో విరాట్ కర్ణ హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ 'నాగబంధం'. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ అనసూయ భరద్వాజ్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం షూటింగ్ లో పాల్గొంటున్న ఆమె సెట్స్ నుంచి ఫోటో షేర్ చేశారు. రాయల్ లుక్ లో కనిపిస్తున్న చేతులుని ప్రజెంట్ చేసే ఈ ఫోటో చాలా క్యురియాసిటీ పెంచింది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్‌ను తీసుకువస్తున్నారు. వి.రీ స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా గర్వంగా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరో, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్స్, జగపతిబాబు, రిషభ్ సహానీ, జయప్రకాష్, జాన్ విజయ్, మురళీ శర్మ, అనసూయ, శరణ్య, ఈశ్వరిరావు, జాన్ కొక్కెన్, అంకిత్ కొయ్య, సోనియా సింగ్, మాథ్యూ వర్గీస్, జాసన్ షా, బి.ఎస్.అవినాష్, బేబి కియరా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియన్ ఫిల్మ్ నాగబంధం ఒక పురాణ ఇతిహాసాల నుంచి తీసుకున్న కథాంశాన్ని మిళితం చేస్తూ పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుంచి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో వుంటుంది. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టిసారించి, భారత దేశంలోని విష్ణు దేవాలయల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రం అసాధారణమైన నిర్మాణ విలువలు, అత్యాధునిక విఎఫ్ఎక్స్ హై -ఆక్టేన్ అడ్వెంచర్‌కి ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పనిచేస్తున్నారు. అభే సంగీతదర్శకుడు. కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్ రాయగా, ఆర్‌సీ ప్రణవ్ ఎడిటర్, అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైనర్, స్క్రిప్ట్ డెవలప్‌మెంట్ శ్రా1, రాజీవ్ ఎన్ కృష్ణ. నాగ బంధం 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా లెవల్‌లో విడుదల కానుంది.



# 'మ్యాడ్ స్క్వేర్' మీట్ ది ప్రెస్

బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందుతోన్న మ్యాడ్ స్క్వేర్ కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్య దేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్య దేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. 2025, మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో ఐటీసీ కోహినూర్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. నార్నే నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్1కి అద్భుత మైన స్పందన లభించింది. ఈసారి మ్యాడ్2 దానికి మించిఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా నవ్వుతారు సినిమాచూస్తూ ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. సంగీత్ శోభన్ మాట్లాడుతూ, "మీరు టీజర్ లో చూసింది చాలా తక్కువ. సినిమాలో అంతకు మించిన వినోదం ఉంటుంది. మ్యాడ్ స్క్వేర్‌పై అంచనాలు, ఊహించిన దానికంటే ఎక్కువ ఉన్నాయి. మ్యాడ్ సినిమా సమయంలో నిర్మాత వంశీ ఒక మాట చెప్పారు. సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులు వెనక్కి ఇస్తామని. ఇప్పుడు ఆయన మాటగా నేను చెప్తున్నా, ఎవరికైనా సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులకి డబుల్ ఇచ్చేస్తాం (నవ్వుతూ). మళ్ళీ సక్సెస్ మీట్‌లో కలుద్దాం" అన్నారు. రామ్ నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్ సినిమా సమయంలో మాకు అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. మొదటి సినిమాకి అంత ఆదరణ రావడం అనేది మామూలు విషయం కాదు. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు. అలాగే మీడియాకి, ప్రేక్షకులకు కృతజ్ఞతలు" అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "మంచి సినిమా తీశాము. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాము. రెండు గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోవడానికి ఈ సినిమాకి రండి. స్నేహితులతో కలిసి మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి" అన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, "మ్యాడ్ సినిమాను మీరందరూ చూసి ఎంజాయ్ చేశారు.



# 'అగత్యా'కి భారీ రెస్పాన్స్

ట్యాలెంటెడ్ హీరో జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా లీడ్ రోల్స్‌లో నటించిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ 'అగత్యా'. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా బ్యానర్స్‌పై ఇషారి కే గణేష్, అనీష్ అర్జున్ దేవ్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రముఖ గీత రచయిత పా.విజయ్ దర్శకత్వం వహించారు. రాశీఖన్నా హీరోయిన్‌గా నటిచింది. ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ ప్రిమియర్‌లో సినిమాని వీక్షించిన హీరో జీవా అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అందరికీ నమస్కారం. రంగం సినిమా నుంచి ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. మీ అందరి సపోర్ట్‌కి థాంక్ యూ. 'అగత్యా' కోసం గత మూడేళ్ళుగా చాలా హార్డ్ వర్క్ చేశాం. అర్జున్, రాశితో కలిసి నటించడం మంచి ఎక్స్ పీరియన్స్. డైరెక్టర్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో గొప్ప సినిమా ఇచ్చారు, సినిమాకి చాలా గొప్ప రెస్పాన్స్ వస్తోంది. అందరూ థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా ఇది. హెవీ సిజీ వర్క్, వీఎఫ్ఎక్స్ వున్న సినిమా ఇది. ఇంటర్నేషన్ టెక్నికల్ టీంతో ఈ సినిమా చేశాం. అవతార్ స్థాయిలో షూట్ చేశాం. చాలా కొత్త టెక్నాలజీని వాడాం. ఆడియన్స్‌కి బిగ్ స్క్రీన్‌పై గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. మన ల్యాండ్, కల్చర్, హెరిటేజ్, మెడిషన్‌ని సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇది. హారర్‌తో పాటు మంచి ఎమోషనల్ హై కూడా ఆడియన్స్ ఎక్స్‌పీరియన్స్ చేస్తున్నారు. నాకు ఇలాంటి సినిమాచేయాలని ఎప్పటినుంచో వుండేది. ఈసినిమాతో ఆ కోరిక తీరింది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులుని అలరించే కంటెంట్ వున్న సినిమా. ఈ సినిమా ఫస్ట్ క్రిడిట్ డైరెక్టర్ విజయ్‌కి దక్కుతుంది. ప్రతి క్రాఫ్ట్‌లో చాలా కేర్ తీసుకున్నారు. అద్భుతమైన సెట్ వర్క్ వుంది. ఆర్ట్ డైరెక్టర్ షన్ముఖం అద్భుత మైన సెట్స్‌ని తీర్చిదిద్దారు. కెమరా వర్క్, సౌండ్ డిజైన్ కూడా సినిమాకి స్పెషల్ హైలెట్‌గా నిలిచింది. ఈ సినిమా కోసం డైరెక్టర్ చాలా రీసెర్చ్ చేశారు. భారతీయ ఔషధాలు, వైద్యానికి సంధించిన చాలా విలువైన అంశాలు ఇందులో వున్నాయి. అవి ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. అందరికీ రిలేట్ అయ్యే సినిమా ఇది. అర్జున్‌కి నేను బిగ్ ఫ్యాన్‌ని. ఆయనతో కలసి వర్క్ చేయడం బ్లెసింగ్‌గా భావిస్తున్నాను. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. దాదాపు ఇందులో సిజీలో షూట్ చేశాం.



హీరో జీవా

# మార్చి 7న 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ'

కుంచాకో బోబన్ నటించిన మలయాళ చిత్రం ఆఫీసర్ ఆన్ డ్యూటీ ఫిబ్రవరి 20న విడుదలై మంచి అద్భుతమైన రివ్యూస్‌తో బాక్సాఫీస్ వద్ద విజయవంతమైంది. ప్రియా మణి కథానాయికగా నటించగా, జగదీష్, విశాక్ నాయర్ కీలక పాత్రలు పోషించారు. జితు అష్రఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మార్టిన్ ప్రక్కట్, రెంజిత్ నాయర్, సిబి చావర నిర్మించారు. ఈ చిత్రం ఇప్పుడు తెలుగులో విడుదలకు సిద్ధంగా ఉంది. ఇ4 ఎంటర్‌టైన్‌మెంట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హక్కులను సొంతం చేసుకోగా, మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మార్చి 7న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. మేకర్స్ తెలుగు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఓ కేసు ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా హరిశంకర్ అనే పోలీసు అధికారి ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? ఆయన వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలేంటి? ఒక చిన్న నేరాన్ని దర్యాప్తు చేస్తూ ఆర్గనైజ్ నేరాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సైకో కిల్లర్స్ ని ఎలా వెలికితీస్తాడనే ఎలిమెంట్స్‌ని చాలా ఎక్స్ యింటింగ్ ప్రజెంట్ చేశారు. బ్రెత్ టేకింగ్ యాక్షన్ సన్నివేశాలు, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌లు, ఎంగేజింగ్ నెరేటివ్‌తో ట్రైలర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. జేక్స్‌బిజోయ్ నేపథ్య సంగీతం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాబీ వర్గీస్ రాజ్ కెమెరా వర్క్ థ్రిల్‌ని మరింత ఎలివేట్‌చేసింది. మలయాళంలో ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఆఫీసర్ ఆన్ డ్యూటీ తెలుగులో స్ట్రాంగ్ ఇంపాక్ట్‌ని చూపనుందని ట్రైలర్ హామీ ఇస్తోంది. తారాగణం: కుంచాకో బోబన్, ప్రియ మణి, జగదీష్, విశాక్ నాయర్, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: జితు అష్రఫ్, నిర్మాత: మార్టిన్ ప్రక్కత్, రెంజిత్ నాయర్ అండ్ సిబి చవర రచయిత: షాహి కబీర్, డిఓపీ: రాబీ వర్గీస్ రాజ్ సంగీతం: జేక్స్ బిజోయ్ ఎడిటర్: చమన్ చక్కో పీఆర్వో: వంశీ శేఖర్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ రైట్స్ ని4 ఎంటర్ టైన్‌మెంట్,రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్.



# 'దిల్ రూబా' నుంచి లిరికల్ సాంగ్

సక్సెస్‌ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్‌రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. "దిల్ రూబా" నుంచి మోస్ట్ అవేటెడ్ సాంగ్ కన్నా నీ.. రిలీజ్ చేశారు. కన్నా నీ.. పాటను టాలెంటెడ్ మ్యుజీషియన్ సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్‌తో కంపోజ్ చేశారు. భాస్కరభట్ల హార్ట్ టచింగ్ లిరిక్స్ అందించగా.. సత్య ప్రకాష్, మాళవిక సుందర్ మళ్లీ మళ్లీ వినేలా పాడారు. కన్నా నీ.. పాట ఎలా ఉందో చూస్తే కన్నా నీ ప్రేమ సంద్రమే, నేను నీ తీరమే, కన్నా నువ్వు నా ప్రాణమే, నేను నీ దేహమే, అలలుగా తాకగానే, కరిగిపోనా నీలో, ప్రళయమై తాండవిస్తే, అలజడే నాలో.. అంటూ గుండె లయనే అక్షరాలుగా మార్చిన లవ్ వైబ్రేషన్‌తో సాగుతుంది పాట. నటీనటులు: కిరణ్ అబ్బవరం, రుక్సర్ థిల్లాన్, తదితరులు, టెక్నికల్ టీమ్: పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) అండ్ దుద్ది శ్రీను. ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్, ఎడిటర్: ప్రవీణ్.కేఎల్, సినిమాటోగ్రఫీ: డానియేల్ విశ్వాస్, మ్యూజిక్: సామ్ సీఎస్, నిర్మాతలు: రవి, జోజో జోస్, రాకేష్‌రెడ్డి, సారెగమ. రచన, దర్శకత్వం: విశ్వ కరుణ్.



# రంగు అందం కాదు ..


కరిష్మ

ఇలా అందానికి నిర్వచనాలెన్నో తారు అందుకు తగ్గట్లే సౌందర్య ఉత్పత్తులు తయారుచేస్తారు. మరి అలా లేనివాళ్లు లేనట్లేనా? నిజానికి మన దేశంలో ఎక్కువ శాతం డస్కీ బ్యూటీలే అలాంట ప్పుడు. ఉత్పత్తులు ఎలా పనికొస్తాయ్! ఇదే ఆలోచించింది. కరిష్మా కేవలమణి, దానికి వానికి మంచి రంగు పాపం ఇమ్మే చమన ఛాయ జంటగా బయటికెళ్తే ఆమెను చూసి ఏలా నేను పన్నారో ఉన్నమాటలు విన పడేవి. వేడుకలప్పుడు మెరుగ్గా కనిపిద్దామని వాళ్లమ్మ మేకప్ అనేమో సరిగా నప్పేది కాదు అది చూసి బ్యూటీ రంగంపై ఆసక్తి పెంచుకుంది కరిష్మ, తరవాత తను మర్చిపోయింది. ఈమెది ముంబయి. అమెరికాలో బిజినెస్ మేనేజ్‌మెంట్ కొన్నాళ్లు మేనేజింగ్ కన్సల్టెంట్‌గా పనిచేసింది. ఆ సమయంలో బ్యూటీనే ఎక్కవగా పనిచేసింది. అప్పుడే బ్యూటీ రంగంలో పనిచేయాలన్న తన కల కరిష్మకి గుర్చిచ్చిచన. ఏవేళల అనుభవం సంపాదించుకున్నాక భారతకి తిరిగొచ్చింది. మేకప్ స్కూల్లో కోర్సులు, టీవీ, సినిమా తారలకు మేకప్ ఆర్టిస్టులు పనిచేశారు. ఆ సమయంలో మనవాళ్లకు తగ్గట్టుగా ఉత్పత్తులు లేవని గ్రహించింది కరిష్మ, అందరికి తగ్గట్టుగా ఉత్పత్తులు 2018లో ప్లే ఆ ఈక్వల్ బ్యూబ్ (ఎస్ఏఈ) ప్రారంభించింది. తెల్లగా కనిపించడమే అంతం ఎందుకవ్వాలి? రంగుకాదు. ఆరోగ్యకరమైన చర్మం అయినా నందిని వారు స్వీకరించగలగాలి అదే ఆత్మవిశ్వాసానికి కాస్త బూస్ట్ ఇవ్వాలనుకున్నా. రాయలకు తగ్గ ఉత్పత్తులు తెచ్చా. మన సౌందర్యం మూగజీవులకు శాపం ఉత్పత్తులకే ప్రాధాన్యమిచ్చా అంటుంది కరిష్మ, దీనికోసం ఏళ్ళు కష్టపడింది. నిపుణులను ఎంచుకుంది తొలినాళ్లలో అన్నీ నష్టాలే అయినా పట్టుదలగా వర్మ 'హార ప్యాక్' నుంచే కాదు ఇతరులు నుంచీ పెట్టుబడులు అందుకుంది. రంగు మనదైన అందం వయసు, ప్రాంతంతో సంబంధం లేకుండా అలాంటిది విశ్వాసాన్ని అందించాలన్నదే నా ప్రయత్నం. అమ్మాయిల్లోనూ తమను తాము స్వీకరించే తత్వం పెరుగుతోంది. అది కరిష్మ. □

## అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..



# ఆమె విజయం తిరుగులేనిది..

నేడు మహిళ అనేక రంగాలలో దూసుకు పోతున్నారు. కొంత వివక్ష ఉన్నా అది తాత్కాలికమే. శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా మహిళదేపై చేయిగా ఉంది సునీతా విలియమ్స్ అంతరిక్షములోకి వెళ్ళి మరో సారి విజయం సాధించింది. క్రీడా రంగంలో కూడా మహిళలు ఏ మాత్రం పురుషులకు తగ్గకుండ విజయం సాధిస్తున్నారు. ముఖ్యంగా క్రికెట్‌లో మహిళలు విశేషంగా రాణిస్తున్నారు.అండర్ 19లో గొంగడి త్రిష సాధించిన విజయం అపూర్వం. అలాగే హాకిలో కూడా మహిళలు ప్రతిభ కనపరుస్తున్నారు. ఒకప్పుడు కొంత విమర్శ ఎదుర్కొన్న వాటికి తిలోదకాలు ఇచ్చి ముందుకు సాగడం ముదావహం.ఇక రాజకీయాల్లో కూడ స్త్రీలు విశేషంగా ముందుకు వెళుతున్నారు. ఇటీవల ఎన్నికల్లో కూడా ఒక మహిళ ముఖ్యమంత్రి కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో కూడ ఒక మహిళ హోమ్ శాఖ చేపట్టడం విశేషం. ఇవన్నీ బాగానే ఉన్నా సగటు మహిళ ఇంకా నిద్రాణామైన స్థితిలో ఉండటం ఒకింత భాధ కలిగిస్తుంది. వారిలో మార్పురావాలి. చక్కగా చదువుకుని మహిళ సాధించలేనిది ఏదీ లేదని నిరూపించాలి. వెర్రితలలు వేస్తున్న మూఢచారాలపై తమ గళంవిప్పాలి. ముఖ్యంగా బాల్యవివాహాలు అరికట్టబడాలి. దాని నివారణకు మహిళలే నాయకత్వం వహించాలి. ప్రతి మహిళ వారి అభ్యున్నతికి తొడ్పడితే సమాజం ప్రకాశవంతం అవుతుంది. ఇటీవల కాలంలో మహిళలు వారి భాగస్వాముల చేతిలో మరణించడం బాధా కరమైన విషయం. ఇటువంటి నరరూప రాక్షసులపట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి. భర్త యొక్క పనితీరు స్వభావం ఒక ప్రక్క కనిపెడుతూ ఉండాలి. తీయని మాటలు చెప్పి హతమార్చే వారు ఉంటారు, వివాహ బందానికే మచ్చ తెచ్చే వారు ఎక్కువైనారు. ఈ పరిస్థితులు అన్నీ ఓ కంట కనిపెడుతూ ఉండాలి. భర్త ప్రవర్తనలో మార్పు తేవాలి,నేడు మహిళలకు ఎన్నో అవకాశాలు వస్తున్నాయి. అవకాశాలను అంది పుచ్చుకుని విజయ పధంలోఉండటం స్త్రీకే చెల్లింది.ఒకప్పుడు వరకట్నం అనేది ఓ జాడ్యంలా ఉండేది.



వరకట్న మరణాలు కూడా ఎక్కువే ఉండేవి. ఇప్పుడు వరకట్నం అనే మాట వినపడటం లేదు. ఎందుకంటే అమ్మాయిలు కూడా ఉద్యోగం చేస్తూ పురుషులకు ఏ మాత్రం తీసి పోవడం లేదు. మగ పిల్లలు వరకట్నం అడగటానికే సంకొ చిస్తున్నారు. వరకట్నం అడిగితే వివాహం కాదు. అలా ఎంతో మంది వివాహం కాకుండ ఉన్న వాళ్ళు కోకొల్లలు. ఒక విధంగా ఇది స్త్రీ విజయమే. అందుకే చాలా మంది అమ్మాయి ఉద్యోగం చేస్తుంటే చాలు అనే స్థాయికి వచ్చారు. నిజంగా ఇది మహిళ విజయమే. అందుకని ప్రతి మహిళ చదువుకోవాలి. తన కాళ్ల మీద తను నిలబడాలి. ఆర్థిక స్వాతంత్రం మహిళకు ఉండాలి. ఉద్యోగం ఉంది కదాని విర్ర వీగకూడదు. భర్తకు, బంధువులకు తగిన గౌరవం ఇవ్వాలి. అందరితో సఖ్యతగా ఉండాలి. కన్న వారి పట్ల ప్రేమ ఉన్నా, ముఖ్యంగా అత్త, మామలతో స్నేహ భవంతో మెలగాలి. ఓ పరిణితి చెందిన మహిళగా సమస్యలు రాకుండా నేర్పుతో సంసారాన్ని నెట్టుకురావాలి. ఈర్ష్య, అసూయలు ఏ మహిళకు పనికి రావు. ఖర్చులు అధికమైన సంసారాన్ని ఒద్దికగా, ఒడుపుగా లాక్కు రావాలి.అప్పుడే స్త్రీ యొక్క పొదుపు బయట పడుతుంది. ఏదీ ఏమైనా నేడు స్త్రీ తిరుగు లేని శక్తిగాభాసిస్తోంది.కొన్ని అపజయాలు ఉన్నా చాలా వరకు మహిళలలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఆమెలో చైతన్యం రావడమే ఒక విజయం. నేడు ప్రతి మహిళఅన్యాయాలు, అక్రమాలు సమర్ధవంతంగా ఎదుర్కొనివిజయం సాధిస్తుందని ఆశిద్దాం. (మహిళ దినోత్సవ సందర్భంగా ప్రతి మహిళకు శుభకాంక్షలు )

- కనుమ ఎల్లారెడ్డి.

# ఎండబెట్టడం ఎంత తేలికో!

**చారులో నంజుకోవడానికి వడియాలుంటే ఎంత బాగుంటుంది కదూ!** కానీ వాటిని ఎండబెట్టడం. పెద్ద ప్రహసనమే దుమ్మూధూళి పడుతుంది, కాకులు, పిల్లలు వంటి జీవాలు వస్తాయనే బెంగ ఉంటుంది. ఇక అలాంటి భయాలేమీ అవసరం లేదు. 'నైలాన్ నెట్టింగ్ ఫోల్డర్' కొనుక్కుని, ఎండ తగిలే చోట కొక్కెనికి తగిలించేయొచ్చు. వీటిలో నుంచి 5 వరకూ అరలుంటాయి. వడియాలు, చల్ల మిరప కాయలు ఎండు మిరపకాయలు మాగాయ పచ్చడికి ముక్కలు, పొడి



చేసుకునేందుకు కూరగాయలు, వేటినైనా బేషుగ్గా ఎండబెట్టడం చాలా ముఖ్యమైనవి (ఎండరెట్టింత చోటు లేకపోవడానికి ఇది మరింత ఉపయోగపడు తుంది. □

కాలుష్యాన్ని తగ్గించాలన్నా, ఇంటి అందాన్ని పెంచాలన్నా... మొక్కల్ని మించినవి ఏముంటాయి? అయితే, వీటిలో కొన్నింటిని మట్టిలోనే కాదు... నీళ్లలోనూ పెంచొచ్చని. మీకు తెలుసా? వివరాలు తెలుసుకుందాం.

# నీళ్లలోనూ పెరుగుతాయి...



★ స్పైడర్ ప్లాంట్ కోలియస్, లక్కీ బాంబూ, ఫిలోడెండ్రాన్, గోల్డెన్ పాథోస్, రబ్బర్ ప్లాంట్, కెలాడియం, ఇంగ్లీషు బలీతోపాటు బెగోనియా, హైసింగ్, మొరానియం వంటి పూల మొక్కల్ని నీళ్లలోనూ పెంచొచ్చు.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..** నీటిలో మొక్కల్ని పెంచేటప్పుడు ముందుగా... ఏ మొక్క లక్షణం ఏంటో తెలుసుకోవాలి. కొన్ని ప్రత్యక్ష కాంతిని ఇష్టపడితే... మరికొన్ని చీకట్లో ఉన్నా చక్కగా. పెరుగు తాయి. నికి అనుగుణం గా ఏ వాటర్ ప్లాంట్లను పెట్టొచ్చో నిర్ణయించుకోండి. ★ ఇత్తడి స్టీలు వంటి లోహపు పాత్రలు కాకుండా.. పారదర్శకంగా ఉండే గాజువాటిని ఎంచుకోవాలి. మట్టిలో పెరిగే మొక్కలతో పోల్చితే ఇవి కొంచెం నెమ్మదిగా ఎదుగుతాయి. కానీ, ఎప్పుడూ పచ్చగా ఉంటాయి. పాత్రల్లోని నీళ్ల దుర్వాసన రాకుండా ఉండటానికి కాస్త బొగ్గు పొడిని చల్లండి. ప్రతి పదిహేను రోజులకోసారి వీటిని మార్చండి. వాటర్‌సాల్యుబుల్ ఫెర్టిలైజర్ ని నెలరోజులకోసారి ఇస్తే చాలు.. నీళ్లల్లో మొక్కలు పెంచే ఆరోగ్యంగా ఎదుగుతాయి.

★ ఆకులు రంగుమారినా, వడలినా పరోక్ష కాంతిలో ఓ వారంరోజుల పాటు నాలుగైదు గంటలైనా ఉంచండి. నెమ్మదిగా తిరిగి నిలదొక్కు కుంటాయి. □

# మాంసాహారాలను మరిపించే వంటలు

చికెన్, మటన్, చేపలు, రొయ్యలు.. వీటిని చూస్తే చాలు.. నాన్వెజ్‌ప్రియులకు నోట్లో నీళ్లూరతాయి. శాకాహారం అంటే మాత్రం నాలుక చప్పరించేస్తారు. నిజానికి కాయగూరలతోనూ అద్భుతాలు చేయించారు పాకశాస్త్ర నిపుణులు, మాంసాహారాలను మరిపించే వంటలు మీకోసం..

## మష్రూమ్ మటర్ మసాలా



**కావలసినవి :** పుట్టగొడుగులు అర కిలో, గోధుమపిండి చారెడు, పచ్చిబఠాణీలు 2 కప్పులు, ఉల్లిపాయలు, టొమాటోలు, పచ్చిమిర్చి 4 చొప్పున, కొత్తిమీర తరుగు అరకప్పు, ధనియాల పొడి అల్లం వెల్లుల్లి పేస్టులు 2 చెంచాల చొప్పున, నూనె 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు రుచికి తగిన కారం, పసుపు 1 స్పూను, పచ్చిమిర్చి ఉల్లి,

**తయారీ** టొమాటో, పచ్చిమిర్చిలను ముక్కలుగా కోసుకోవాలి. మష్రూమ్ సాగానికి కోసి, గోధుపి పిండివేసి ముక్కలకు పట్టుకునేలా కలపాలి. వాటిని నీళ్లలో ముంచి మరో పాత్రలోకి తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నూనె కాగనిచ్చి జీలకర్ర, కూరగాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టులను వేయించాలి. కాస్త వేగిన తర్వాత.. పుట్టగొడుగులు, ధనియాల పొడి, బస్థిరీ కారం, పసుపు, ఉప్పు, గరంమసాలా, వేసి కలిపి మూత పెట్టాలి. మెత్తగా ఉడికించుకున్నాడు. మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేస్తే సరి. ఘుమఘుమలాడే మష్రూమ్ మటర్ మసాలా రెడీ

## సాగ్ ఆలూ ..



**కావలసినవి:** బంగాళదుంపలు 4, పాలకూర 2 కట్టలు, ఉల్లి తరుగు అర కప్పు, పచ్చిమిర్చి 2. అల్లం అంగుళం ముక్క, నూనె 2 చెంచాలు, పసుపు, ధనియాల పొడి, నిమ్మ రసం అర చెంచా చొప్పున, జీలకర్ర చెంచా, వెల్లుల్లి రెబ్బలు 3, ఉప్పు రుచికి సరిపడా, ఇంగువ పావు

**తయారీ** పాలకూర, అల్లం, పచ్చిమిర్చిలను తరగాలి, బంగాళ దుంపలను పీల్ చేసి, ముక్కలు కోసి, కొంచెం మెత్తబడేదాకా ఉడికించి పక్కనుంచాలి. కడాయిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లి తరుగు, ఉప్పు వేసి దొరగా వేయించాలి. పసుపు తర్వాత, ధనియాల పొడి, ఇంగువ వేసి కలియతిప్పాలి. పాలకూర తరుగు జోడించి, సన్న సిగ మీద ఐదు నిమిషాలు ఉండాలి. అందులో కొంత ఉడికించిన బంగాళదుంప ముక్కలు వేసి ఇంకో రెండు నిమిషాలు మగ్గనివ్వాలి. దించేసి నిమ్మరసం చల్లితే సరి.. రుచికరమైన సాగ్ ఆలూ తయారైపోతుంది.


## లోబియా మసాలా..

**కావలసినవి** లోబియా (అలసందలు) కప్పు, టొమాటో గుజ్జు, ఉల్లి తరుగు, పాలు ముప్పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి తరుగు ఒకటిన్నర చెంచా, నూనె 2 టేబుల్ స్పూన్లు, కారం, గరం మసాలా, ధనియాల పొడి, అల్లం వెల్లుల్లి ముద్ద 2 చెంచాల చొప్పున, జీలకర్ర, జీలకర్ర, సంచర పొడి, పోలవు, దాల్చినచెక్క అంగుళం ముక్క :ఉప్పు రుచికి సరిపడ, కొత్తిమీర తరుగు అర కప్పు

**తయారీ:** అలసందలు కడిగి ముందు రాత్రి నానబెట్టాలి. ఉదయం ఆ నీళ్ల వడకట్టేసి, తగినన్ని నీళ్ల పోసి ప్రెషర్ కుక్కర్లో మూడు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి. అదనంగా నీళ్లుంటే తీసేసి, గింజలను పక్కనుంచాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. దాల్చినచెక్క, సోంపు, జీలకర్రలు వేయాలి. అవివేక అల్లంవెల్లుల్లి ముద్ద, ఉల్లి, పచ్చిమిర్చి తరుగులను వేయించాలి. అవి దొరగా వేగాక... టొమాటో గుజ్జు, జీలకర్ర పొడి, మిరియాల పొడి, పసుపు, ఉప్పు, పంచదారలు జతచేయాలి. దొరగా అయ్యాక ఉడికించిన అలసందలు చేర్చి ఇంకో నాలుగు నిమిషాల పాటు మగ్గనివ్వాలి. తర్వాత పాలు పోసి సెగ తగ్గించాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి దించేస్తే రుచికరమైన లోబియా మసాలా సిద్ధం.



## వీగన్ బటర్



**కావలసినవి:** టోఫ్ 400గ్రా., ఉల్లి తరుగు అర కప్పు, టొమాటో ప్యూరీ, కొబ్బరి తురుము కప్పు చొప్పున, కొత్తిమీర తరుగు అర కప్పు, జీడిపప్పు ముప్పావు కప్పు, యాపిల్ సైడర్ వెనిగర్, నిమ్మరసం టేబుల్ స్పూన్ చొప్పున, గరం మసాలా, వెన్న 2 టేబుల్ స్పూన్ల చొప్పున, నాలుగు చెంచాలు, అల్లం వెల్లుల్లి, నాలుగు చెంచాలు దాల్చినచెక్క అంగుళం ముక్క బిర్యానీ ఆకులు 2, జీలకర్ర, కశ్మీరీ కారం, పసుపు, బ్రౌన్ షుగర్ చెంచా చొప్పున, మిరియాల పొడి అర చెంచా,

**తయారు:** ఉప్పు రుచికి సరిపడా కలిపి పల్లెంలో ఉంచి, దాని మీద బరువైన పాత్ర పెట్టి అరగంట పదిలేస్తే... గట్టిపడుతుంది. దాన్ని ముక్కలుగా కోసి., మిక్సింగ్ బౌల్లో వేయాలి, జీడిపప్పు, నిమ్మరసం, యాపిల్ సైడర్ వెనిగర్, గరం మసాలా, కొన్ని నీళ్ల జార్లో వేసి బ్లెండ్ చేసి, టోపులో వేసి, ఎగరేసినట్లు చేయాలి. ఈ ముక్కలను బేకింగ్ ట్రేలో సమంగా సర్ది, 15 నిమిషాలు బేక్ చేయాలి. ఈలోగా వెన్నలో లవంగాలు, యాలకులు, దాల్చినచెక్క, బిర్యానీ ఆకులు, జీలకర్ర, ఉల్లి, అల్లం వెల్లుల్లి తరుగులను వేయించాలి. అందులో మిరియాల పొడి, గరం మసాలా, పసుపు, టొమాటో ప్యూర్ వేసి ఉడికించాలి. నాలుగు నిమిషాల తర్వాత కొబ్బరి తురుము, బ్రౌన్ షుగర్, కశ్మీరీ కారం, ఉప్పు వేసి కలియబెట్టాలి. అందులో బేక్ చేసిన టోఫు ముక్కలు, కొత్తిమీర తరుగు వేసి రెండు నిమిషాలు తరువాత దించాలి.

## నవరతన్ కుర్మా



**నకావలసినవి :** క్యారెట్ క్యానీఫ్లవర్, బంగాళదుంపలు, పనీర్ 300 గ్రాముల చొప్పున, పచ్చిబఠాణీలు,. 100 గ్రా. చొప్పున, ఉల్లి తరుగు కప్పున్నర, పైనాపిల్ డంక్స్ పావు కప్పు, జీడిపప్పు పావు కప్పు, టిమిన్‌చానేను వెల్లుల్లి రెబ్బలు 4 అంగుళం ముక్క జీలకర్ర, యాలకి మసాలా చెంచా చొప్పున, కారం చెంచా, పసుపు అర చెంచా, ఉప్పు మంత్ ఆకుల పొడి టేబుల్ స్పూన్, కొబ్బరి తురుము ఆర కప్పు 2 టేబుల్ స్పూన్లు

**తయారీ,** కూరగాయలు, దుంపలను తరిగి ఉంచాలి. ఉల్లి తరుగు, అల్లం, వెల్లుల్లి, పన్నెండు జీతీపప్పులు మే బ్లెండ్ చేయాలి అడుగుభాగం మందంగా ఉన్న పాత్రలో నూనె యామిడి జీడిపప్పులు, కిస్ మిస్, పైనాపిల్ దంను వేయించాలి. వాటిని తీస్ కల్యాణ్ జీలకర్ల వేయాలి. అవి వేగాక ఉల్లి మిశ్రమం కలపాలి. అది కాస్త రంగు మారాక.. పొదగాయ ముక్కలు, కారం, పసుపు, ధనియాల పొడి, కప్పున్నర నీళ్ల వేసి కలియబెట్టి ఉడికించాలి. అందులో వేయించిన జీడిపప్పులు, కిస్ మిస్, పైనాపిల్ చంక్స్ కొబ్బరి తురుము, మెంతి దుల పొడి, గరం మసాలా వేసి, ఇంకో మూడు నిమిషాలు, దించేస్తే సరిపోతుంది. □

## మహిళ ప్రాతినిధ్యం..

స్కూళ్లలో సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్ని ఆసక్తికరంగా చెప్పేలా, విద్యార్థుల్లో ఉత్సుకత పెంచేల టీచర్లని తీర్చిదిద్దాలి. అప్పుడు అమ్మాయి లూ ఇటువైపు రావాలని చూస్తారు. కెరియర్ మధ్యలో ఆగి పోకుండా చూడాలి. ఇందుకు కుటుంబం, సంస్థ, సహోద్యోగులు అండగా నిలవాలి. రోల్ మెడల్స్‌ను పెట్టుకోవాలి. కంఫర్ట్ జోన్ వదిలి పనిచేయాలి. □

# ప్రార్థనే మన ఆయుధం

అంతర్వాణి

'శిష్యుల మనస్సులను దృఢపరచి- విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి' (అపొ 14:22) . ఇటీవల కాలంలో కాంగోలో 70మంది క్రైస్తవులను ఊచకోత కోసారు. కొన్ని గ్రూపుల ప్రజలు ఉదయం వారి గ్రామాలపై పడి, వారిని కిడ్నాప్ చేసి, రహస్య స్థలంలో వారిని హతమార్చారు. ప్రపంచంలో క్రైస్తవులపై హింసలు పెరిగిపోతున్నాయి. మనదేశంలో కూడా ఎప్పుడూ



లేనంతంగా క్రైస్తవులు హింసకు గురవుతున్నారు. ఉత్తరాంధ్రలో ఈ హింస ఇంకా ఎక్కువగా ఉంది. మతపరమైన నూతన చట్టాలను తీసుకొచ్చారు. ఈ చట్టాలపేరుతో క్రైస్తవులపై తప్పుడు కేసులు ఎక్కువ అయ్యాయి. భవిష్యత్తులో మరిన్ని హింసలు, దాడులు పెరగవచ్చు. ఇంకా చెప్పాలంటే 'ఆదివారం' సెలవు దినాన్ని కూడా మార్చవచ్చు. ఏ మార్పులైనా ప్రభువును సేవించడంలో మనం వెన్ను కంజ వేయకూడదు. మన హృదయంలో ఉన్న దేవుడిని తీసివేయలేరు. హింస గుండానే సువార్త వ్యాపిస్తుంది. ఇది పూర్వకాలం నుంచి మనకు తెలిసిన విషయమే. కొన్ని గ్రామాలపై దాడులు చేసి, క్రైస్తవులను హతమారుస్తామని కొన్ని సంస్థలు హెచ్చరికలు చేస్తు న్నాయి. అయినా వీట న్నింటో మనకు ఓర్పు, సహనం అవసరం. దాడులకు ప్రతిదాడులు మనం పూను కోలేం. కేవలం అందరి రక్షణ గురించి మనం ప్రార్థించడం దేవుడు మనకు అనుగ్రహించిన గొప్ప వరం. మనం అనేక శ్రమలు అనుభవించి, దేవుడి రాజ్యంలో ప్రవేశించాలి అనేది దేవుడి సంకల్పం. దీన్ని మనం తప్పించు కోలేం. కాబట్టి మనల్ని పాలించే పాలకులు ఎన్ని కొత్త చట్టాలు తీసుకొచ్చినా, ఆ చట్టాల పేరుతో భయపెడుతూ, హింసిస్తున్నా అన్నింటికీ ఒక్కటే జవాబు. 'మౌనంగా ప్రార్థించడం'. అవసరమైతే ఉపవాసం ఉండడం. యేసుక్రీస్తు ఎన్నో శ్రమలు అనుభవించాడు, చివరికి ఆయనను హతమార్చారు. మన కోసం ఆయన మరణించాడు. కాబట్టి ప్రభువు హింసలో మనం కూడా పాలు పొందాల్సిందే. ప్రార్థనే మన ఐక్యత. ప్రార్థనే మన విజయం. ప్రార్థనే మన ఆయుధం. ప్రార్థన మన బలం, శక్తి. కాబట్టి దేశాలను, చట్టాలను మార్చేది దేవుడు తప్ప మరొకరు కాదు. పట్టుదలతో కూడిన ప్రార్థనాజీవితాన్ని కొనసాగిస్తూ, ముందుకు సాగిపోదాం.

-పి.వాణిపుష్ప

### టెన్నిస్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన

# భారత్ స్టార్ బాంబ్రీ జోడీ



**న్యూఢిల్లీ:** భారత టెన్నిస్ డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ జోడీ ఈ ఏడాది తొలి టైటిల్ సాధించేందుకు విజయం దూరంలో నిలిచాడు. దుబాయ్ చాంపియన్‌షిప్ ఏటీపీ-500 టోర్నీలో అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా)తో కలిసి యూకీ బాంబ్రీ పురుషుల డబుల్స్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లాడు. దుబాయ్‌లో జరిగిన సెమీఫైనల్లో యూకీ-పాపిరిన్ ద్వయం 6-2, 4-6, 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జేమీ ముర్రే (బ్రిటన్)-జాన్ పీర్స్ (ఆస్ట్రేలియా) జంటపై గెలిచింది. 82 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-ఆసీస్ జోడీ రెండు ఏస్లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేసింది. ఈ గెలుపుతో 32 ఏళ్ల యూకీ తన కెరీర్‌లో తొలిసారి ఏటీపీ-500 స్థాయి టోర్నీలో ఫైనల్‌కు చేరాడు. కాగా అసోసియేషన్ ఆఫ్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టూర్‌లో యూకీ మూడు డబుల్స్ టైటిల్స్ సాధించి, మరో మూడు టోర్నీలలో రన్నరప్‌గా నిలిచాడు.

# మే 29 నుంచి టేబుల్ టెన్నిస్ లీగ్

### బరిలో వివిధ దేశాల స్టార్ ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) ఆరో సీజన్ త్వరలో ప్రారంభం కాబోతోంది. అహ్మదాబాద్ వేదికగా మే 29 నుంచి జూన్ 15వ తేదీ వరకు లీగ్ జరుగుతుందని జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రకటించింది. అహ్మదాబాద్‌లోని ఈకేఏ ఎరీనా వేదికగా జరగనున్న లీగ్‌లో మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. ఇందులో ఆతిథ్య భారత్‌తో పాటు, పలు దేశాలకు స్టార్ ప్లేయర్లు, యువ ఆటగాళ్లు బరిలోకి దిగనున్నారు. రానున్న సీజన్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ గోవా చాలెంజర్స్ ముచ్చటగా మూడో టైటిల్‌పై కన్నేసింది. కాగా ఈ లీగ్ ద్వారా విదేశీ ప్లేయర్లతో పోటీపడే అవకాశం లభించిందని జాతీయ టీటీ అసోసియేషన్ కార్యదర్శి కమలేశ్ మెహతా పేర్కొన్నారు.

ఆట

### ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో

# శ్రీలంక రెండో విక్టరీ

### ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20 టోర్నీలో శ్రీలంక మాస్టర్స్ వరుసగా రెండో విజయాన్ని అందు కుంది. వడోదర వేదికగా ఆస్ట్రేలియా మాస్టర్స్‌తో జరి గిన మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో శ్రీలంక గెలుపొందింది. దీంతో పాయింట్ల పట్టికలో శ్రీలంక రెండో స్థానానికి



దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటర్లలో షాన్ మార్ష్ (49 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 77), బెన్ డంక్ (29 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 56) అద్భుతమైన హాఫ్ సెంచరీలతో మెరిశారు. అతడితో పాటు డానియల్ క్రిస్టియన్ (34), కటింగ్ (19) పరుగులతో రాణించారు. లంక బౌలర్లలో గుణరత్నే, ఉదనా, చతురంగ డిసిల్వా తలా వికెట్ సాధించారు. అనంతరం 218 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక 19.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి చేధించింది. ఉపుల్ తరంగ విధ్వంసకర సెంచరీతో చెల రేగాడు. కేవలం 54 బంతుల్లోనే 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 102 పరుగులు చేసిఔటయ్యాడు. అతడితోపాటు, లహి రు తిరమానే(34 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 53) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసిస్ బౌలర్లలో బెన్ లాఫ్లిన్ మూడు వికెట్లు పడగొట్టగా, డానియల్ క్రిస్టియన్ రెండు, జేవియర్ డోహెర్టీ ఒక్క వికెట్ సాధించారు.



# భారత్ అంటే టెర్రర్!

### అడ్డుకోవడం న్యూజిలాండ్‌కు కష్టమే

### నేడు టీమిండియా చివరి గ్రూప్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా భారత జట్టు తన చివరి గ్రూప్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ దుబాయ్‌లో జరుగుతుంది. ఈనెల 2న జరిగే ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు సిద్ధంగా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌అద్భుతంగా తన ప్రయాణం కొన సాగిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌లను గెలుచుకోవడంతో భారత్, న్యూజి లాండ్‌లు ఇప్పటికే సెమీఫైనల్స్‌లో తమ స్థానాన్ని ఖరారు చేసుకున్నాయి. దీంతో రాబోయే మ్యాచ్‌లో భారత జట్టు ఓడిపోయినా టోర్నీలో కొనసాగే విషయంలో పెద్దగా ఏమీ జరగదు కానీ, కీలకమైన సెమీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఓటమి అంటే జట్టు ఒత్తిడిలోకి జారుకునే అవకాశముంది. దీంతో న్యూజిలాండ్, భారత్‌లు ఎలాగైనా తమ తర్వాతి మ్యాచ్‌ను గెలుచుకోని మరింత జోష్‌తో సెమీఫైనల్ పోరుకు వెళ్లాలని భావిస్తున్నాయి. కాగా రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తుచేసింది. ఆ తర్వాతి మ్యాచ్‌లో పాకిస్తాన్‌ను ఓడించింది. ఇప్పుడు మూడో మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ విజయం పక్కా అని తెలుస్తోంది. ఎందుకంటే ఇప్పటికే ఇరు జట్ల రికార్డులుగమనిస్తే భారత్‌జోరును న్యూజిలాండ్ ఆపడం కష్టమనే చెప్పాలి. రెండు జట్ల మధ్య జరిగే వన్డేల్లో హెడ్ టు హెడ్ గణాంకాలను పరిశీలిస్తే భారత్‌దే పైచేయిగా ఉంది. ఇప్పటి వరకూ భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య 118 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. భారత జట్టు 60 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కివీస్ జట్టు 50 మ్యాచ్‌ల్లో గెలవగలిగింది. రెండు జట్ల మధ్య జరిగిన ఒక వన్డే టై మాత్రమే టై కాగా, మరో 7 మ్యాచ్‌లు ఫలితం తేలలేదు. వన్డేల్లో న్యూజిలాండ్‌పై భారత జట్టు పైచేయి సాధించిందని ఈ రికార్డులే చెబుతున్నాయి. 2000 ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ భారత్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో కివీస్ జట్టు భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇప్పటివరకు భారత్ న్యూజిలాండ్ మధ్య ఒక్క మ్యాచ్ కూడా జరగలేదు. కానీ, మొత్తంగా వన్డే రికార్డులు గమనిస్తే భారత్‌దే పైచేయిగా ఉంది. భారత జట్టులో చాలా మంది బ్యాట్స్‌మెన్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నారు.

అదే సమయంలో కివీస్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి లేదు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పే బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉన్నా రు. ఇండియా, న్యూజిలాండ్ టెస్టు క్రికెట్ రికార్డులు చూస్తే మొత్తం ఆడిన టెస్టు మ్యాచ్‌లు 65 కాగా ఇండియా గెలిచిన 22, న్యూజీలాండ్ 16 ఇంటిలో గెలుపొందింది. 27మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. అలాగే ఇండియా, న్యూజిలాండ్ టీ20లో మొత్తం ఆడిన మ్యాచ్‌లు 25 కాగా, ఇండియా 14 మ్యాచ్‌లు, న్యూజీలాండ్ 10 గెలవగా, 1 మ్యాచ్ ఫలితం రాలేదు.

# మళ్లీ టాప్ లేపిన ఢిల్లీ క్యాపిటల్స్

### మహిళల ప్రీమియర్ లీగ్‌లో 9 వికెట్లతో ముంబయి ఇండియన్స్ చిత్తు

**న్యూఢిల్లీ:** టేబుల్ టాపర్ల మధ్య జరిగిన పోరులో చివరికి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టే పైచేయి సాధించింది. బెంగళూరులో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పై ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై ఘోరంగా విఫలమైంది. హేమా హేమీలున్నప్పటికీ, దాదాపు బంతికో పరుగు చొప్పున స్కోరు సాధించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 123 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్ హీలీ మథ్యూస్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ చెరో 22 పరుగులతో టాప్ స్కోరర్స్ గా నిలిచారు. జెస్ జొనాసెన్, మిన్ను మణి మూడేసి వికెట్లతో రాణించారు. అనంతరం ఛేదనను కేవలం 14.3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 124 పరుగులు చేసి ఢిల్లీ క్యాపిటల్స్ పూర్తి చేసింది. ఓపెనర్ కమ్ కెప్టెన్ మెగ్ ల్యానింగ్ మెరుపు ఫిఫ్టీ (49 బంతుల్లో 60 నాటౌట్, 9 ఫోర్లు) అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చింది. అమెలియా కెర్ కు ఒక వికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబై ఏ దశలోనూ భారీ స్కోరు దిశగా సాగలేదు. ఆరంభంలోనే ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ యస్తిక భాటియా (11) వికెట్ కోల్పోయింది.



మధ్యలో హీలీ, హర్మన్ ప్రీత్ కౌర్ కాస్త పోరాటం చేసినా, ఢిల్లీ బౌలర్ల ముందు తలవంచక తప్పలేదు. మిగతా బ్యాటర్లు కూడా విఫలం కావడంతో ఓ మాదిరి స్కోరు తోనే ముంబై సరిపెట్టుకుంది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన ఢిల్లీ బౌలర్లు ముంబై భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. మిగతా బౌలర్లలో శిఖా పాండే, అన్నాబెల్ సదర్లాండ్‌లకు తలో వికెట్ దక్కింది. ఇక బంతికో పరుగు సాధిస్తే, సునాయసంగా గెలిచే స్థితిలో బ్యాటింగ్ ప్రారంభించిన ఢిల్లీకి ఓపెనర్లు ల్యానింగ్, షెఫాలీ వర్మ (28 బంతుల్లో 43, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తుఫాన్ ఆరంభాన్ని అందించారు. షెఫాలీ బ్యాట్ ఝుళిపించి ముంబై ఎడాపెడా బౌండరీలు బాదింది. ల్యానింగ్ కూడా వీలు చిక్కినప్పుడల్లా వేగంగా పరుగులు చేయడంతో పవర్ ప్లేలోనే 57 పరుగులు వచ్చాయి. అప్పటికే ఫలితం దాదాపు తేలిపోవడంతో మరింత స్వేచ్ఛగా ఆడిన బ్యాటర్లు జోరు ప్రదర్శించారు. తొలి వికెట్ కు 85 పరుగులు జోడించాక షెఫాలీ ఔటయ్యింది. ఈ దశలో జెమీమా రోడ్రిగ్స్ (15 నాటౌట్) తో కలిసి ల్యానింగ్ జట్టును విజయ తీరాలకు చేర్చింది. వీరిద్దరూ అబేధ్యమైన రెండో వికెట్ కు 28 బంతుల్లోనే 39 పరుగులు జోడించారు. ఈ విజయంతో టోర్నీలో నాలుగో విజయాన్ని ఢిల్లీ సాధించగా, ముంబై రెండో ప్లేస్ కు పడిపోయింది. నాలుగు విజయాలతో గ్రూపులో మళ్లీ అగ్రస్థానానికి ఢిల్లీ దూసుకుపోయింది.

# వాణిజ్యం

# ఆర్‌బిఐని సంప్రదించండి: 'అనిల్'కి కోర్టు ఆదేశం

**ముంబై, మార్చి 1:** బ్యాంకులు ఖాతాలను 'ఎగవేత', 'మోసం'గా ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసే 'కట్, కాపీ, పేస్ట్ పద్ధతి'పై బాంబే హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. తన రుణ ఖాతాను మోసంగా ప్రకటిస్తూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఆర్‌బిఐని సంప్రదించాలని పారిశ్రామికవేత్త అనిల్ అంబానీని కోరింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2024 అక్టోబరు 10న జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ, అనిల్ అంబానీ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు రేవతి మోహితే డెరె, నీలా గోఖలేలతో కూడిన డివిజన్ బెంచ్ విచారిం చింది. ఆదేశాలు జారీ చేయడా నికి ముందు తనకు ఎటు వంటి విచారణకు అను మతి ఇవ్వలేదని, బ్యాంకు జారీ చేసిన రెండు షోకాజ్ నోటీసు లను సవాలు చేస్తూ ఆయన పిటిషన్ వేశారు. ఈ ఆదేశా లను జారీ చేసేందుకు ఏ పత్రాలపై ఆధారపడ్డారో, వాటి నకళ్లు అడిగినా ఇవ్వలేదని తన పిటిషన్‌లో అనిల్ పేర్కొ న్నారు. విచారణ సందర్భం గా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా



నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించకుండా, బ్యాంకులు ఖాతా లను మోసం, ఉద్దేశపూర్వక ఎగవేతగా ప్రకటించే కేసులు పదే పదే వస్తున్నాయని కోర్టు తెలిపింది. ఇలాంటి కట్, కాపీ, పేస్ట్ ఆర్డర్లు ఉండకూడదు. ఇది ప్రజాధనం. మనం అలాంటి ఆర్డర్లను అంత యాదృచ్ఛికంగా ఆమోదించకూడదు. దీని కోసం కొత్తవ్యవస్థను తీసుకు రావాలని ధర్మా సనం పేర్కొంది. ఆర్‌బిఐ మాస్టర్ సర్క్యులర్‌లలో ప్రచురించిన మార్గదర్శ కాలు అమలులో ఉన్నా యనే వాస్తవాన్ని బ్యాం కులు తప్పకుండా గుర్తుం చుకోవాలని హైకోర్టు పేర్కొంది. బ్యాంకు అధికారులపై రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా చర్య తీసుకోకపోతే ఇటువంటి ఆదేశాలు జారీ చేస్తూనే ఉంటా యని, దీనిని దృష్టిలో ఉంచుకుని, ఆర్‌బిఐ కొత్త యం త్రాంగాన్ని ఏర్పాటు చేయడం మంచిది అని కోర్టు తెలిపింది.

# బిగ్ బాస్కెట్ ఐపిఒ




**ముంబై, మార్చి 1:** ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బిగ్‌బాస్కెట్ పబ్లిక్ ఇష్యూకి రావాలని యోచిస్తోంది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఈ ప్లాట్‌ఫామ్ నిత్యావసర సర కుల నుంచి ఆపిల్ ఐఫోన్ల వరకు అనేక వస్తువులను నిమిషాల్లోనే డెలివరీ అందిస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో పెరుగుతున్న డిమాండ్ ను అందిపుచ్చుకొనేందుకు ప్రయ త్నిస్తోంది. అందులో భాగంగానే ఐపిఒకు రావాలని చూస్తోంది. 2026 మార్చి నాటికి బిగ్‌బాస్కెట్ తన వ్యాపారాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ప్రస్తుతం 35 నగరా ల్లో ఉన్న తన సేవల్ని వచ్చే యేడాది నాటికి 70కి పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. రానున్న 18 నుంచి 24 నెలల్లో పబ్లిక్ ఇష్యూకి వెళ్లాలని యోచిస్తోందని కంపెనీ సిఇఒ హరిమీనన్ తెలిపారు. తాజాగా ముంబైలో జరిగిన రిటైల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఈ వార్తా సంస్థతో ఈ విషయాన్ని పంచుకున్నారు. త్వరలోనే క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలో అడుగుపెట్టనున్నట్లు తెలి పారు. అయితే ఎప్పటిలోగా ఈ సేవల్ని ప్రారంభించ నున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. దేశీయ క్విక్ కామర్స్ పరిశ్రమ రెండంకెల వృద్ధిని నమోదు చేస్తోంది. స్విగ్గీ-ఇన్‌స్టామార్ట్, జొమాటో-బ్లింకిట్ వంటి సంస్థ లు సహానగరాల్లో కేవలం 10 నిమిషాల్లో డెలివరీలు అందిస్తూ ఈ విభాగంలో ఉన్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటు న్నాయి. అంతేకాకుండా మార్కెట్లో తమ వాటా పెంచు కొనేందుకు ఈ విభాగంలో పెట్టుబడుల్ని పెంచుతున్నాయి. మరోవైపు బిగ్‌బాస్కెట్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఫార్మా ప్రొడక్ట్స్, ఫ్యాషన్ విభాగంలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. క్విక్‌ఫుడ్ డెలివరీ విభాగం కూడా ఊపందు కుంటోంది. జొమాటో బిస్ట్రో పేరిట ఈ తరహా సేవలు అందిస్తుంటే, స్విగ్గీ, 'బోల్ట్' పేరిట, జెప్టో 'జెప్టో కేఫ్' పేరిట కేవలం 10 నిమిషాల్లోనే వినియోగ దారులకు ఆహార పదార్థాలను డెలివరీ చేసే సేవలంది స్తోంది.

# టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ రూ.4,215 కోట్ల నష్టం

**ముంబై, మార్చి 1:** టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ అనేది రైల్వేలకు చెందిన ఒక సంస్థ. ఈ కంపెనీ గూడ్స్ రవాణా వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, మెట్రో రైళ్లు, ఎలక్ట్రిక్ రైళ్లు, స్టీల్ కాస్టింగ్, ప్రత్యేక పరికరాలు, వంతెన ఇంకా ఓడల నిర్మాణం తయారీ ఇంకా అమ్మకాలలో కొనసాగు తుంది. రైల్వే రంగ పెట్టుబడిదారులలో అత్యంత డిమాండ్ ఉన్న స్టాక్‌లలో టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ ఒకటి. ఎందు కంటే ఈకంపెనీ ఇటీ వలి సంవత్సరాలలో పెట్టుబడిదారులకు మల్టీబ్యాగర్ రాబడిని అందించింది. ఉదా హరణకు చూస్తే ఈ కంపెనీ స్టాక్ గత 5 సంవత్స రాలలో పెట్టుబడి దారులకు 1,642శాతం మల్టీబ్యాగర్ రాబడి ని ఇచ్చింది. గత 3 సంవత్సరాలలో కంపెనీషేర్ ధర 719 శాతం పెరిగింది. గత 2 సంవత్సరాలలో టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేర్ ధర 238.74శాతం పెరి గింది. 27 జూన్ 2024న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ట్రేడింగ్ సమయంలో కంపెనీ షేరు ధర 52 వారాల గరిష్ట స్థాయి రూ.1,896.50కి చేరుకుంది. కానీ ఈ షేర్ ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఒక్క నెలలోనే టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేర్లలో పెట్టుబడిదారులు మొత్తం రూ.4,215 కోట్ల నష్టాన్ని చవి చూశారు. ఫలితంగా ఇప్పుడు ఏమి చేయాలో తెలియక ఆలోచనలో ఉన్నారు. ఈ ఫిబ్రవరిలోనే టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేరు ధర దాదాపు 31 శాతం తగ్గింది. గత జనవరి నెలాఖరు నాటికి టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేరు ధర సుమారు రూ.1,000 ఉంది. గత డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక ఫలితాలు అసంతృప్తి కరంగా ఉండటం, స్టాక్ మార్కెట్లలో క్షీణత, ప్రభుత్వ టెండర్లలో క్షీణత వంటివి కంపెనీ స్టాక్ తగ్గడానికి కారణాలలో ఉన్నాయి. గత డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 16శాతం తగ్గి రూ.62.8 కోట్లకు చేరుకుంది. ఇదే త్రైమాసికంలో కంపెనీనిర్వహణఆదాయం 5.5శాతం తగ్గి రూ.954.70 కోట్లకు చేరుకుంది. ఈ స్టాక్ ప్రస్తుతం 52 వారాల గరిష్ట స్థాయి కంటే 63 శాతం దిగువన ఉంది. ఇలాంటి పరిస్థితిలో ఈ స్టాక్‌లను కొనుగోలు చేయడం మంచిదేనా అని పెట్టుబడిదారులు అయోమయంలో ఉన్నారు. అనేక బ్రోకరేజ్ సంస్థలు టిటాగఢ్ స్టాక్‌పై టార్గెట్ ధరను తగ్గించాయి.




# మెటా నుంచి ఎఐ యాప్!

**వాషింగ్టన్, మార్చి 1:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభా గంలో ఓపెన్‌ఎఐ సంస్థ దూసుకెళ్తోంది. చాట్‌జిపిటి చాట్‌బాట్ సేవలతో సంచలనాలు సృష్టిస్తోం ది. ఈ విభాగంలో పోటీ ఇస్తున్న మెటా కూడా తన సేవల్ని మరింత మెరుగుపరచాలని చూస్తోంది. ఇందుకోసం ప్రత్యే కంగా మెటా ఎఐ యాప్‌ను విడుదల చేసేందుకు సన్నా హాలు చేస్తోందన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అలా కాకుండా, ఇమేజ్ జెనరేషన్ సదుపాయాల్ని అంది స్తోంది. ఎఐ సేవల్ని మరిం త మందికి చేరువ చేయడం కోసం తన ప్లాట్‌ఫామ్‌లైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, మెసేంజర్ సెర్చ్ బార్‌లలో ఈ కృత్రిమ మేధ సేవల్ని జోడించింది. మరోవైపు ఈ విభా గంలో సేలు అందిస్తున్న ఓపెన్‌ఎఐ, గూగుల్ సంస్థలకు గట్టి పోటీ ఇవ్వాలనికంపెనీ సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ చూస్తున్నారు. అందులో భాగం గా ఎఐ మౌలిక సదుపాయాల కోసం ఈయేడాది 65 బిలియన్ డాల ర్లు పెట్టుబడి పెట్టాలని చూస్తున్నారు. మరోవైపు మెటా రియాలిటీ ల్యాబ్స్ కింద ఎఐ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోలపైనా పనిచేస్తోంది.

గైతే తాము ఓ సోషల్ మీడియా యాప్‌ను తీసుకొస్తా మంటూ ఓపెన్‌ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ పేర్కొ న్నారు. ఓపెన్‌ఎఐ, మైక్రోసాఫ్ట్‌లానే, మెటా కూడా ఎఐ చాట్‌బాట్ ప్రీమియం వెర్షన్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. రెండో త్రైమాసికంలో ప్రత్యేక యాప్ విడుదల చేయా లనుకుంటోందని పేర్కొంది. దీనిపై ఆల్ట్‌మన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఫేస్‌బుక్ ఎఐ యాప్‌ను తీసుకు రావాలని చూస్తుంటే మేం కూడా సోషల్ మీడియా యాప్‌ను తీసుకొస్తాం. అప్పుడు ఫన్నీగా ఉంటుంది' అని ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. అయితే ప్రత్యేక యాప్ విషయంపై మెటా నుంచి మాత్రం ఎలాం టి అధికారిక స్పందన లేదు. 2023లోనే మెటా ఎఐ సేవల్ని లాంచ్ చేసింది. ఇది ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే





# ఇంకా ప్రజల వద్దే రూ.6400 కోట్ల 2వేల నోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలో రూ.2వేల నోట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉపసంహరిం చుకుని దాదాపు 20 నెలలపైనే అయ్యింది. అయినా ఇంకా రూ.6,400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బిఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరిం చుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బిఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబరు 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే యేడాది అక్టోబరు 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బిఐ ప్రాంతీయకార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18శాతం నోట్లు బ్యాంకు లను చేరినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. ఇంకా రూ.6,471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంకు తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యా లయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపూర్, జమ్మూకశ్మీర్, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, తిరువనంత పురంలో ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.



# స్మాల్, మిడ్‌క్యాప్‌లకు భారీ నష్టాలు

**ముంబై, మార్చి 1:** భారతీయ స్టాక్ మార్కెట్ల ప్రయాణం 2025కి ముందు మెగా ర్యాలీతో పట్టుకున్నదల్లా బంగా రం లాగా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. కొన్ని నెలల కిందట ఇన్వెస్టర్లు స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కేటగిరీ షేర్లను భారీగా కొనుగోలు చేశా రు. ఆ సమయంలో ఈ కేటగిరీ మ్యూచువల్ ఫండ్స్‌కి కూడా భారీగా డబ్బుల రాక వచ్చిన విష యం విదితమే. అయితే ప్రస్తుతం స్టాక్ మార్కెట్ల ఒడుదుడుకుల సమయంలో మెజారిటీ స్మాల్ స్మాప్ కేటగిరీ షేర్లు కరెక్షన్ చూడడంతో పతనాన్ని నమోదు చేస్తున్నాయి. దీంతో ఇన్వెస్టర్ల డబ్బు కర్పూరంలా కరిగిపోతోంది. దీంతో స్మాల్ క్యాప్ కంపెనీలు పెట్టుబడిదారులకు దాదాపు రూ.16లక్షల కోట్ల భారీ నష్టాన్ని అందించాయి. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఈ విషయంలో కొంత అదృష్టంతో భారీ నష్టాలను చూడనప్పటికీ, నేరుగా షేర్లపై బెట్ వేసిన అనేక మంది పెట్టుబడి దారులకు మాత్రం ప్రస్తుతం కన్నీళ్లే మిగిలాయని నిపుణులు చెబుతు న్నారు. పైగా భారతీయ స్టాక్ మార్కెట్లో జాబితా అయిన 936 బిఎస్‌ఇ స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో దాదాపు 55శాతం షేర్లునష్టాల్లో కొట్టుమిట్టాడడం పెట్టుబడిదారులకు నిరాశను మిగిల్చింది. బేర్స్ పంజాతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఈ కేటగిరీ షేర్లలో భారీగా అమ్మకాల ఒత్తిడి రోజు రోజుకూ పెరగడంపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.